PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక :139 | విజయవాడ, శనివారం 21 డిసెంబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 21 December 2024 | Rs

జైపూర్ హైవేపై ఘోరం

- ఎల్‌పిజి ట్యాంకర్‌ను ఢీకొన్న ట్రక్కు
- 11మంది మృతి : 41 మందికి తీవ్రగాయాలు
- 40 వాహనాలు దగ్ధం

7




8

ఫైనల్‌కు భారత యువ జట్టు

- సెమీస్‌లో శ్రీలంకపై నాలుగు వికెట్ల తేడాతో గెలుపు
- అండర్-19 మహిళల ఆసియాకప్

ఆరేళ్లు... ఆరు విడతలు!

- అమరావతికి ప్రపంచబ్యాంకు రుణం
- తొలి విడతగా రు. 348 కోట్లు
- ఆరునెలలకోసారి క్షేత్రస్థాయి తనిఖీలు
- అవసరమైతే ఎప్పుడైనా పనుల పరిశీలన



అమరావతి మాస్టర్ ప్లాన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి నగర నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు ఇస్తున్న 800 మిలియన్ డాలర్ల రుణాన్ని ఆరు విడతల్లో ఆరు సంవత్సరాలపాటు ఇవ్వనుంది. ఈ మేరకు సిఆర్‌డిఎతో కుదుర్చుకున్న ఒప్పంద వివరాలను తాజాగా విడుదల చేసిన నివేదికలో ప్రపంచబ్యాంకు పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం తొలివిడతగా 348 కోట్ల రూపాయలు (41 మిలియన్ డాలర్లు)ను ప్రపంచబ్యాంకు విడుదల చేయనుంది. 2025 జనవరి నెలలో ఈ మొత్తం విడుదల కానున్నట్లు సిఆర్‌డిఎ వర్గాలు తెలిపాయి. నిధులు విడుదల ప్రారంభమైన తరువాత ప్రతి ఆరు నెలలకోసారి ప్రపంచబ్యాంకు బృందం క్షేత్రస్థాయిలో పనులను తనిఖీ చేస్తుంది. నిర్ధేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయో లేదో పరిశీలిస్తుంది. అవసరమని భావిస్తే ప్రపంచబ్యాంకు బృందం ఎప్పుడైనా క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించే అవకాశం ఉందని నివేదికలో పేర్కొన్నారు. తొలి విడత నిధుల ఖర్చుకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన నివేదికతో పాటు కన్సల్టెన్సీ నివేదిక, ఆడిట్ రిపోర్టులను పరిశీలించిన అనంతరం సంతృప్తి చెందితేనే మలి విడత నిధులు విడుదల చేయనున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. 2026లో 849కోట్ల రూపాయలు(100 మిలియన్ డాలర్లు), 2027లో 1,121కోట్లు (132 మిలియన్ డాలర్లు) 2028లో 185 మిలియన్ డాలర్లు, 2029లో 218 మిలియన్ డాలర్లు, 2030లో 123 మిలియన్ డాలర్లను ప్రపంచబ్యాంకు విడుదల చేయనుంది. ప్రతి ఏటా డిసెంబరు 31వ తేదీన నివేదికలు కచ్చితంగా బ్యాంకు ప్రతినిధులకుగానీ, లేదా వారి కోసం నియమించిన కన్సల్టెన్సీలకు గానీ అప్పగించాల్సి ఉంటుందని తెలిపారు. తాజా ఒప్పందాన్ని ఎట్టి పరిస్థితుల్లో రద్దు చేసుకోవడంగానీ, మార్చుకోవడంగాని జరగదని నిబంధనల్లో పేర్కొన్నారు. రాజధాని నిర్మాణానికి మొత్తం ఆపరేషనల్ కాస్ట్ 1784 మిలియన్ డాలర్లు అవుతుందని అంచనా వేశారు. దీనిలో ప్రపంచబ్యాంకు 800 మిలియన్ డాలర్లు, ప్రపంచబ్యాంకేతర గ్రూప్ 800 మిలియన్ డాలర్లు ప్రభుత్వం 184 మిలియన్ డాలర్లు సమకూర్చనున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ఈ నిధులను అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎడిసిఎల్) ద్వారా ఖర్చు చేయనున్నారు. పర్యవేక్షణ కూడా ఈ సంస్థే చేయనుంది.

ధాన్యం సేకరణలో

పొరపాట్లు సహించం

రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం సిఎం చంద్రబాబు

- పంటల నిల్వకు సెలోన్ సిస్టం తెస్తాం
- ఆర్‌విఎస్‌కె, రైస్ మిల్లుల పరిశీలన
- రెవిన్యూ సదస్సులో దరఖాస్తుల స్వీకరణ



గంగూరులో రైతు సేవా కేంద్రంలో ధాన్యం తేమ శాతాన్ని పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

ధాన్యం సేకరణలో పొరపాట్లను సహించబోనని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను హెచ్చరించారు. "రైతు సేవా కేంద్రానికి ఇప్పుడు చెప్పి తనిఖీకి వచ్చాను, ఇకపై చెప్పకుండా తరుచూ తనిఖీలు చేపడతాను' అని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ధాన్యాన్ని మిల్లులకు తోలిన రైతులకు రెండు, మూడు గంటల్లోపు నగదును వారి ఖాతాల్లో జమ చేయడానికి ప్రయత్నిస్తామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతామని చెప్పారు. రైతులకు మేలు చేకూర్చడానికి సెలోన్ సిస్టం తెస్తామని తెలిపారు. దీనివల్ల పండించిన పంటను నిల్వ చేసుకొనేందుకు అవకాశం ఉంటుందని, ధర వచ్చినప్పుడు అమ్ముకోవచ్చని వివరించారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో చంద్రబాబు శుక్రవారం పర్యటించారు. గంగూరులో రైతు సేవా కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ధాన్యం విక్రయించిన రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వెంకటాద్రి రైస్ మిల్లును పరిశీలించారు. రైతు సేవా కేంద్రం, రైస్ మిల్లులోని రెండు మాయిశ్చర్ మిషన్ల మధ్య 0.4 తేమ శాతం వ్యత్యాసాన్ని గుర్తించారు. అనంతరం హెలిప్యాడ్ వద్ద మీడియాతో చంద్రబాబు మాట్లాడుతూ దళారుల జోక్యం లేకుండా చేయడానికి రైతు సేవా కేంద్రాల ద్వారా ఎకరాకు 40 సంచుల ధాన్యం కొనాలనే నిబంధన పెట్టామన్నారు. క్షేత్రస్థాయిలో ఇంతకన్నా ఎక్కువ పండించినా రైతుల నుంచి కొనుగోలు చేయాలని పౌర సరఫరాల కమిషనర్ వీరప్యాండ్యన్‌కు సూచించారు. బుడమేరు ముంపునకు గురైన పొలాల్లో పండిన ధాన్యాన్ని ఆర్‌ఎస్‌కెల్లో కొనడం లేదని మీడియా ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా, జిల్లా కలెక్టర్ బాలాజీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిహారం ఇచ్చిన భూముల్లో ధాన్యం సేకరించడం లేదని చెప్పడంతో, ఆ భూముల్లో ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం అమ్మిన రైతులకు నెలల తరబడి నగదు అందక అవస్థలు పడ్డారన్నారు. ప్రస్తుత సీజన్లో రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో 24 గంటలల్లోపు నగదు జమ చేస్తున్నామని, ఇప్పటి వరకు 3,20,703 మంది రైతుల నుంచి 21,04,233 టన్నుల ధాన్యం సేకరించి 93 శాతం మంది రైతుల ఖాతాల్లో 24 గంటల్లోపు రూ.4,730 కోట్లు జమ చేశామని తెలిపారు. తేమ శాతంలో వ్యత్యాసం సమస్యను పరిష్కరిస్తామన్నారు. యంత్రాలతో నూర్చిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు డ్రయర్ రైస్ మిల్లులు 23 శాతం మాత్రమే ఉన్నాయని, రాబోయే రోజుల్లో డ్రయర్లను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

భూ సమస్యలు పరిష్కరిస్తాం తప్పులేకుండా రీ సర్వే

22ఎ జాబితాలో చేరిన భూములతోపాటు ఇతర భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని చంద్రబాబు తెలిపారు. కంకిపాడు మండలం ఈడుపుగల్లులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన స్వయంగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 1-బి రిజిస్ట్రర్‌తోపాటు 22 జాబితాలను పారదర్శకంగా ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వం భూకబ్జాతో మొదలు పెట్టి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసిందని విమర్శించారు. 16,816 గ్రామాలకుగాను 6,698 గ్రామాల్లో తప్పుడు రీ సర్వే నిర్వహించడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశామన్నారు. ప్రజల ఆస్తికి రక్షణ కల్పించేలా, కబ్జాలు, ఆక్రమణలకు అవకాశం లేకుండా ల్యాండ్ గ్యాబ్రింగ్ యాక్టును తీసుకొచ్చామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుల్లో ఇప్పటి వరకు 2,79,148 మంది ఫిర్యాదులు చేశారని తెలిపారు. తప్పులకు ఆస్కారం లేకుండా భూముల రీ సర్వే నిర్వహించి రైతులకు రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు అందిస్తామన్నారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ పిజిఆర్‌ఎస్ ద్వారా అందుతున్న ఫిర్యాదుల్లో 65 శాతం రెవెన్యూ అంశాలపైనే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు నాదెళ్ల మనోహర్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర, పలువురు ఎంఎల్‌ఎలు, అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన పార్లమెంట్ సమావేశాలు

పని సామర్థ్యంలో లోక్‌సభ 54.5 శాతం, రాజ్యసభ 40 శాతం



పార్లమెంటు సమీపంలోని విజయ చౌక్ వద్ద ప్రతిపక్ష ఎంపిల ఆందోళన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అదానీ ముడుపుల వ్యవహారం, అంబేద్కర్ గురించి అమిత్‌షా చేసిన అవమానకర వ్యాఖ్యలపై ప్రతిపక్షాల ఆందోళనతో అట్టుడికిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. నవంబర్ 25న మొదలైన ఈ సమావేశాలు మొత్తం 26 రోజులకు గాను లోక్‌సభలో 20 రోజులు, రాజ్యసభలో 19 రోజుల పాటు కార్యకలాపాలు సాగాయి. పార్లమెంట్ ముగిసిన అనంతరం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, సహాయ మంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, ఎల్.మురుగన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ పనితీరుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. లోక్‌సభ 54.5 శాతం, రాజ్యసభ 40 శాతం ఉత్పాదకత సాధించాయి. కొత్తగా ఐదు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టగా, లోక్‌సభలో నాలుగు, రాజ్యసభలో మూడు బిల్లుల్లో ఆమోదం పొందాయి. భారతీయ వాయుయాన్ విధేయక్ బిల్లు ఉభయ సభల్లోనూ ఆమోదం పొందింది. రాజ్యాంగం 75వ వార్షికోత్సవాల సందర్భంగా రెండు రోజుల పాటు ప్రత్యేక చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్మారక నాణెం, స్టాంప్, రెండు పుస్తకాలను విడుదల చేశారు. దీనిపై లోక్‌సభలో 15.43 గంటల పాటు జరిగిన చర్చలో 62 మంది ఎంపిలు పాల్గొన్నారు. రాజ్యసభలో 17.41 గంటల పాటు జరిగిన చర్చలో 80 మంది సభ్యులు పాల్గొన్నారు. లోక్‌సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాజ్యసభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చర్చకు సమాధానం ఇచ్చారు. రాజ్యసభలో చర్చకు సమాధానం ఇచ్చిన సందర్భంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం అయ్యాయి. దీంతో బిజెపి ఆత్మరక్షణలో పడింది. అలాగే 2024-25 సప్లిమెంటరీ డిమాండ్స్ అండ్ గ్రాంట్స్‌లో లోక్‌సభలో చర్చ జరిగింది. దీనిపై 7.21 గంటల పాటు చర్చ జరిగింది. సప్లిమెంటరీ డిమాండ్స్ అండ్ గ్రాంట్స్‌ను ఆమోదించారు. అలాగే వివాదాస్పద జమిలి ఎన్నికల (ఒకే దేశం, ఒకే ఎన్నిక)కు సంబంధించి రెండు రాజ్యాంగ సవరణ బిల్లులు ప్రవేశపెట్టారు. రాజ్యాంగ (129) సవరణ బిల్లు, లోక్‌సభ, రాష్ట్రాలకు ఏకకాలంలో నిర్వహించడానికి కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లును లోక్‌సభ ప్రవేశపెట్టారు. ఈ రెండు బిల్లులపై 33 మందితో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) వేశారు.

అమిత్ షా వ్యాఖ్యలపై ప్రతిపక్షాల ఆందోళన

జమిలి బిల్లులపై జెపిసి ఛైర్మన్‌గా పిపి చౌదరి

- 39 మందితో జెపిసి
- లోక్‌సభ నుంచి 27, రాజ్యసభ నుంచి 12 మందికి ప్రాతినిధ్యం

7

దలాల్ స్ట్రీట్‌పై ఐదో రోజూ బేర్ పంజా

- సెన్సెక్స్ మరో 1,176 పాయింట్లు ఫట్
- రూ.10. లక్షల కోట్లు ఆవిరి
- బోరుమన్న మదుపర్లు

3

ఎలక్ట్రికల్ సామగ్రి పార్శిల్ పేరిట

డెడ్‌బాడీ డోర్ డెలివరీ

- రూ.1.30 కోట్లు ఇవ్వకపోతే కష్టాలు తప్పవంటూ లెటర్

ప్రజాశక్తి- ఉండి (పశ్చిమగోదావరి జిల్లా)

ఇంటికి విద్యుత్ ఉపకరణాల పేరుతో వచ్చిన పార్శిల్ (పెట్టె)లో మృతదేహం ఉంది. ఈ పార్శిల్ అందుకున్న వారు తీవ్ర ఆందోళనకు గురై పోలీసులను ఆశ్రయించారు. స్థానికుల కథనం ప్రకారం... ఉండి మండలం యండగండి గ్రామంలోని రాయపేటకు చెందిన ముదునూరి రంగరాజుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె సాగి తులసి భర్త శ్రీనివాస్ అప్పుల పాలై ఇంటి నుంచి వెళ్లిపోయారు. దీంతో, తులసి గరగపర్రు వచ్చి నివాసం ఉంటున్నారు. భీమవరంలోని స్టీల్ దుకాణంలో పనిచేస్తున్న ఆమెకు యండగండిలోని జగనన్న కాలనీలో ఇంటి స్థలం మంజూరైంది. ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో రాజమండ్రిలోని క్షత్రియ సేవా సమితికి సాయంకోసం తులసి దరఖాస్తు చేసుకున్నారు. మొదటి విడతలో టైల్స్ రాగా, రెండో విడతలో పెయింట్లు వచ్చాయి. మూడో విడతలో ఎలక్ట్రికల్ సామగ్రి పేరుతో తులసి పేరిట ఆమె తండ్రి ముదునూరి రంగరాజు ఇంటికి గురువారం సాయంత్రం చెక్క పెట్టె వచ్చింది. దానికి తాళం వేసి ఉంది. కొద్దిసేపటికి పెట్టె నుంచి దుర్వాసన వస్తుండడంతో అనుమానం వచ్చి పెట్టెకు ఉన్న తాళం చెవితో తీసి పెట్టెను తెరవగా అందులో పురుషుని మృతదేహం ఉంది. పక్కనే చిన్న కవర్లో రూ.1.30 కోట్లు ఇవ్వకపోతే కష్టాలు తప్పవని లెటర్ ఉంది. తీవ్ర భయాందోళనకు గురైన రంగరాజు కుటుంబీకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. జిల్లా ఎస్‌పి నయీమ్ అద్నాన్ అస్మి శుక్రవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భీమవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రంగరాజు కుటుంబీకులను పోలీసులు విచారిస్తున్నారు. ఈ చెక్క పెట్టె (పార్శిల్)ను తీసు కొచ్చిన ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గణపవరం మండలం పిప్పరలో ఈ పెట్టెను రంగరాజు ఇంట్లో అప్పగించాలని కిరాయి ఇచ్చాడని ఆయన చెబుతున్నట్లు తెలిసింది. రంగరాజు రెండో కుమార్తె చేకూరి రేవతి గర్భిణి. ఆమె భర్త శ్రీధర్‌వర్మ ప్రతిరోజూ యండగండి నుంచి మొగల్తూరు చేపల చెరువు పనిపై వెళ్తుంటాడని స్థానికులు తెలిపారు. గురువారం నుంచి ఆయన కన్పించడం లేదని ప్రచారం సాగుతోంది.



గిరిజనులతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

డోలీ మోతలు తప్పిస్తాం

- రూ.46 కోట్లతో గిరిజన గ్రామాల్లో రహదారుల నిర్మాణం
- రోడ్లు, తాగునీరు, ఉపాధి కల్పనకు కృషి : పవన్ కల్యాణ్

ప్రజాశక్తి- మక్కువ, సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా)

గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు స్వస్తి పలికేందుకు అన్ని గిరిజన ప్రాంతాలకూ రహదారి సౌకర్యం కల్పిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయినా ఆస్పత్రులకు గర్భిణులు, బాలింతలు డోలీల్లో వెళ్లాల్సి రావడం బాధాకరమన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద అన్ని గ్రామాలకూ రహదారి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం దుగ్గేరు పంచాయతీ బాగుజోల నుంచి సిరివర గ్రామం వరకు రూ.9.5 కోట్లతో నిర్మించనున్న తారు రోడ్డు నిర్మాణానికి, రూ.36.71 కోట్ల అంచనా వ్యయంతో జిల్లాలో చేపట్టనున్న 19 గ్రామాల్లోని బిటి రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శిలాఫలకాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయడం మిగతా 7లో

నామినేటెడ్ కార్పొరేషన్ డైరెక్టర్ల నియామకం

- జిఓలు విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం పలు కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమిస్తూ శుక్రవారం పలు జిఓలు విడుదల చేసింది. ఎపి కురుభ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు 15 మంది డైరెక్టర్లను నియమిస్తూ జిఓ ఆర్‌టి నెంబరు 147ను, అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ కార్పొరేషన్‌కు 15 మంది డైరెక్టర్లను నియమిస్తూ జిఓ ఆర్‌టి నెంబరు 146ను, ఎపి తూర్పుకాపు వెల్ఫేర్ డెవలప్‌మెర్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా 15 మందిని నియమిస్తూ జిఓ ఆర్‌టి నెంబరు 145ను, గవర వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు 15 మంది డైరెక్టర్లను నియమిస్తూ జిఓ ఆర్‌టి నెంబరు 144ను, కొప్పుల వెలమ కార్పొరేషన్‌కు 15 మంది డైరెక్టర్లను నియమిస్తూ జిఓ ఆర్‌టి నెంబరు 143ను, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌కు డైరెక్టర్లుగా 15 మందిని నియమిస్తూ జిఓ ఆర్‌టి నెంబరు 141ని, ఎపి క్షత్రియ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 15 మంది డైరెక్టర్లను నియమిస్తూ జిఓ ఆర్‌టి నెంబరు 91ని, ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా 15 మందిని నియమిస్తూ జిఓ ఆర్‌టి నెంబరు 92ను ప్రభుత్వం విడుదల చేసింది.



శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం కపాసుద్దిలో తడిచిన వరి చేలు

ఉత్తరాంధ్రలో మోస్తరు వర్షాలు

ప్రజాశక్తి- యంత్రాంగం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో కొన్నిచోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి. వరికి నష్టం వాటిల్లింది. కోసి పొలాల్లో ఆరబెట్టిన వరి పనలను, కళ్లాల్లోని ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు తీవ్ర అవస్థలుపడ్డారు. శ్రీకాకుళం జిల్లాలో గత 24 గంటల్లో 18.4 మిలీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. గారలో అత్యధికంగా 29.75, సంతబొమ్మాళిలో 25.75, కోటబొమ్మాళిలో 24.25, టెక్కలి మండలం రావివలసలో 21.75, కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో 20.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కోసి ఆరబెట్టిన వరి పనలు తడిచి పోయాయి. విజయనగరం జిల్లాలో 30.1, పార్వతీపురం మన్యం జిల్లాలో 8.5 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. పల్లపు భూములు జలమయ మయ్యాయి. విజయనగరం జిల్లాలో సుమారు 238 ఎకరాల్లో వరి పనలు తడిచిపోయాయి. విశాఖ జిల్లా భీమిలి, విశాఖ ఆర్‌కె బీచ్‌ల్లో తీరం ఒడ్డు కొంత మేర కోతకు గురైంది. రెడ్డిపల్లి, సుంకరపేట, కోరాడ, గెద్దపేట గ్రామాల్లో క్యాబేజీ పంటకు నష్టం వాటిల్లింది. పలు గ్రామాల్లో మిరప, దొండ, మొక్కజొన్న దెబ్బతిన్నాయి. అనకాపల్లి జిల్లా కేంద్రంతోపాటు బుచ్చయ్యపేట, మాడుగుల మండలాల్లో కోసిన వరి పనలు తడిసిపోయాయి. అల్లూరి జిల్లా హుకుంపేట మండలం చీడిపుట్టు వద్ద కల్వర్టు పైనుంచి నీరు ప్రవహించడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందిపడ్డారు. జికె.వీధి మండలంలో మినుములు, రాజ్మా, సామలు, వరి తదితర పంటలకు నష్టం వాటిల్లింది.



సమ్మెకాలం ఒప్పందాలు అమలు చేయాలి

- మంత్రి లోకేష్‌కు సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఫెడరేషన్ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమ్మెకాలం ఒప్పందాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎపి సమగ్రశిక్షా కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కోరింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి కాంతారావు, యు కళ్యాణి శుక్రవారం లేఖ రాశారు. 2023 డిసెంబర్ 20 నుంచి ఈ ఏడాది జనవరి 10వ తేదీ వరకు నిర్వహించిన సమ్మెకు తమరు సంపూర్ణ మద్దతు ప్రకటించారని వెల్లడించారు. సమ్మెకాలపు వేతనాలు కూడా విడుదలయ్యాయని తెలిపారు. అయితే ఉద్యోగుల కీలకమైన అంశాలైన హెచ్‌ఆర్ పాలసీ అమలుకు కమిటీ, మినిమం ఆఫ్ టైం స్కేల్, 23 శాతం వేతనాలు పెరగని విభాగాలకు వేతనాలు పెంపు, ఇపిఎఫ్ అమలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజీ, కారుణ్య నియామకాలు, నిర్దిష్టమైన జాబ్ చార్ట్ వంటి ముఖ్య విషయాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటి పరిష్కారం కోసం చొరవచూపాలని మంత్రిని కోరారు. రాష్ట్ర అధికారులకు, ఎపి సమగ్రశిక్షా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జెఎసి రాష్ట్ర కమిటీతో కలిపి చర్చలు నిర్వహించాలని కోరారు.

వివేకా హత్య కేసులో అవినాష్‌రెడ్డి బాబాయ్ విచారణ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో కడప ఎంపి అవినాష్‌రెడ్డి బాబాయ్ పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డిని, వేంపల్లె జడ్‌పిటిసి సభ్యులు రవికుమార్‌రెడ్డిని శుక్రవారం పోలీసులు విచారించారు. వివేకా పిఎ వెంకట కృష్ణారెడ్డి ఇచ్చిన ప్రయివేట్ ఫిర్యాదులో సాక్షులుగా ఉన్న మనోహర్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డిని డిఎస్‌పి కార్యాలయంలో పులివెందుల డిఎస్‌పి మురళీ విచారించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు సాక్షులు హాజరు కావడంతో న్యాయవాది సమక్షంలో పోలీసులు విచారణ చేశారు. వారి వాంగ్మూలాన్ని వీడియో, ఆడియో రికార్డు చేసినట్లు డిఎస్‌పి తెలిపారు.

వైద్యారోగ్యశాఖ పనితీరుపై ముఖ్యమంత్రికి నివేదిక

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ ఆరు నెలల కాలంలో వైద్యారోగ్యశాఖ పనితీరుపై సిఎం చంద్రబాబుకు ఆ శాఖ శుక్రవారం నివేదిక అందజేసింది. ఇందులో ప్రధానంగా 12 కార్యక్రమాలను కొత్తగా తీసుకున్నట్లు, మెరుగుపడిన పనితీరును ఈ నివేదికలో ఆ శాఖ పేర్కొంది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు టిటిడి నోటీసులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తెలంగాణ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు టిటిడి నోటీసులు జారీ చేసింది. తెలంగాణా ప్రజల పట్ల టిటిడి వివక్ష చూపుతోందని, గత పదేళ్లుగా సమానంగా చూశారని, టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వివక్ష చూపుతోందని గురువారం తిరుమలలో ఆయన వ్యాఖ్యానించడంతో టిటిడి సీరియస్ అయ్యింది. ఈ నేపథ్యంలో టిటిడి విజిలెన్స్ అధికారులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టేలా శ్రీనివాస్‌గౌడ్ వ్యాఖ్యలు చేశారని, ఆయనపై చర్యలు తీసుకుంటామని టిటిడి చైర్మన్ ట్వీట్ చేశారు.

ఆలయ ట్రస్ట్ బోర్డులో ఇద్దరు అదనపు సభ్యులు

- గెజిట్ నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులుగా ప్రస్తుతం ఉన్న సభ్యులకు అదనంగా మరో ఇద్దరు సభ్యుల నియామకానికి సంబంధించి ప్రభుత్వం శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇప్పటి వరకు ప్రధాన ఆలయాల్లో 15 మందిగా ఉన్న సభ్యులు ఇకపై వారి సంఖ్య 17కు పెరిగింది. 11 మంది సభ్యులుగా ఉన్న ఆలయాల్లో సభ్యులు 13గా, 9 మంది సభ్యులున్న ఆలయాల్లో ఇకపై ఆ సంఖ్య 11కు పెరిగింది. ప్రతి ట్రస్ట్ బోర్డులో బ్రాహ్మణ తరగతి నుంచి ఒక సభ్యుడిని ట్రస్టీగా, మరో సభ్యునిగా నాయిబ్రాహ్మణ తరగతి నుంచి నియమించాలని గెజిట్‌లో ప్రభుత్వం పేర్కొంది.

కెకె లైన్‌లో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

ప్రజాశక్తి - అనంతగిరి (అల్లూరి జిల్లా)

కొత్తవలస - కిరండూల్ లైన్‌లో గూడ్స్ రైలు గురువారం అర్ధరాత్రి అనంతగిరి మండలంలోని బొర్రా గుహలు సమీపంలో పట్టాలు తప్పింది. మూడ్రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల కెకె లైన్‌లో బొర్రా గుహలు సమీపంలో కొండ చరియలు విరిగిపడ్డాయి.


అర్ధరాత్రి కావడం, వర్షం కురుస్తుండడంతో విధుల్లో ఉన్న గ్యాంగ్ మ్యాన్లు ఈ విషయాన్ని గుర్తించలేకపోయారు. గూడ్స్ రైలు అప్పటికే విరిగిపడ్డ కొండ చరియలను ఢీకొట్టింది. దీంతో ఇంజన్‌తో పాటు మరికొన్ని బోగీలు పట్టాలు తప్పినట్టు రైల్వే అధికారులు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచి ట్రాక్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. వర్షం వల్ల పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఈ మార్గం గుండా వెళ్లాల్సిన రైళ్లను ప్రస్తుతం ఎస్ కోట, అరకు స్టేషన్లలో నిలిపివేశారు.


సహకార రుణాలకూ ఇకెవైసి ?

సచివాలయ ఉద్యోగులకు బాధ్యతలు !

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పిఎసిఎస్)లో రుణాలు (బెనిఫిషీయర్స్) తీసుకున్న లబ్ధిదారులకు ఇకెవైసిని ప్రభుత్వం తప్పనిసరి చేయనుంది. దీనికి సంబంధించి ఇప్పటికే ఎంప్లాయి మొబైల్ అప్లికేషన్ యాప్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఇకెవైసి మ్యాన్యువల్‌ను ఎప్పటి నుంచి అమల్లోకి తేవాలనే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకోనుందని తెలిసింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకే ఈ బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. ప్రభుత్వం నుంచిఆదేశాలు అందిన వెంటనే సచివాలయ ఉద్యోగులు ఇకెవైసి మొబైల్ యాప్‌లో నమోదుచేసే ప్రక్రియను ప్రారంభిస్తారని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50లక్షల మంది వరకు మ్యాపింగ్ కాక మిస్సింగ్ కింద ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. అటువంటి వారినందరినీ ప్రభుత్వం హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేయడంతో పాటు జియో ట్యాగింగ్ చేయాలని ఇప్పటికే గ్రామ ,వార్డు సచివాలయాల శాఖ ఆదేశించింది. తాజాగా సహకార సంఘాల్లో రుణాలు తీసుకున్న లబ్ధిదారులను ఇకెవైసి చేయడం ద్వారా ఆయా రైతులు ఏయే బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నారు? సంబంధిత రైతుకు ఎంత విస్తీర్ణం భూమి ఉంది? ఆయా రైతులు బిపిఎల్‌కు లోబడి ఉన్నారా? అంతకంటే ఆదాయం మించి ఉన్నారా? అనే అంశాలు కూడా తెలుస్తాయని చెబుతున్నారు. లబ్ధిదారులు డేటాను సేకరించడం ద్వారా ఆయా వ్యక్తులు ఒకే చోట రుణం పొందడం, లేదా ప్రభుత్వ పథకాలు రిపీట్ కాకుండా ఉండేందుకు ఈ డేటాను సేకరించబోతుందా అనే అంశంపై కొన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.





షోరూంను ప్రారంభిస్తున్న మంత్రి నారాలోకేష్

మంగళగిరిలో విజయ్ డిజిటల్స్ షోరూం

- ప్రారంభించిన మంత్రి లోకేష్

ప్రజాశక్తి-గుంటూరు

ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలలో అగ్రశ్రేణి విజయ్ డిజిటల్ షోరూమ్‌ను గుంటూరు జిల్లా మంగళగిరిలో శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ, ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కస్టమర్లనుద్దేశించి లోకేష్ మాట్లాడుతూ.. గత నాలుగు దశాబ్దాలకుపైగా ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాల విక్రయంలో గుంటూరు, ప్రకాశం, కృష్ణ జిల్లాల్లో అనేక షోరూమ్‌లు కలిగి, కస్టమర్లకు ఉత్తమ సేవలు అందించడం అభినందనీయమన్నారు. విజయ్ డిజిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జవ్వాది రాహుల్ మాట్లాడుతూ.. మంగళగిరిలో అధునాత పద్ధతిలో అతిపెద్ద షోరూమ్‌ను ప్రారంభించామన్నారు. గృహోపకరణాలైన టివిలు, ఎసిలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్లు, ల్యాప్‌టాప్‌లు, కిచెన్‌వేర్‌లు, సెల్‌ఫోన్లు సరసమైన ధరలకు అందిస్తున్నామని చెప్పారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జవ్వాది జయశ్రీ మాట్లాడుతూ.. విజయ్ డిజిటల్‌లో నాణ్యమైన గృహోపకరణాలను విక్రయించడంతోపాటు, విక్రయ అనంతరం కంపెనీల సహకారంతో ఉత్తమ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. విజయ్ డిజిటల్ గ్రూపు వ్యవస్థాపకులు జవ్వాది గంగాధరరావు, జవ్వాది ఉషాకిరణ్ మాట్లాడుతూ.. క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భంగా అన్ని రకాల గృహోపకరణాలను సరసమైన ధరలతో, డిస్కౌంట్స్‌తో అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ ఎన్.అబద్దయ్య, జవ్వాది కిరణ్‌చంద్, సివిల్ సప్లైయ్స్ డైరెక్టర్ తోట పార్థసారథి, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ శంక బాలాజీ గుప్తా, టౌన్ టిడిపి అధ్యక్షులు దామర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్‌తో వేతనానికి లింక్

- పరిగణనలోకి అటెండెన్స్ యాప్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు డిసెంబరు నెల జీతాలకు బయోమెట్రిక్ అటెండెన్స్‌ను ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇందుకు సంబంధించి గ్రామ, వార్డు సచివాలయశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగుల హాజరు జిఎస్‌డబ్ల్యుఎస్ అటెండెన్స్ యాప్‌లో నమోదు చేసి ఉంటేనే పరిగణనలోకి తీసుకుంటామని కలెక్టర్లకు పంపిన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. బయోమెట్రిక్ తప్పనిసరిగా అమలయ్యే విధంగా కలెక్టర్లు పర్యవేక్షించాలని కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రభుత్వ పరిశీలనలో పంచాయతీ సెక్రటరీ గ్రేడ్-1 నుంచి గ్రేడ్-4, విఆర్‌ఒ గ్రేడ్-1, ఎఎన్‌ఎమ్ గ్రేడ్-1, ఎనర్జీ అసిస్టెంట్స్, విఆర్‌ఒ గ్రేడ్-2, పంచాయతీ సెక్రటరీ గ్రేడ్-5, గ్రామ సర్వేయర్లు, వార్డు అడ్మిన్ సెక్రటరీలు, వార్డు ఎమినిటీస్‌లకు కూడా ఎటువంటి మినహాయింపు లేదని ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఇందులో కొందరు ఉద్యోగులు 30 నుంచి 50 శాతం మంది బయోమెట్రిక్ యాప్‌లో అటెండెన్స్ వేయకపోవడంతో ప్రజలు సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తమ పరిశీలనలో వెల్లడైనట్లు ప్రభుత్వం పేర్కొంది. అన్ని రకాల సెలవులు ముందుగా అనుమతి తీసుకుని ఆమోదం పొందిన వారిని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది. అదే విధంగా డిసెంబరు జీతాల బిల్లులు ప్రిపేర్ చేసే సమయంలో ప్లాన్ ఆన్ డైరెక్షన్ తప్పనిసరిగా ఫండ్ డిడక్షన్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

సమాజ నిర్మాణంలో సాహిత్యం కీలకం

- పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు
- సిపిఎం కాకినాడ జిల్లా మహాసభలో భాగంగా కవితాగోష్టి, సుందరయ్య ఫొటో ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, పెద్దాపురం

ఆధునిక సమాజ నిర్మాణంలో సాహిత్యం పాత్ర చాలా గొప్పదని, సమాజంలో మార్పులు తీసుకురావాలన్నా, సమాజాన్ని బాగు చేయాలన్నా కవులు, కళాకారుల పాత్ర చెప్పుకోదగినదని పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు అన్నారు. సిపిఎం కాకినాడ జిల్లా 24వ మహాసభలో భాగంగా శుక్రవారం పెద్దాపురం యాసలపు సూర్యారావు భవనంలో కవిత గోష్టిని నిర్వహించారు. సాహితీ స్రవంతి కాకినాడ జిల్లా అధ్యక్షులు జోశ్యుల కృష్ణబాబు అధ్యక్షతన జరిగిన సభలో సూరిబాబురాజు మాట్లాడారు. సాహితీ స్రవంతి భవనానికి గతంలో పెద్దాపురంలో స్థలాన్ని కేటాయించామని, భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కృష్ణబాబు మాట్లాడుతూ.. కమ్యూనిస్టు ఉద్యమానికి వందేళ్ల పైబడిన చరిత్ర ఉందన్నారు. మార్క్స్, ఏంగిల్స్ గతితార్కిక భౌతిక సిద్ధాంతాల్ని అధ్యయనం చేసి, కార్మికుల, కర్షకుల, కష్టజీవుల పక్షాన శ్రీశ్రీ, శ్రీరంగం నారాయణబాబు, సోమసుందర్, అద్దేపల్లి వంటి కవులు నిలబడి కవిత్వం చెప్పారని గుర్తు చేశారు. శ్రీశ్రీ ప్రభావంతో చాలామంది కవులయ్యారని చెప్పారు. ఆయనంత గొప్పగా రాయలేకపోయినా, పీడిత, తాడిత ప్రజల పక్షాన నిలబడి రాయాలన్న ఆలోచన చాలామంది కవుల్లో ఏర్పడిందన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం ఇప్పటికీ నిలదొక్కుకొంటున్నదంటే వామపక్ష భావజాలపు కవుల అండ కూడా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 'ప్రతిధ్వని' కవితా సంకలనం పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తక సమీక్షను సాహితీ స్రవంతి పెద్దాపురం పట్టణ కార్యదర్శి కె.శివ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాహితీస్రవంతి గౌరవాధ్యక్షులు సిహెచ్.విశ్వనాథం, సిపిఎం, యుటిఎఫ్ నాయకులు, ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.



ప్రతిధ్వని సంకలనం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సూరిబాబు రాజు, కవులు

సుందరయ్య స్ఫూర్తితో ముందుకు సాగండి : సిపిఎం సీనియర్ నాయకులు ప్రకాష్

పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో కార్యకర్తలు ప్రజాఉద్యమాల ద్వారా ముందుకు సాగాలని సిపిఎం సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్ అన్నారు. సిపిఎం కాకినాడ జిల్లా 24వ మహాసభ సందర్భంగా స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో ఏర్పాటు చేసిన సుందరయ్య జీవిత, ఉద్యమ ఫొటో ఎగ్జిబిషన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజా ఉద్యమాలే ఊపిరిగా అందరికీ ఆదర్శంగా సుందరయ్య నిలిచారన్నారు. ప్రజా సంఘాల నిర్మాణంలో, కార్యకర్తలను ప్రోత్సహించడంలో ఆయన కృషి మరువలేనిదని గుర్తు చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.బేబిరాణి మాట్లాడుతూ..కమ్యూనిస్టులకే కాకుండా ప్రజాప్రతినిధులందరికీ సుందరయ్య ఆదర్శనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు కరణం ప్రసాదరావు, సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు, గడిగట్ల సత్తిబాబు, కేదారి నాగు, సిరపరపు శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి డి.క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సెంట్రల్ జైలు నుంచి బెయిల్ పై వస్తున్న పరిటాల కేసులో నిందితులు

పరిటాల రవి హత్య కేసులో నిందితులకు బెయిల్

ప్రజాశక్తి - కడప అర్బన్

పరిటాల రవి హత్య కేసులో కడప సెంట్రల్ జైలులో ఉన్న ఐదుగురు నిందితులకు రాష్ట్ర హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ పొందిన నిందితుల్లో పండుగ నారాయణరెడ్డి, రేఖమయ్య, భజన రంగనాయకులు, వడ్డే కొండ, ఓబిరెడ్డి ఉన్నారు. హైకోర్టు షరతుల ప్రకారం ప్రతి సోమవారం పోలీసుల ఎదుట వీరు హాజరు కావాలి. రూ.25 వేలతో రెండు పూచీకత్తులు సమర్పించాలి. జైలు నుంచి విడుదలైన తర్వాత ప్రవర్తన సరిగా లేకపోతే బెయిల్ రద్దు చేస్తారు. 2005, జనవరి 24న అనంతపురం జిల్లా పెనుకొండలో టిడిపి నేత పరిటాల రవి హత్యకు గురయ్యారు. ఈ కేసులోని ఐదుగురు నిందితులకు 18 ఏళ్ల తర్వాత బెయిల్ మంజూరైంది.

రాష్ట్రంలో ఇన్నోవేషన్ 'వర్సిటీ'

- ఫిజిక్స్ వాలాతో ప్రభుత్వం ఒప్పందం
- టిబిఐతో మరో ఎంఒయు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ (యుఒఐ)ను ఏర్పాటుకు ఎడ్యుటెక్ కంపెనీ ఫిజిక్స్ వాలా (పిడబ్ల్యు)తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అమెజాన్ వెబ్‌తో కలిసి పిడబ్ల్యు రాష్ట్రంలో ఎఐ-ఫోకస్డ్ ఫస్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుంది. రాష్ట్రంలో ఉన్నత విద్యను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ (టిబిఐ)తో మరో ఒప్పందం చేసుకుంది.

విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఈ రెండు ఒప్పందాలు వేర్వేరుగా శుక్రవారం జరిగాయి.

పరిశ్రమల డిమాండ్‌కు అనుగుణంగా స్కిల్ డెవలప్‌మెంట్ : లోకేష్

పరిశ్రమల డిమాండ్, ప్రమాణాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఇన్నోవేషన్ యూనివర్సిటీ దృష్టి సారిస్తుందని మంత్రి లోకేష్ తెలిపారు. కృత్రిమ మేధ (ఎఐ)లో రాష్ట్ర యువతను మొదటి స్థానంలో నిలిపేలా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఈ ఒప్పందాలు జరిగాయని తెలిపారు. టాలెంట్ డెవలప్‌మెంట్, నాలెడ్జి క్రియేషన్‌లో రాష్ట్రాన్ని బలోపేతం చేయాలని పిడబ్ల్యును కోరామన్నారు. పిడబ్ల్యు వ్యవస్థాపకులు, సిఇఒ అలఖ్‌పాండే మాట్లాడుతూ.. యుఎస్ జిఎస్‌వి వెంచర్స్, ఇతర పెట్టుబడిదారుల ద్వారా రూ.1000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నట్లు తెలిపారు. అకడమిక్ లెర్నింగ్‌ను ఇండస్ట్రీతో మిళితం చేసే సంస్థను రూపొందించడానికి యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ పనిచేస్తుందన్నారు.

చెట్లను కొట్టేయడంపై హైకోర్టు ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి

రోడ్ల విస్తరణ, విద్యుత్ లైన్ల ఏర్పాటు ఇతర కారణాలతో ఇష్టానుసారంగా చెట్లను కొట్టేయడంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్ల నరికివేత పర్యావరణానికి పెనుముప్పు అని హెచ్చరించింది. ఫలితంగా కాలుష్యం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. పారిశ్రామిక కార్యకలాపాల వల్ల పర్యావరణ సమతుల్యం లోపిస్తోందని చెప్పింది. ఫలితంగా హిమనీ నదులు కరుగుతున్నాయని చెప్పింది. చెట్లు అడ్డంగా ఉన్నాయని భావిస్తే వాటిని తీసి వేరేచోట ట్రాన్స్ లోకేషన్ విధానాన్ని అమలు చేయాలంది. ఏం చర్యలు తీసుకుంటే బాగుంటుందో సలహా కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. ఇందులో వివిధ శాఖాధికారులతో పాటు పర్యావరణ నిపుణులు ఉండాలని చెప్పింది. ఈ కమిటీ 3 నెలల్లో నివేదిక ఇవ్వాలంది.

కొట్టేసే చెట్లను ట్రాన్స్‌లొకేషన్ చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ గుంటూరుకు చెందిన వైద్య విద్యార్థి ఆస్మద్ మహ్మద్ షేక్ షా వేసిన పిల్‌పై విచారణను మార్చి 12కు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఆదేశించింది.

పోరాట ఫలితంగా దిగొచ్చిన విశాఖ డెయిరీ యాజమాన్యం

- కార్మికుల డిమాండ్లను నెరవేర్చేందుకు అంగీకారం

ప్రజాశక్తి - గాజువాక (విశాఖపట్నం)

కార్మికుల పోరాటానికి, సమ్మె హెచ్చరికకు విశాఖ డెయిరీ యాజమాన్యం దిగొచ్చింది. పలు డిమాండ్లను నెరవేర్చేందుకు యాజమాన్యం అంగీకరించడంతో కార్మికులు పోరాటానికి తాత్కాలిక విరామం ఇస్తున్నారని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు తెలిపారు. విశాఖ డెయిరీ ఎంప్లాయిస్ యూనియన్, విశాఖ డెయిరీ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో విశాఖ డెయిరీ వైఖరిని బట్టి పోరాటం ఉంటుందన్నారు. పర్మినెంట్ కార్మికులకు పే రివిజన్ అయ్యేవరకూ ఏడు శాతం తాత్కాలిక భృతి డిసెంబర్ ఒకటో తేదీ నుండి చెల్లిస్తామని యాజమాన్యం అంగీకరించిందని, ఐదు శాతం డిఎ, 15 శాతం హెచ్‌ఆర్‌ఎ ఇవ్వనుందని తెలిపారు.

900 మంది అగ్రిమెంట్ కార్మికులను రెగ్యులర్ చేయడానికి అంగీకారం కుదిరిందన్నారు. 2025 జనవరి 1న 25 శాతం మందిని, మిగిలిన వారిని మూడు దఫాలుగా రెగ్యులర్ చేయడానికి యాజమాన్యం ఒప్పుకుందని తెలిపారు. కార్మికులందరినీ రెండు విడతలుగా పర్మినెంట్ చేయాలని సిఐటియు కోరిందన్నారు. రెండు వారాల్లో ప్రమోషన్ల సీనియార్టీ ప్రాతిపదికన అమలు చేస్తామన్నట్టు తెలిపిందన్నారు. ఉద్యోగ విరమణ వయస్సు 60 సంవత్సరాలకు పెంచుతామని ఒప్పందం తెలిపారు. డెయిరీలో ఉన్న 1600 మంది కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో కలిసి పోరాటం చేయడం వల్లే హక్కులు సాధించుకోగలిగారన్నారు. డెయిరీ యాజమాన్యం అంగీకరించిన వాటిని అమలు చేయకున్నా, మిగతా సమస్యలను పరిష్కరించకున్నా మళ్లీ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. సమావేశంలో సిఐటియు నాయకులు ఎం రాంబాబు, ఎన్ రాజేంద్రప్రసాద్, పి మణి, ఎ లోకేశ్వరరావు, ఎస్ రమణ, భాస్కరరావు, మరిని బాబు పాల్గొన్నారు.

వైసిపికి విశాఖ డెయిరీ చైర్మన్ రాజీనామా

- పలువురు డైరెక్టర్లు కూడా..

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో



ఆడారి ఆనంద్ కుమార్

వైసిపికి విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను పార్టీ ప్రధాన కార్యాలయానికి శుక్రవారం పంపించారు. ఆయనతో పాటు డెయిరీ డైరెక్టర్లు శరగడం వరాహ వెంకట శంకరరావు, పీలా రమాకుమారి, శీరంరెడ్డి సూర్యనారాయణ, కోళ్ల కాటమయ్య, దాడి పవన్ కుమార్, ఆరంగి రమణబాబు, చిటికెల రాజకుమారి, రెడ్డి రామకృష్ణ, సుందరపు ఈశ్వర్, పరదేశి గంగాధర్‌లూ వైసిపికి రాజీనామా చేశారు. తన వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నట్టు ఆనంద్ లేఖలో వెల్లడించారు. ఆయన గత ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు.

విశాఖ డెయిరీ వివాదం నేపథ్యంలోనేనా..

విశాఖ డెయిరీపై ఉత్తరాంధ్రలోని పాల రైతులు తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పిస్తూ నెలన్నర రోజులుగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో రాజకీయంగా ఆడారి ఆనంద్ కుమార్ రాజీనామా ప్రాధాన్యం సంతరించుకుంది. తగ్గించిన పాల సేకరణ ధరను పునరుద్ధరించాలని, డెయిరీ యాజమాన్యం అవినీతి, అక్రమాలపై విచారణ జరపాలని రైతులు పలుమార్లు డెయిరీ కార్యాలయం వద్ద ఆందోళనలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కొద్ది రోజుల క్రితం డెయిరీలో జరిగిన అక్రమాలు, అవినీతిపై పరిశీలనకు శాసన సభా సంఘం సభ్యులు జ్యోతుల నెహ్రూ నేతృత్వాన డెయిరీకి వచ్చారు. పలు విషయాలపై ఆరా తీశారు. పార్టీ మారితే రాజకీయంగా సేఫ్ అవ్వొచ్చన్న ఆలోచనతో ఆనంద్ రాజీనామా చేసి ఉండొచ్చని పలువురు భావిస్తున్నారు.



నూతన రేట్లకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

ఆర్‌టిసికి కార్గో ద్వారా రోజూ రూ.60 లక్షల ఆదాయం

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి -కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఆర్‌టిసికి కార్గో ద్వారా రోజూ రూ.60 లక్షల ఆదాయం వస్తున్నట్టు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం విశాఖ ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో వివిధ విభాగాల పరిశీలనకు వచ్చిన ఆయన పార్సిల్ డోర్ డెలివరీ నూతన రేట్లకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ..ఆర్‌టిసిలో 2021 సెప్టెంబర్ 1న ప్రవేశపెట్టిన పార్సిల్ డోర్ డెలివరీ సేవలు దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచాయని వెల్లడించారు. వినియోగదారులకు పార్సిళ్లను త్వరితగతిన పంపడానికి, స్వీకరించడానికి ఆర్‌టిసి కార్గో సర్వీస్ అనుకూలంగా ఉందన్నారు. ప్రతి ఏటా కార్గో మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశాఖలోని ద్వారకా బస్‌స్టేషన్, మద్దిలపాలెం, అనకాపల్లి జిల్లాలోని అనకాపల్లి, నర్సీపట్నం కౌంటర్ల వద్ద డోర్ డెలివరీ సౌకర్యం కల్పించామన్నారు. కొరియర్ అండ్ పార్సిల్ బరువును బట్టి ఐదు కిలోమీటర్లు, పది కిలోమీటర్లుకు ఛార్జీని వేర్వేరుగా నిర్ణయించామన్నారు. దీనికి అదనంగా 18 శాతం జిఎస్‌టి వసూలు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌టిసి రీజనల్ చైర్మన్ దొన్నుదొర, జిల్లా రవాణా శాఖ అధికారి బి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

సౌకర్యాల పరిశీలన

విశాఖ ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో ప్రయాణికులకు అందిస్తున్న సేవలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ఉత్పత్తులను ప్రయాణికులకు అందించాలని పలు దుకాణాలు, హోటళ్ల నిర్వాహకులకు సూచించారు.



ఎపిఎస్ఇబి ఎఇఇ నూతన డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ (ఎఇఇ) అసోసియేషన్ డైరీ-2025ను ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆవిష్కరించారు. విజయవాడలోని ఎఇఇ అసోసియేషన్ అతిథి గృహాన్ని జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు, ఎపిసిపిడిసిఎల్ సిఎమ్‌డి పి రవిసుభాష్‌తో కలిసి శుక్రవారం ముందుగా ఆయన ఆవిష్కరించారు. ఎంతో క్లిష్టమైన పనితీరు కలిగిన విద్యుత్ సంస్థల్లో ఇంజినీర్లు సేవ చేస్తున్నారని విజయానంద్ ఈ సందర్భంగా అన్నారు. ఇంజినీర్ల సమస్యలు పరిష్కరించేందుకు తామేప్పుడూ సముఖంగా ఉంటామన్నారు. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి సునీల్ దత్, ఎస్ ప్రతాప్ మాట్లాడుతూ.. ఎఇఇ ఖాళీలను త్వరగా భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు కె మల్లిఖార్జున, సహాయ కార్యదర్శి ఎ మురళి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జ్ఞాపకాలను చెరిపేందుకు బిజెపి యత్నం

- పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జ్ఞాపకాలను చెరిపేయాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ కోరుకుంటున్నాయని పిసిసి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి ఆ పార్టీ ప్రయత్నిస్తోందన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్ లోపలకి వెళ్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను బిజెపి ఎంపిలు అడ్డుకుని పక్కకు తోసేయడం వారి అహంకారానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ఎంపిలను సభలోకి వెళ్లనీయకుండా సాక్షాత్తు పార్లమెంట్ ఆవరణలోనే కర్రలతో బిజెపి ఎంపిలు అడ్డుకోవడం దారుణమన్నారు. వారిలో వారే కొట్టుకుని రాహుల్ గాంధీపై నింద మోపుతున్నారని అన్నారు. బిజెపి సభ్యుల ప్రవర్తన ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా నిలుస్తోందన్నారు. అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యల వీడియోను డిలీట్ చేయాలంటూ 'ఎక్స్'కు కేంద్రం నోటీసులివ్వడం చూస్తుంటే వారు తప్పు చేశారని స్పష్టమవుతోందన్నారు. అంబేద్కర్‌పై బిజెపి అసలు ఆలోచనలు అమిత్ షా వ్యాఖ్యల రూపంలో బయటపడ్డాయని అన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ (తిరుపతి)



యేసుదయాల్ (ఫైల్)

అప్పుల బాధతో వ్యవసాయ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని వేణుగోపాలపురం పంచాయతీలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. పంచాయతీకి చెందిన మునిస్వామి కుమారుడు యేసు దయాల్ (35) అప్పుల బాధ తట్టుకోలేక వారం రోజుల క్రితం పురుగు మందు తాగారు. ఆయనను తిరుపతి రుయాస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం ఆస్పత్రిలో మృతిచెందారు. యేసు దయాల్ వ్యవసాయ కార్మికునిగా జీవనం సాగిస్తుండేవారు. ఇటీవల ఒక ఎకరా పొలం లీజుకుని తీసుకుని వ్యవసాయం చేశారు. ప్రస్తుతం కురుస్తున్న తుపానుకు వరద కారణంగా ఎకరా పొలం పూర్తిగా మునిగిపోయింది. దిక్కుతోచక యేసు దయాల్ బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. పేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి

- అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆందోళనలు
- నంద్యాల, తూర్పుగోదావరిలో దిష్టిబొమ్మలు దగ్ధం



కడప అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, మాలమహానాడు, దళిత సంఘాలు, వ్యకాస ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. నంద్యాల, తూర్పుగోదావరిలో అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

కృష్ణా జిల్లా బంటుమిల్లిలో లక్ష్మీపురం సెంటర్‌లో, కంకిపాడు మండలం కోమడిగుంట గ్రామంలో నిరసనలు తెలిపారు. తిరుపతి జిల్లా పుత్తూరులో అంబేద్కర్ ట్రస్టు భవన్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకూ ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలిపారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల, మెంటాడ మండలాల్లో నిరసనలు కార్యక్రమం చేపట్టారు. కర్నూలు జిల్లా ఆలూరులో రాస్తారోకో, ఆదోనిలో నిరసన తెలిపారు. నంద్యాల జిల్లా పగిడ్యాల, తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం పొట్టిలంకలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో నిరసన తెలిపారు. కాకినాడ జిల్లా ఏలేశ్వర్యంలో సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేశారు. కడపలో అంబేద్కర్ సర్కిల్లో నిరసన తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... నిస్వార్థ ప్రజాసేవకుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్‌ను తూలనాడుతూ కేంద్ర మంత్రి అమిత్‌షా మాట్లాడడం దుర్మార్గమన్నారు. బిజెపి నేతలు మనువాదాన్ని పెంచిపోషిస్తున్నారని, ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తున్నారన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొదమల ప్రభుదాసు మాట్లాడుతూ.. అంబేద్కర్ పేరును అవమానిస్తూ పార్లమెంట్‌లో అమిత్ షా మాట్లాడడం భారత జాతి మొత్తాన్ని అవమానించడమేనన్నారు. ఆయన మాటల్లో అంబేద్కర్ నామవాచికం వ్యంగ్యంగా ధ్వనిస్తోందని విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం చించినాడలో ఆందోళన నిర్వహించారు. మండల కేంద్రమైన ఆచంటలో కాలేజీ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లజెండాలతో నిరసన తెలిపారు. వీరవాసరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన నిరసన, తణుకు పట్టణంలో ఐలు ఆధ్వర్యాన రాస్తారోకో నిర్వహించారు.ఏలూరు పాత బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు.

అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- ఎపి కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అహంకారపూరిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని ఎపి కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన అమిత్ షా వ్యాఖ్యలు పట్ల ఎపి కౌలు రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, అమిత్ షా పార్లమెంటరీ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పక్షాలు తమ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలన్నారు.

నేటి సామాజిక, ఆర్థిక పరిస్థితులకు అద్దం

- 'రాంభూపాల్' పుస్తకావిష్కరణ సభలో వక్తలు



వి.రాంభూపాల్ రచించిన పుస్తకాలను ఆవిష్కరిస్తున్న గేయానంద్, బోస్ తదితరులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

నేటి రాజకీయ, సామాజిక ఆర్థిక పరిస్థితులకు అద్దం పట్టే విధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ రచనలున్నాయని వక్తలు పేర్కొన్నారు. రాంభూపాల్ రచించిన మూడు పుస్తకాలను అనంతపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయం డిపిసి సమావేశం హాలులో శుక్రవారం ఆవిష్కరించారు. మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ఎం బాషా అధ్యక్షతన ఈ పుస్తకావిష్కరణ సభ జరిగింది. 'రైతులను ముంచుతున్న పాలకుల విధానాలు' అన్న పుస్తకాన్ని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, 'విద్వేష రాజకీయాలు' పుస్తకాన్ని కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, 'అసమానతలు ఆర్థిక విధానాలు' పుస్తకాన్ని ప్రముఖ బడ్జెట్ విశ్లేషకులు బోస్ ఆవిష్కరించారు. ఈ మూడు పుస్తకాలు ప్రస్తుత రాజకీయ, సామాజిక ఆర్థిక పరిస్థితులకు అద్దం పట్టే విధంగానున్నాయని వక్తలు పేర్కొన్నారు. రాంభూపాల్ నిరంతరం ప్రజా సమస్యలపై ఉద్యమిస్తూనే సమకాలీన, ఆర్థిక పరిస్థితులపై పుస్తకాలు రాయడం అభినందనీయమన్నారు. మార్పు రావడం అంటే పార్టీలు మారడం కాదని ఆ పార్టీలు అనుసరించే విధానాల్లో మార్పు రావాలంటూ ఈ పుస్తకాల్లో తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీశ్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఏసురత్నం, సిపిఎం రాష్ట్ర నాయకులు జి ఓబులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద వంటావార్పు చేస్తున్న గురుకులాల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు

ఎండైనా, వానైనా పోరాటం ఆగదు

- కలెక్టరేట్ వద్ద అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు వంటా వార్పు

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

ఎండైనా, వానైనా తమ డిమాండ్లు నెరవేరేంత వరకూ పోరాటం ఆగదని గురుకులాల అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు స్పష్టం చేశారు. శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎడతెరిపి లేని వర్షంలోనూ 'వంటా-వార్పు' కార్యక్రమం నిర్వహిస్తూ 31వ రోజు దీక్షను కొనసాగించారు. వీరి దీక్షకు గిరిజన సంక్షేమ సంఘం, ఐద్వా, యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ, సిఐటియు, అఖిల భారత గ్రామీణ వ్యవసాయ, కార్మిక సంఘం నాయకులు పి.రంజిత్ కుమార్, వి.ఇందిర, కె.భాస్కరరావు, డేవిడ్, కొల్లి సాంబమూర్తి తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ మంత్రి మొండి వైఖరి వీడి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేంత వరకూ పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు. డిఎస్‌సి నుంచి గిరిజన గురుకుల ఉపాధ్యాయ పోస్టులు మినహాయించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు దివాకర్, రమేష్, వెంకట్, తిరుపతి నాయుడు, మురళి పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

గవర్నర్‌పేట బ్రాంచి-01451
డి.నెం. 27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ-520002.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట బ్రాంచి (01451) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ వేమూరు వెంకటేశ్వర్లు,** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.19,00,406.28 పై** (అక్షరాలా పంతొమ్మిది లక్షల నాలుగు వందల ఆరు రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేదీ. 15-10-2024**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము **తేదీ. 19-12-2024**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట (ఇ-ఏబి)బ్రాంచి వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.19,00,406.28 పై** (అక్షరాలా పంతొమ్మిది లక్షల నాలుగు వందల ఆరు రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ఋణగ్రహీత / హామీదారులకు హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13 (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ప్రైమరీ సెక్యూరిటీ: ఏపి, విజయవాడ, విజయవాడ రూరల్, ప్రసాదంపాడు, ఆర్.ఎస్.నెం.57/7, బేరింగ్ అసెస్మెంట్ నెం.479, డి.నెం.5-84లో 484.00 చ.గ.లలో 32.00 చ.గ.ల అవిభక్త వాటా భూమి మరియు ఆంధ్రప్రదేశ్, విజయవాడ, ప్రసాదంపాడు, రాజా గోపాల్ టవర్స్ గ్రూప్ హౌస్, మొదటి అంతస్తులో 935 చ.అ.లలో గల ఫ్లాట్ నెం.ఎఫ్.ఎఫ్-3 శ్రీ వేమూరు వేంకటేశ్వర్లు, తండ్రి: విశ్వేశ్వరరావు గారికి చెందినది. అపార్ట్‌మెంట్ హద్దులు: **ఉత్తరం:** శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము, **తూర్పు:** శూన్యాకాశము, **పడమర:** కామన్ కారిడార్.

తేది: 19-12-2024 — అధీకృత అధికారి
ప్రదేశము: విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

గుడివాడ బ్రాంచి (55340)
10-137, గ్రౌండ్ ఫ్లోర్, గుడివాడ కృష్ణాజిల్లా, ఏపి.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీమతి పుప్పాల గీత, భర్త: నందూరి వీర వెంకట ప్రసాద్, డి.నెం. 16-202, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి-521301. **2. శ్రీ నందూరి వీర వెంకట ప్రసాద్,** తండ్రి: స్వాములు, డి.నెం.16-202, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి-521301.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, యాక్ట్ 54 ఆఫ్ 2002 (ఇక నుండి SARFAESI చట్టం 8(6)-హెచ్చరిక నోటీసుగా పిలువబడును) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి (55340) వారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 05-04-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 05-10-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(e-AB), గుడివాడ బ్రాంచి (55340)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.05-04-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

ఏపి-534115, ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, ఇపూరు గ్రామం, ఆర్.ఎస్.నెం.132/3లో 968 చ.గ.ల ఖాళీ స్థలం శ్రీ నందూరి వీర వెంకట ప్రసాద్ గారికి చెందినది. హద్దులు: **తూర్పు:** పంట బోదే, **దక్షిణం:** కెతీనీడి సునీత గారి భూమి, పడమర: కెతీనీడు సునీత గారి భూమి, **ఉత్తరం:** పుప్పాల గీత గారి భూమి. **రిజర్వు ధర: రూ.59,20,000/- (అక్షరాల యాభై తొమ్మిది లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే)**

తేది: 11-12-2024 — అధీకృత అధికారి
ప్రదేశము: గుడివాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

'ఉక్కు'ను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే..

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయిస్తామని, సొంత గనులు సమకూరుస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన టిడిపి.. అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీ అమలు చేయలేదని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు అన్నారు. శుక్రవారం విశాఖలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, కోశాధికారి ఎస్.జ్యోతీశ్వరరావులతో కలిసి ఆయన మాట్లాడారు. విశాఖ స్టీల్‌ను అప్పుల్లో ముంచి, ప్రైవేటుకు అప్పజెప్పాలని టిడిపి ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. త్యాగాలతో సాధించుకున్న స్టీల్‌ప్లాంట్‌ను కాపాడకుండా ఆర్‌సి మిట్టల్‌తో నక్కపల్లిలో స్టీల్‌ప్లాంట్‌ను ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. 30 సంవత్సరాల నుంచి నడుస్తోన్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడే బాధ్యత టిడిపి ప్రభుత్వానికి లేదా ? అని ప్రశ్నించారు. 2014 - 19 కాలంలో పారిశ్రామికవేత్తలతో టిడిపి ప్రభుత్వం చేసిన ఒప్పందాల్లో ఐదు శాతం కూడా అమలు కాలేదన్నారు. నేడు మరలా ప్రయివేటు పారిశ్రామికవేత్తలతో ఆర్భాటంగా చేసే ఒప్పందాలకు విలువెంత ? అని ప్రశ్నించారు.

ఆర్‌టిసి ధ్వంసం తగదు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వచ్చే ఐదేళ్లలో ఆర్‌టిసిలో ప్రస్తుతం ఉన్న బస్సులకు బదులు 12,700 విద్యుత్ బస్సులు కొంటున్నట్టు ప్రకటించిందని, ఒక్కొక్క బస్సును రూ. రెండు కోట్లకు కొనుగోలు చేసి ప్రయివేట్ ఆపరేటర్లకు అప్పచెప్పాలని పథకం తయారు చేసిందని నర్సింగరావు విమర్శించారు. రూ. రెండు లక్షల కోట్ల విలువైన ఆర్‌టిసి స్థలాలను ప్రయివేటుకు అమ్మడానికి సిద్ధపడుతోందని అన్నారు. ఆర్‌టిసిని ధ్వంసం చేయాలనే ప్రభుత్వ కుట్రను సిఐటియు తీవ్రంగా ఖండిస్తోందన్నారు.

25న నిరసన

చండీగఢ్ రాష్ట్ర విద్యుత్ సంస్థను ప్రయివేటుకు అప్పగించాలని ఈ నెల నాలుగున నోటిఫికేషన్ జారీ చేసిందని, దీనికి నిరసనగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఈ నెల 25న చలో చండీగఢ్‌కు పిలుపు ఇచ్చాయని, అదే రోజున ఆంధ్రప్రదేశ్‌లో నిరసన తెలియజేయాలని కార్మిక వర్గానికి నర్సింగరావు పిలుపునిచ్చారు.

విశాఖలోనే ఇఎస్ఐ మెడికల్ కాలేజీ పెట్టాలి

14 లక్షల మంది ఇఎస్ఐ సభ్యులు ఉన్న ఉత్తరాంధ్రలో కాకుండా అమరావతిలో ఇఎస్ఐ మెడికల్ కాలేజీ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇఎస్ఐ 500 పడకల ఆస్పత్రి విశాఖలోని షీలా నగర్‌లో నిర్మితమవుతోందని, ఇక్కడే మెడికల్ కాలేజీ పెట్టాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ అంటే అమరావతి మాత్రమే అనే విధానాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని, ఇది సరైన విధానం కాదన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్ జిందాల్

117 కిలోల గంజాయి పట్టివేత

- ఒడిశా నుంచి కేరళకు తరలింపు
- ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - విజయనగరం కోట,కావలి

అక్రమ రవాణా చేస్తున్న 117 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్‌పి వకుల్ జిందాల్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆయన వివరాల మేరకు.. ఎస్.కోట సిఐ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గురువారం బొడ్డవర చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఒడిశా రాష్ట్రం నుండి ఇద్దరు వ్యక్తులు బొలెరో వాహనంలో గంజాయిని తరలిస్తూ పట్టుబడ్డారు. వీరిని విచారించగా, కేరళ రాష్ట్రానికి చెందిన రామ్ అనే వ్యక్తి ఆదేశాలతో అరకు వచ్చి, అక్కడ వేరే వ్యక్తుల సహకారంతో ఒడిశా వెళ్లి గంజాయిని కొనుగోలు చేసి, వాహనం వెనుక భాగంలో ఒక అరగా మార్పు చేసి, దానిలో గంజాయిని డంప్ చేసి, కేరళకు తరలిస్తున్నట్లు వెల్లడించారు. నిందితులిద్దరూ కేరళ రాష్ట్రం త్రిశ్సూర్ జిల్లా చెర్పుకు చెందిన పడిక్కవిట్టి అన్సర్, ఫిరోస్‌గా గుర్తించారు. వీరిని అరెస్టు చేశారు. బొలెరో వాహనం, రెండు మొబైల్ ఫోన్లు, రూ.10,310 నగదు సీజ్ చేశారు. పట్టుబడిన 117.100 కిలోల గంజాయి విలువ రూ. 5.85 లక్షలు ఉంటుందని ఎస్‌పి చెప్పారు. విచారణలో ఈ కేసుతో కేరళ రాష్ట్రానికి చెందిన రామ్తో సహ మరో ఇద్దరికి సంబంధం ఉన్నట్లుగా గుర్తించామని, వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని ఎస్‌పి తెలిపారు.

ఏడుగురు గంజాయి అమ్మకందారులు అరెస్టు

నెల్లూరులో ఏడుగురు గంజాయి అమ్మకందారులను అరెస్టు చేశారు. కావలి డిఎస్‌పి తెలిపిన వివరాల మేరకు..కావలి ఎస్‌విఎస్‌యూ పిజి కాలేజీ వద్ద గంజాయి అమ్ముతున్న ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2.5కిలోల గంజాయి, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురు నిందితులు రాజమండ్రిలోని దారవాడ గ్రామంలో ఓ వ్యక్తి నుంచి గంజాయిని కొనుగోలు చేసి కావలిలో అమ్ముతున్నట్లు ఎస్‌పి తెలిపారు. నిందితుల్లో నలుగురు కావలికి చెందినవారు, ముగ్గురు ప్రకాశం జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. వీరందరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు ఎస్‌పి తెలిపారు.

మాజీ ఎంపి నందిగం సురేష్‌కు మధ్యంతర బెయిల్ నిరాకరణ

- జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ ఎంపి నందిగం సురేష్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. వెలగపూడిలో మరియమ్మ హత్య కేసులో బెయిల్‌ను హైకోర్టు నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ నందిగం సురేష్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా చార్జిషీట్ దాఖలు చేయనందున ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో తనపై నమోదైన కేసుల వివరాలను పిటిషన్‌లో చెప్పకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఎఫ్ఐఆర్ నమోదైన వెంటనే కేసు విచారణ ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించింది. అప్పుడు ఉన్న మీ ప్రభుత్వమే విచారణ జరిపి ఉంటే, నిర్దోషిత్వం బయటపడేది కదా? అని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. గత ఐదేళ్లలో ఎస్‌సి, ఎస్‌టి కేసులపై ఎప్పటికప్పుడు సమీక్షించాల్సి ఉన్నా, అలాంటి ప్రక్రియ ఏదీ చేపట్టలేదని కోర్టు దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా తీసుకెళ్లారు. నందిగం సురేష్ నేర చరిత్ర, మరియమ్మ హత్య కేసుకు సంబంధించి అనేక వివరాలను కోర్టు ముందుంచారు. దీంతో జోక్యం చేసుకున్న జస్టిస్ దీపాంకర్ దత్తా ప్రస్తుతం తాము కేసు మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని స్పష్టం చేశారు. కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు అందించేందుకు తమకు కొంత సమయం ఇవ్వాలని నందిగం సురేష్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కోరారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం తదుపరి విచారణ జనవరి 7కు వాయిదా వేసింది.

దలాల్ స్ట్రీట్‌పై ఐదో రోజూ బేర్ పంజా

- సెన్సెక్స్ మరో 1,176 పాయింట్లు ఫట్
- రూ.10. లక్షల కోట్లు ఆవిరి
- బోరుమన్న మదుపర్లు
- ఏడాది కనిష్టానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు



ముంబయి : దలాల్ స్ట్రీట్‌లో వరుసగా ఐదో రోజూ బేర్ దెబ్బ కొనసాగింది. అమెరికా ఫెడ్ విధానానికి తోడు దేశీయంగా ఎలాంటి ఆర్థిక సానుకూల సంకేతాలు రాకపోవడంతో ఇంతక్రితం రోజూ భారీ నష్టాలను చవి చూసిన మార్కెట్లు.. వారాంత సెషన్‌లోనూ సెన్సెక్స్ 1200 పాయింట్ల మేర కుప్పకూలి.. 79వేల దిగువకు జారింది. ఫైనాన్సీయల్, ఐటి స్టాక్స్‌ల్లో భారీ ఒత్తిడి చోటు చేసుకోవడంతో అమ్మకాల పరంపర కొనసాగింది. దీంతో శుక్రవారం బిఎస్ఇ సెన్సెక్స్ 1,176 పాయింట్లు లేదా 1.49 శాతం క్షీణించి 78,042 పాయింట్లకు పడిపోయింది. ఉదయం సెన్సెక్స్ 79,335 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత తర్వాత భారీ నష్టాల్లోకి జారుకుని 77,875 కనిష్టాన్ని తాకింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ-50 సూచీ 364 పాయింట్లు లేదా 1.52 శాతం నష్టంతో 23,587కు పరిమితమయ్యింది. ఒక్క పూటలోనే రూ.10.15 లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరయ్యింది. దీంతో బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.440.99 లక్షల కోట్లకు పడిపోయింది. ముఖ్యంగా రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంక్, టిసిఎస్, ఎల్అండ్‌టి షేర్లు తీవ్ర ఒత్తిడిని చవి చూశాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ 1.7 శాతం నష్టంతో రూ.1,210కి పడిపోయి.. 52 వారాల కనిష్ట స్థాయి వద్ద నమోదయ్యింది. సెన్సెక్స్ 30 సూచీలో నెస్లే ఇండియా, టైటాన్ షేర్లు మినహా మిగిలిన అన్నీ స్టాక్స్ ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్‌బ్యాంక్, టాటా మోటార్స్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.


వారంలో 4,000 పాయింట్లు ఫట్

కేవలం ఐదు సెషన్లలోనే బిఎస్ఇ సెన్సెక్స్ 4వేల పాయింట్ల పైగా పతనమయ్యింది. సెన్సెక్స్, నిఫ్టీలు 5 శాతం మేర క్షీణించి మదుపర్లకు భారీ నష్టాలను చవి చూసేలా చేశాయి. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఐదు సెషన్లలో కలిపి సెన్సెక్స్ 4,092 పాయింట్లు పతనమైంది. ఒక్క వారంలోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ కంపెనీ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.85,525 కోట్లు తుడుకుచుకు పెట్టుకుపోయింది.


ప్రధాన ప్రతికూలాంశాలు..

దలాల్ స్ట్రీట్ పతనానికి ఐదారు ప్రధాన కారణాలున్నాయి. వచ్చే ఏడాది వడ్డీ రేట్లలో మూడు, నాలుగు సార్లు కోతలు ఉండొచ్చని మార్కెట్ వర్గాలు ఆశించగా.. రెండుసార్లు మాత్రమే రేట్ల కోత ఉంటుందని అమెరికా ఫెడ్ సంకేతాలు ఇవ్వడం ప్రపంచ మార్కెట్లలో ప్రతికూలతను పెంచాయి. ఈ ప్రభావం వరుసగా రెండో రోజూ భారత మార్కెట్లపై పడింది. అమెరికాలో డాలర్ విలువ, బాండ్ల రాబడులు పెరగడంతో భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగిస్తున్నారు. గడిచిన 4 సెషన్ల లోనే రూ.12వేల కోట్ల విలువైన ఎఫ్ఐఐలు తరలిపోయాయి. భారత జిడిపి లోనూ బలహీనతలు మదుపర్లను ఆందోళనకు గురి చేస్తున్నాయి. స్థూల, సూక్ష్మ ఆర్థికాంశాలు మార్కెట్ల పతనానికి కారణం. డాలర్‌తో రూపాయి మారకం విలువ చరిత్రలో ఎప్పుడే లేని విధంగా ఆల్‌టైం కనిష్టానికి పడిపోవడం, వాణిజ్య లోటు పెరగడం, వినిమయంలో స్తబ్దత తదితర కారణాలు మదుపర్లను ఆందోళనకు గురి చేస్తున్నాయి. బ్యాంకింగ్, ఐటి, ఫైనాన్షియల్ వంటి కీలక రంగాల స్టాక్స్‌లో ఒత్తిడి మార్కెట్లను మరింత ప్రతికూలతలోకి దించాయి. వరుస నష్టాలతో రిటైల్ మదుపర్లు బోరుమంటున్నారు.

వెలువడినవి



ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్న
విద్వేష రాజకీయాలు
సమకాలీన సామాజికం, రాజకీయ విశ్లేషణ
రూ. 200/-



రైతును ముంచుతున్న పాలకుల విధానాలు
రూ. 100/-



అసమానతలు ఆర్థిక విధానాలు
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణ
రూ. 175/-



కులం - వర్తమానం
రూ. 25/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్సురోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, ఏలూరు, విజయవాడ, గుంటూరు,ఒంగోలు, నెల్లూరు, కర్నూలు
visit: www.psbh.in

సంపాదకీయం

రూపాయి మహా పతనం

అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ పతనమౌతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ ఒక శాతం క్షీణించింది. ఇదే ఒక రికార్డు కాగా, గురువారం ఈ పతనం మరింత దిగ్భ్రాంతికర స్థాయికి చేరింది. రూపాయి విలువ 85.08కి పడిపోయింది. ఇది ఆ ముందు రోజుతో పోలిస్తే 14 పైసల తగ్గుదల. అంటే ఒక్క డాలర్‌కు బదులుగా 85 రూపాయల ఎనిమిది పైసలు చెల్లించాల్సి వస్తుందన్నమాట! రూపాయి విలువ ఈ స్థాయిలో పతనం కావడం గతంలో ఎన్నడూ లేదు. అందుకే ఈ పరిణామం ఆర్థిక నిపుణుల్లో కలకలం రేపింది. రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా హడావిడిగా దిద్దుబాటు చర్యలు చేపట్టింది. దీర్ఘకాలంలో ఈ చర్యలు ఏమాత్రం సుస్థిర ఫలితాలను సాధిస్తాయో వేచి చూడాల్సిందే! రూపాయి పతనం కొంత కాలంగా కొనసాగుతూనే ఉండటమే ఈ సందేహాలకు కారణం. సెప్టెంబర్ నెల నుండి ఈ పతనం స్పష్టంగానే కనిపిస్తోంది. సెప్టెంబర్ 12న డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.83.98కి పడిపోయింది. అప్పట్లో అదో రికార్డు. ఆ స్థాయికి రూపాయి విలువ పడిపోవడం అదే మొదటిసారి కావడంతో కలకలం రేగింది. మార్కెట్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్థిక నిపుణులు రకరకాల విశ్లేషణలు చేశారు. అయితే, ప్రజలను చీల్చి ఎన్నికల పబ్బాలను గడుపుకునే పనిలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి అప్పట్లో ఈ విషయమే పట్టలేదు. ఫలితంగా పతనంలో రూపాయి కొత్త రికార్డులు సృష్టించడం ప్రారంభమైంది.

నిజానికి ఈ ఏడాది ఆగస్టు నెలలోనే ఈ దిశలో సంకేతాలు కనిపించాయి. 'నిశితంగా గమనిస్తున్నాం. 2025 సంవత్సరం వరకు పతనం 84 రూపాయల మార్కుకు చేరకుండా చూస్తాం.' అని ఆర్‌బిఐ వర్గాలు అప్పట్లో మీడియా ప్రతినిధులకు చెప్పినట్లు వార్తలు వచ్చాయి. కాని జరిగింది వేరు. చూస్తుండగానే అక్టోబర్‌లో 84 రూపాయలకు పడిపోయింది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ రెండవ సారి ఎన్నికైనప్పటి నుండి రూపాయి పతనం మరింత వేగంగా కొనసాగింది. అమెరికా అధ్యక్ష ఫలితాలు వెలువడిన నవంబర్ ఆరున డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ 84.23గా ఉంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న వివిధ ఇతర పరిణామాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, చమురు ధరలు పెరుగుతాయన్న అంచనాలు కూడా రూపాయి విలువ పతనానికి కారణాలుగా చెబుతున్నారు. మొత్తం మీద రూపాయి వేగంగా పతనం చెందడంతో ఇప్పుడు ఒక డాలర్ విలువ 85 రూపాయలకు పైగా చేరింది. దీంతో రిజర్వ్ బ్యాంకు వద్ద ఉన్న విదేశీ నిల్వలు వేగంగా కరిగిపోవడం ప్రారంభమైంది. స్టాక్ మార్కెట్‌లోని విదేశీ పెట్టుబడులకు రెక్కలు వస్తున్నాయి. తమ పెట్టుబడుల విలువలు తగ్గిపోతుండటంతో విదేశీ మదుపర్లకు భారత మార్కెట్ ఆశాజనకంగా కనిపించడం లేదు. ఒక్క నవంబర్ నెలలోనే 38 బిలియన్ డాలర్లను విదేశీ పోర్టు ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐలు) ఉపసంహరించుకున్నారు. ఈ ఉపసంహరణ కొనసాగుతూనే ఉంది. దేశీయ మార్కెట్‌పైనా ఇది తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది. కొంతకాలంగా సెన్సెక్స్ నేల చూపులు చూస్తుండటమే దీనికి నిదర్శనం.

నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా ఎన్నిక కావడానికి దోహదం చేసిన అనేక కారణాల్లో రూపాయి పతనం కూడా ఒకటి. 2014వ సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 62.33గా ఉండింది. మోడీ అండ్ కో దీనినే దేశ ప్రజల ముందు భూతద్దంలో చూపారు. తాము అధికారంలోకి వస్తే రూపాయిని చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బలోపేతం చేస్తామని, రూపాయి కోసం విదేశాలు క్యూలు కట్టే విధంగా చేస్తామని ప్రచారం చేశారు. కానీ, జరిగింది వేరు. దాదాపుగా ప్రతి ఏడాది రూపాయిది పతనోన్ముఖమే! బలహీనమైన రూపాయి కారణంగా దిగుమతులు మరింత ఖరీదుగా మారుతున్నాయి. ఆ స్థాయిలో ఎగుమతులు లేకపోవడంతో లోటు భారీగా పెరుగుతోంది. దీనికితోడు ఉపాధి అవకాశాలు కుదించుకుపోవడం, తలసరి ఆదాయం పెరగకపోవడం, నిత్యావసర వస్తువుల ధరలు పైపైకే పోతుండటం, జీవన ప్రమాణాలు పడిపోవడం వంటి మోడీ ప్రభుత్వ విధానాల ఫలితాలు కూడా దేశీయ ఆర్థిక రంగాన్ని మరింత సంక్షోభం వైపు నెడుతున్నాయి. ఈ విధానాలను ప్రతిఘటించి, ప్రత్యామ్నాయం వైపు మళ్లడమే అన్ని సమస్యలకు పరిష్కారం.

మహనీయుల మాట



భిన్నాభిప్రాయాలు లేకుండా సజీవమైన, శక్తివంతమైన ఉద్యమం వుండదని నా విశ్వాసం. సర్వ సంపూర్ణమైన ఏకాభిప్రాయం శ్మశానంలో మాత్రమే సాధ్యమౌతుంది.


- స్టాలిన్

జమిలి ఎన్నికలు: రాజ్యాంగానికి చేటు

వ్యాఖ్య

రాజ్యాంగ రూపకల్పన 75వ వార్షికోత్సవ సందర్భంగా దాన్ని రక్షించే విషయమై బిజెపి నేతలు ఉపన్యాసాలు దట్టించిన రెండు రోజుల లోపే మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని దాంట్లోని సమాఖ్య వ్యవస్థనూ దెబ్బ తీసేందుకు ఒక రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశ పెట్టింది. ఇందుకోసం రెండు బిల్లులు సభలో ప్రవేశ పెట్టారు. ఒకటి రాజ్యాంగం 129వ సవరణ బిల్లు, మరొకటి కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లు. లోక్‌సభకూ అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభలకు జమిలిగా ఎన్నికలు జరిపించాలని ఈ బిల్లులు ప్రతిపాదిస్తున్నాయి.

రాజ్యాంగ సవరణ బిల్లు మూడు అధికరణాలను సవరించి ఒక కొత్త నిబంధనను రాజ్యాంగంలో ప్రవేశ పెడుతుంది. లోక్‌సభకూ అన్ని రాష్ట్రాల శాసనసభలకు జమిలిగా ఎన్నికలు జరిపించేందుకై మార్గం సుగమం చేయడమే వీటి ఉద్దేశం. ఇందుకోసం రాజ్యాంగం లోక్‌సభకూ రాష్ట్రాల శాసనసభలకు ఇచ్చిన అయిదు సంవత్సరాల కాలవ్యవధిని తీసివేయడం జరుగుతుంది.



> ఈ విధంగా రాష్ట్ర శాసనసభ కాల వ్యవధిని ముక్కలు చేయడం సమాఖ్య విధానంపైనా ఎన్నికైన సభ్యుల హక్కులపైన తీవ్ర ప్రభావం చూపిస్తుంది. శాసనసభల అయిదేళ్ల పదవీ కాలం అనే ప్రాథమిక హక్కునే ఛిద్రం చేయడంతో రాష్ట్రాల సమాఖ్యలో ప్రతిబింబించే సమాఖ్య (ఫెడరల్) చట్రం బలహీనమై పోతుంది. అంతేగాక కేంద్రంలోని ప్రభుత్వం, పాలించే పార్టీ కుయుక్తులకు తలుపులు తీసినట్టవుతుంది. ఉదాహరణకు ఒక రాష్ట్ర ప్రభుత్వ పతనం వల్ల ఆ శాసనసభ నాలుగేళ్ల పదవీ కాలం తర్వాత రద్దయిపోతే మిగిలిన ఒక్క ఏడాది కోసమే శాసనసభ ఎన్నిక జరపడం అర్థరహితమవుతుంది. దీనివల్ల ప్రభుత్వం పడిపోకుండా బేరసారాలు జరపడం, లేదంటే రాష్ట్రపతి పాలన విధింపును ఆహ్వానించడమే అవుతుంది. ఫెడరలిజం అంటే అంతరార్థం వైవిధ్య భరితమైన భిన్నత్వంతో కూడిన భాషా సాంస్కృతిక పరిస్థితులనూ రాజకీయ బహుళత్వాన్ని గుర్తించడమే. లోక్‌సభ ఎన్నికలతో అన్ని రాష్ట్రాల శాసనసభల ఎన్నికలనూ బ్రహ్మముడి వేయడమంటే ఒకే కేంద్రీకృత వ్యవస్థలో వాటన్నిటిని నిర్బంధంగా బిగించడమే అవుతుంది.

కీలకమైన తప్పులు

మొదటి విషయం అన్ని రాష్ట్రాల శాసనసభలకు అయిదేళ్ల కాల పరిమితి ముగియగానే రాష్ట్రపతి ప్రకటించిన తేదీ ప్రకారం లోక్‌సభతో పాటు ఏక కాలంలో ఎన్నికలు జరిగేవిధంగా ఒకే సమయానికి తీసుకురావాలంటే అన్నీ ఏక కాలంలో ఎన్నికలు జరిగేవిధంగా కాల వ్యవధినీ లోక్‌సభ అయిదేళ్ల గడువుతోపాటే ముగించాలి. అందుకోసం కొన్ని శాసనసభల అయిదేళ్ల కాల వ్యవధి ఏక కాలంలో ఎన్నికలు జరిగేవిధంగా ముందుగానే ముగిసేలా కుదించేయాలి. అయిదేళ్ల పదవీ కాలానికి ఎన్నికైన రాష్ట్రాల శాసనసభలపై ఇది మొదటి వేటు.

మరో విషయం-లోక్‌సభకూ లేదా రాష్ట్రాల శాసనసభలకు ఇస్తున్న రాజ్యాంగం అయిదేళ్ల పదవీ కాలానికి ఇకపై గ్యారంటీ ఏమీ వుండదు. లోక్‌సభ అయిదేళ్ల పదవీ కాలానికి ముందే రద్దయిపోయేట్టయితే తదుపరి లోక్‌సభ మిగిలిన పరిశేష పదవీ కాలానికి మాత్రమే ఎన్నిక జరుగుతుందని ఒక సవరణ చెబుతున్నది. అంటే లోక్‌సభ అయిదేళ్ల పదవీ కాలానికి ముందే రద్దయిపోయేట్టయితే తదుపరి లోక్‌సభ మిగిలిన రెండేళ్ల పదవీ కాలం మాత్రమే ఉనికిలో వుంటుంది. రాష్ట్రాల శాసనసభల విషయంలోనూ ఇదే విధమైన సవరణ తీసుకొచ్చారు. ఒక రాష్ట్ర శాసనసభ మధ్యలోనే రద్దయిపోతే అప్పుడు మిగిలిన పరిశేష పదవీ కాలానికి మాత్రమే ఎన్నిక జరుగుతుంది. ఉదాహరణకు ఒక రాష్ట్ర శాసనసభ మూడేళ్లకే రద్దయిపోతే అప్పుడు మిగిలిన పదవీ కాలానికి అంటే రెండేళ్లకు మాత్రమే ఎన్నిక జరుగుతుంది. అందువల్ల ఎన్నికైన పార్లమెంటు లేదా శాసనసభ్యుడికి పూర్తి అయిదేళ్ల పదవీ కాలం వుండదు. ఇది రాజ్యాంగం నిర్దేశించిన పార్లమెంటరీ ప్రజాస్వామ్య మౌలిక నిర్మాణానికే వ్యతిరేకం.

సమాఖ్యతత్వానికి చేటు

ఈ విధంగా రాష్ట్ర శాసనసభ కాల వ్యవధిని ముక్కలు చేయడం సమాఖ్య విధానంపైనా ఎన్నికైన సభ్యుల హక్కులపైన తీవ్ర ప్రభావం చూపిస్తుంది. శాసనసభల అయిదేళ్ల పదవీ కాలం అనే ప్రాథమిక హక్కునే ఛిద్రం చేయడంతో రాష్ట్రాల సమాఖ్యలో ప్రతిబింబించే సమాఖ్య (ఫెడరల్) చట్రం బలహీనమై పోతుంది. అంతేగాక కేంద్రంలోని ప్రభుత్వం, పాలించే పార్టీ కుయుక్తులకు తలుపులు తీసినట్టవుతుంది. ఉదాహరణకు ఒక రాష్ట్ర ప్రభుత్వ పతనం వల్ల ఆ శాసనసభ నాలుగేళ్ల పదవీ కాలం తర్వాత రద్దయిపోతే మిగిలిన ఒక్క ఏడాది కోసమే శాసనసభ ఎన్నిక జరపడం అర్థరహితమవుతుంది. దీనివల్ల ప్రభుత్వం పడిపోకుండా బేరసారాలు జరపడం, లేదంటే రాష్ట్రపతి పాలన విధింపును ఆహ్వానించడమే అవుతుంది. ఫెడరలిజం అంటే అంతరార్థం వైవిధ్య భరితమైన భిన్నత్వంతో కూడిన భాషా సాంస్కృతిక పరిస్థితులనూ రాజకీయ బహుళత్వాన్ని గుర్తించడమే. లోక్‌సభ ఎన్నికలతో అన్ని రాష్ట్రాల శాసనసభల ఎన్నికలనూ బ్రహ్మముడి వేయడమంటే ఒకే కేంద్రీకృత వ్యవస్థలో వాటన్నిటిని నిర్బంధంగా బిగించడమే అవుతుంది.

నిజంగా ఖర్చు తగ్గేనా?

వేర్వేరు సమయాల్లో వచ్చే రకరకాల ఎన్నికల వల్ల వృథా అవుతున్న ఖర్చును తగ్గిస్తుందనేది ఒకే దేశం ఒకే ఎన్నిక

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ప్రతిపాదకులు ముందుకు తెస్తున్న ఒక ప్రధానమైన వాదన. అయితే ఇప్పుడు ప్రతిపాదిస్తున్నట్టుగా లోక్‌సభ ఎన్నికలతో అన్ని రాష్ట్రాల శాసనసభల ఎన్నికలనూ కలగలిపే సవరణ వల్ల స్వల్ప వ్యవధిలోనే అనవసరంగా ఎన్నికలు జరపాల్సిన పరిస్థితి ఎదురవుతుంది.

ఇప్పుడు ప్రతిపాదిస్తున్న రాజ్యాంగ సవరణ ప్రకారం ఒక రాష్ట్ర శాసనసభ అయిదేళ్ల కాలానికి ఎన్నికవుతుంది. ఆ ప్రభుత్వం పడిపోతే మిగిలిన పదవీ కాలానికి ఎన్నిక జరుగుతుంది. ఫలితమేమంటే అయిదేళ్లలో మిగిలిన కాలం గడచిపోగానే మరో ఎన్నిక వస్తుంది. అంటే అయిదేళ్ల కాలంలో మూడు ఎన్నికలు జరపాల్సి వుంటుంది. ఇదే గనక లోక్‌సభ స్థాయిలో జరిగేట్టయితే దేశ వ్యాపితంగా అయిదేళ్ల కాలంలో మూడు సార్లు ఎన్నికలు జరపాల్సి వుంటుంది. ఇలాంటి అర్థరహితమైన పరిస్థితి ఎన్నికల ఖర్చును అనేక రెట్లు పెరగడానికే దారితీస్తుంది.

ఇ.సి కి ఏకపక్ష అధికారం

ఎన్నికల కమిషన్ గనక ఏదైనా రాష్ట్రంలో ఎన్నికలు ఆలస్యంగా జరపాలని భావిస్తే అందుకు అధికారమిచ్చే మరో నిబంధన కూడా ప్రవేశపెట్టిన సవరణలో వుంది. ఎన్నికల కమిషన్ సిఫార్సును రాష్ట్రపతి అమలు చేయాల్సి వుంటుంది. సమాఖ్య విధానంలో వుండే ఒక ప్రాథమిక హక్కునే వమ్ముచేయడానికి ఈ నిబంధనను దుర్వినియోగం చేస్తే సమాఖ్య విధానంలో ప్రాథమిక హక్కునే వమ్ము చేసే ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది.

బిజెపి పాలకుల కుహనా జాతీయ హిందుత్వ భావజాలమే ఈ ఒకే దేశం ఒకే ఎన్నిక విధానానికి ప్రేరణగా వుంది. నిరంకుశ కేంద్రీకృత రాజ్యం కోసం అర్రులు చాస్తున్న భావజాలమిది. సమాఖ్య వ్యవస్థకూ వైవిధ్యానికీ, బహుళత్వానికి బద్ధ విరుద్ధమైన భావజాలమిది.

ఈ వ్యూహాన్ని ఎండగట్టాలి

అధికతర కేంద్రీకృత రాజ్యాన్ని రుద్దడంలో భాగంగానే మోడీ ప్రభుత్వం ఈ బిల్లులను ముందుకు తెచ్చింది. 18వ లోక్‌సభ ఎన్నికల తర్వాత బిజెపి, ఎన్‌డిఎ కూటమికి లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజార్టి లేకుండా పోయింది. రాజ్యసభలోనే అదే పరిస్థితి. రాజ్యాంగ సవరణలు చేయాలంటే ఉభయ సభల్లోనూ హాజరై ఓటేసినన సభ్యుల్లో మూడింట రెండు వంతుల మెజార్టి వుంటేనే ఆమోదం పొందగలుగు తుంది. అంతేగాక సభలో వున్న సభ్యుల్లో సగం మంది సవరణకు అనుకూలంగా ఓటేయాలి. ఆ విధమైన మెజార్టి లేకుండానే బిల్లులను సభలో ప్రవేశపెట్టి, సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించారు. ఈ అంశాన్ని పార్లమెంటులో ఏదో విధంగా చర్చలో పెట్టి రాజకీయ ప్రచారం చేసుకోవడం, భవిష్యత్తులో ఎప్పుడైనా అనుకూలమైన సమయం కలిసి వస్తుందేమో వేచి చూడటం లక్ష్యంగానే ఇది జరిగింది.

ప్రజాస్వామ్యానికి, సమాఖ్యతత్వానికి వ్యతిరేకమైన ఈ సవరణ బిల్లుల స్వభావాన్ని గురించి విస్తృతంగా ప్రచారం చేయడం, ప్రజలలో ఎండగట్టడం అత్యావశ్యకం.

(డిసెంబర్ 18 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

కవిత

ఉలిక్కిపడుతున్నావ్

రాజ్యాంగంపై లోక్‌సభ
రాజ్యసభలో చర్చ...
చర్చలో భాగంగా సభ్యులు
అంబేద్కర్ పేరును ఉచ్చరిస్తుంటే....
నిండుసభలో ఎందుకు
ఉలిక్కిపడుతున్నావ్!

పార్లమెంట్ భవనంలో
అతడు నిలువెత్తు
రాజ్యాంగమై నినదించిన
చెదిరిపోని శబ్దం కదా...
ఆ పేరు పలుకుతుంటే
వణుకుతున్నావెందుకు?

ఒక సభ్యుడుగా
మీరు పార్లమెంట్లో
అడుగుపెట్టారంటే
అతడు ప్రసాదించిన
రాజ్యాంగం చలవే కదా
మరెందుకు గాబరా పడుతున్నావ్!

అతడి పేరు పలుకుతుంటే
నీ కాళ్ల కింద భూమి
ఏమన్నా కదిలిందా...
లేక నీ గుండెల్లో ఏమైనా
దడ పుట్టిందా....
ఎందుకలా పరేషాన్ అవుతున్నావ్?

పార్లమెంట్లో సభ్యులు
అతడి పేరును పదే పదే
పలకడమేమిటి...
ప్రపంచమే బృహత్ గ్రంథంలా
నిత్యం పఠిస్తుంటే..
ఆ శబ్దాన్ని అడ్డుకోలేవు
అంతటా ధ్వనిస్తున్న శబ్దాన్ని
ఎక్కడని తమరాపగలరు?

ఆ పేరిప్పుడు ఒక చరిత్ర
ధ్వంసం కాని శాసనం!
ప్రజాస్వామ్యం
ఒక పుస్తకమైతే
ముఖచిత్రం అతడే కదా!

- పొనుగుమట్ల అశోక్ కుమార్,
యానాం.

చండీగఢ్ విద్యుత్ కార్మికుల సమరశీల పోరాటం

విశ్లేషణ

సుదీప్ దత్తా

కేంద్రంలో మూడవసారి ఏర్పడిన మోడీ ప్రభుత్వం గతంలో కన్నా మరింత దూకుడుగా ప్రజా వ్యతిరేక, వినాశకర విధానాలను అవలంబిస్తున్నది. విద్యుత్ రంగంపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడి ఇందుకు ప్రబల తార్కాణం. నేను ఈ వ్యాసం రాయడానికి ఉపక్రమించిన నాటికి చండీగఢ్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో డిస్కంలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు మొదలయ్యాయి. దాదాపు అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్లు నెలకొల్పడం ద్వారా పెరటి దోవన ప్రైవేటీకరించే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. పవర్ గ్రిడ్ సబ్‌స్టేషన్లను గంపగుత్తగా ఔట్‌సోర్స్ చెయ్యమని ఆదేశాలు జారీ అయ్యాయి. పునరుత్పత్తి ఇంధన సరఫరా కాంట్రాక్టులు చేజిక్కించుకుని, అధిక ధరలకు విద్యుత్ అమ్ముజూపుతున్న అదానీపై లంచాలు ఇచ్చి మరీ ఈ కాంట్రాక్టులు దక్కించుకున్నాడన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయన్నది తెలిసిందే. అయినప్పటికీ స్మార్ట్‌మీటర్ల అమలు సహా అన్ని కాంట్రాక్టులూ అదానీకే కట్టబెట్టారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యుత్ రంగ కార్మికులు వీరోచితమైన పోరాటం చేస్తున్నారు. చండీగఢ్ విద్యుత్ కార్మికులు, ఉత్తరప్రదేశ్ విద్యుత్ రంగ కార్మికులు ఈ పోరాటంలో అగ్రభాగాన ఉన్నారు. 'ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' ఈ పోరాటాలను బలపరుస్తున్నది. దేశవ్యాప్త సంఘీభావ ప్రదర్శనలకు పిలుపు నిచ్చింది.

చండీగఢ్ విద్యుత్ రంగం 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో వరుసగా 365, 225, 261 కోట్ల రూపాయల లాభాలు సంపాదించిన ప్రభుత్వ రంగ సంస్థగా గుర్తింపు పొందింది. విద్యుత్ లైన్ సరఫరా నష్టాలు జాతీయ స్థాయిలో 15 శాతంపై మాటే కానీ చండీగఢ్ విద్యుత్ రంగం ఈ నష్టాన్ని 10 శాతం లోపుగా ఉండేలా సాధించింది. ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యుత్ సంస్థని కార్పొరేషన్ స్థాయికి కుదించేందుకు చేసిన ప్రయత్నాలను కార్మికవర్గం కొన్ని దశాబ్దాలుగా నిలువరించింది. 2003 విద్యుత్ చట్టానికి బలవంతంగా మార్పులు చెయ్యడానికి ప్రయత్నించినపుడు కూడా చండీగఢ్ విద్యుత్ రంగ కార్మికులు సమరశీలంగా పోరాడారు. ఆ వారసత్వాన్నే నేటికీ కొనసాగిస్తున్నారు. భాక్రా-బియాస్ మేనేజ్‌మెంట్ బోర్డు నుంచి దీర్ఘకాలం పాటు తక్కువ ధరకు జలవిద్యుత్‌ను కేటాయించడం, అలాగే కేంద్ర ఆధీనంలో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నుంచి చండీగఢ్ వాటాగా కేటాయించే విద్యుత్‌ల మూలంగా ఈ కేంద్ర పాలిత ప్రాంతంలో యూనిట్ విద్యుత్ ధర రూ.4.50 పైసలుగా ఉన్నది. దేశం మొత్తంగా చూస్తే ఇదే అత్యంత కనిష్ట ధర.

అన్ని విధాలా అత్యుత్తమ సామర్థ్యం కలిగిన చండీగఢ్ విద్యుత్ సంస్థను కారు చౌకగా రూ.174.63 కోట్లకు వేలం పాట పెట్టారు. సంస్థ భూములను, ఆస్తులను నెలకు ఒక్క రూపాయి అద్దెగా చెల్లించి వాడుకోవడానికి అనుమతి ఇస్తున్నారు. స్థిరాస్తుల రిజిస్టరులో నమోదయి లేవన్న కుంటిసాకుతో ఇతర ఆస్తుల విలువను ఒక్క రూపాయిగా లెక్కకట్టారు. అందుకే కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ (కాగ్) ద్వారా సంస్థ స్థిర, చరాస్తుల విలువను మదింపు చెయ్యాలని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అండ్ ఇంజనీర్స్ సంఘాలు సంయుక్తంగా డిమాండ్ చేస్తున్నాయి. అలాగే టెండర్ ధరను నిర్ణయించడానికి ప్రాతిపదికగా తీసుకున్న ఆర్థిక సమాచారం మొత్తాన్ని మదింపు చెయ్యాలని కోరాయి. కానీ కేంద్రపాలిత ప్రాంత అధికార యంత్రాంగం ఈ డిమాండ్లను పరిశీలించకుండా హడావుడిగా ఎమినెంట్ ఎలక్ట్రిసిటీ లిమిటెడ్ (ఇ.ఇ.డి.యల్) అనే ప్రైవేటు కంపెనీకి ఆసక్తి వ్యక్తీకరణ పత్రాలు (లెటర్ ఆఫ్ ఇంటెంట్-ఎల్.ఒ.ఐ) జారీ చేసింది. విచిత్రం ఏమిటంటే ఈ కంపెనీకి విద్యుత్ పంపిణీలో గతానుభవమే లేదు. ఈ విషయమై జోక్యం చేసుకోవాలని కేంద్ర విద్యుత్ సంస్థకు, కేంద్ర విద్యుత్ నియంత్రణా కమిషన్‌కు ఎన్ని విజ్ఞప్తులు చేసినా పెడచెవిన పెట్టాయి. విద్యుత్ చట్టం 2003 ననుసరించి ఈ రెండు సంస్థలూ ఫిర్యాదులను గానీ, విజ్ఞప్తులను గానీ పరిశీలించి తగు నిర్ణయం చెయ్యాలి. కానీ పై రెండు సంస్థలూ వాటి బాధ్యత నుంచి తప్పుకున్నాయి. తద్వారా ప్రైవేటు సంస్థలు గరిష్ట లాభాలు ఆర్జించడానికి వినియోగదారుల మీద భారాలు వేసేందుకు వెసులుబాటు కల్పించాయి.

కాంట్రాక్టు దక్కించుకున్న ఇ.ఇ.డి.యల్ కంపెనీ కలకత్తా విద్యుత్ సరఫరా కార్పొరేషన్ (సి.ఇ.యస్.సి)కి అనుబంధ సంస్థగా నమోదయి ఉన్నది. ఈ సి.ఇ.యస్.సి కంపెనీ

ప్రైవేటీకరణకు గట్టి ప్రతిఘటన



> కాంట్రాక్టు దక్కించుకున్న ఇ.ఇ.డి.యల్ కంపెనీ కలకత్తా విద్యుత్ సరఫరా కార్పొరేషన్ (సి.ఇ.యస్.సి)కి అనుబంధ సంస్థగా నమోదయి ఉన్నది. ఈ సి.ఇ.యస్.సి కంపెనీ దేశంలోనే అత్యధిక విద్యుత్ చార్జీలు వసూలు చేస్తున్నది. ఈ కంపెనీ ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బిజెపికి కోట్లాది రూపాయలు విరాళంగా ఇచ్చింది. ఇందుకు ప్రతిగా తన అనుబంధ సంస్థ ద్వారా చండీగఢ్ కాంట్రాక్టు దక్కించుకున్నదని జనం సందేహిస్తున్నారు. ఇది ప్రజలను దోచుకునే పన్నాగమని గ్రహించిన చండీగఢ్ విద్యుత్ రంగ కార్మికులు జరగనున్న నష్టాన్ని తెలియ చేసేందుకు ఇంటింటి ప్రచారం చేపట్టారు. 2024 నవంబర్ 22న ప్రభుత్వం చడీచప్పుడు లేకుండా ఇ.ఇ.డి.యల్ కంపెనీకి ఎల్.ఒ.ఐ జారీ చేసింది. దానితో కార్మికులు ఆందోళనను ఉధృతం చేశారు. ప్రభుత్వం డిసెంబరు 5 రాత్రి పూట ఆందోళన చేస్తున్న కార్మికుల మీద 'ఎస్మా' చట్టాన్ని ప్రయోగించింది.

దేశంలోనే అత్యధిక విద్యుత్ చార్జీలు వసూలు చేస్తున్నది. ఈ కంపెనీ ఎలక్టోరల్ బాండ్ల రూపంలో బిజెపికి కోట్లాది రూపాయలు విరాళంగా ఇచ్చింది. ఇందుకు ప్రతిగా తన అనుబంధ సంస్థ ద్వారా చండీగఢ్ కాంట్రాక్టు దక్కించుకున్నదని జనం సందేహిస్తున్నారు.

ఇది ప్రజలను దోచుకునే పన్నాగమని గ్రహించిన చండీగఢ్ విద్యుత్ రంగ కార్మికులు జరగనున్న నష్టాన్ని తెలియ చేసేందుకు ఇంటింటి ప్రచారం చేపట్టారు. 2024 నవంబర్ 22న ప్రభుత్వం చడీచప్పుడు లేకుండా ఇ.ఇ.డి.యల్ కంపెనీకి ఎల్.ఒ.ఐ చేసింది. దానితో కార్మికులు ఆందోళనను ఉధృతం చేశారు. ప్రభుత్వం డిసెంబరు 5 రాత్రి పూట ఆందోళన చేస్తున్న కార్మికుల మీద 'ఎస్మా' చట్టాన్ని ప్రయోగించింది.

2024 డిసెంబర్ 6న కార్మికులు విద్యుత్ కార్యాలయాల ఎదుట రోజంతా భారీ ధర్నాలు నిర్వహించి 'ఎస్మా' చట్టాన్ని ధిక్కరించారు. చండీగఢ్ కేంద్రపాలిత ప్రభుత్వం కేంద్రంలోని మోడీ ప్రభుత్వ ప్రత్యక్ష జోక్యంతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించాలని చేస్తున్న ప్రయత్నాలను కార్మికవర్గం గత నాలుగేళ్లుగా నిలవరిస్తూ వచ్చింది. 'ఆత్మనిర్భర భారతదేశం' సాధిస్తాం అని గంభీరమైన ప్రకటనలు ఇచ్చే మోడీ ప్రభుత్వం లాభాల బాటలో ఉన్న ప్రభుత్వ రంగ చండీగఢ్ విద్యుత్ సంస్థను కారుచౌకగా ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టాలని చూడడం పచ్చి మోసం, దగా.

విద్యుత్ రంగ కార్మికుల సమరశీల పోరాటానికి అన్ని ప్రభుత్వ విభాగాల నుంచి సంఘీభావం అందుతున్నది. రైతులు, పౌరులు, కార్మికులకు మద్దతుగా నిలబడుతున్నారు. కుటుంబాలు, పిల్లల సహా ఆందోళన పథంలో ఉన్న విద్యుత్ రంగ కార్మికులకు బాసటగా వచ్చి నిలుస్తున్నాయి. సమ్మెకట్టిన విద్యుత్ కార్మికుల పోరాటాన్ని నీరు కార్చడానికి అధికార యంత్రాంగం పొరుగున ఉన్న పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుశిక్షితులైన కార్మికులను ప్రత్యామ్నాయంగా పంపమని కోరింది. ఈ మూడు రాష్ట్రాలలోని విద్యుత్ కార్మిక సంఘాలు చండీగఢ్ కార్మికుల పోరాటాన్ని విచ్ఛిన్నం చెయ్యడానికి తమ రాష్ట్ర కార్మికులను బలవంతంగా పంపడానికి ప్రయత్నిస్తే తాము సమ్మెలోకి వెళతామని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాయి.

చండీగఢ్ విద్యుత్ కార్మికుల పోరాటానికి దేశవ్యాప్తంగా సంఘీభావం వెల్లివిరిసింది. 2024 డిసెంబరు 6,7 తేదీలలో వేలాది మంది కార్మికులు వీధులకు ఎక్కారు. 2024 డిసెంబరు 13న దేశవ్యాప్తంగా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేపట్టారు. 2024 డిసెంబర్ 25న చండీగఢ్, దాని పొరుగున ఉన్న రాష్ట్రాలలో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించారు. ఉత్తరప్రదేశ్‌లో ఆగ్రా, వారణాసి డిస్కంలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం కార్మికుల ఆందోళనలకు అవకాశం లేకుండా చెయ్యడానికి ముందుగానే 'ఎస్మా' చట్టాన్ని ప్రయోగించింది. అయినప్పటికీ ఈ నల్ల చట్టాన్ని ధిక్కరించి 2024 డిసెంబర్ 7న విద్యుత్ రంగ కార్మికులు, ఇంజనీర్లు నిరసనలు, ధర్నాలు నిర్వహించారు. డిసెంబరు 22న లక్నోలో భారీ ర్యాలీ నిర్వహించడానికి నిర్ణయించారు.

అలాగే తెలంగాణ ప్రభుత్వం దక్షిణ హైదరాబాద్ సర్కిల్ విద్యుత్ పంపిణీ సేవలను అదానీ గ్రూప్‌కు కట్టబెట్టడానికి చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా గత కొన్ని నెలలుగా ఉద్యోగులు, కార్మికులు ఆందోళన చేపట్టారు. ప్రైవేటీకరణ మూలంగా జరిగే నష్టాలను ప్రజలలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఉద్యోగులు కూడా సంస్థ విలువైన ఆస్తులను కారు చౌకగా ఔట్‌సోర్స్ చెయ్యాలని చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాటానికి సన్నద్ధం అయ్యారు.

ప్రైవేటు గుత్త పెట్టుబడి కారుచౌకగా ప్రభుత్వ ఆస్తులు కొల్లగొట్టాలని చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా విద్యుత్ రంగ కార్మికులు చేస్తున్న పోరాటం. 'ఎస్మా' వంటి నల్లచట్టాల ధిక్కరణ అత్యంత కీలకమైన దశకు చేరుకున్నాయి.

ప్రైవేటు పెట్టుబడిని నిలువరించడం అనివార్యమైన, అత్యవసర దశ. విద్యుత్ రంగ కార్మికులు యుద్ధంలో ఉన్నారు. ఈ యుద్ధంలో గెలవాలంటే చైతన్యవంతమైన కృషి ద్వారా ప్రజా మద్దతును విస్తృతంగా కూడగట్టుకోవాలి. పోరుబాటలో ఉన్న కార్మికులకు దేశవ్యాప్తంగా విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు, ఇంజనీర్లు అండగా నిలబడాలని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పిలుపు నిచ్చింది. అధికార మదంతో ప్రైవేటీకరించాలనే ప్రభుత్వ ప్రయత్నాలను కార్మికవర్గం తీవ్రంగా ప్రతిఘటించి తీరుతుంది.

ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను పరిరక్షించి ప్రజా ప్రయోజనాలు కాపాడడానికి ఉద్యమిస్తున్న విద్యుత్ రంగ కార్మికులకు పవర్ కార్మిక రైతు సంఘాలు, ప్రజా సంఘాలు అండగా నిలవాలని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విజ్ఞప్తి చేస్తున్నది.

★

జిఎస్‌డిపిలో అప్పు 34.7%

- ఏడేళ్లలో ఏటా 30 శాతంపైనే రుణం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర రుణం గణనీయంగా పెరిగిపోతోంది. తాజాగా రిజర్వ్‌బ్యాంకు వెల్లడించిన నివేదిక మేరకు జిఎస్‌డిపి పరిమితికి మించి రుణం ఉన్నట్లు తేలింది. ఈ నివేదిక ప్రకారం స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో రాష్ట్ర రుణం 2024-25 ఆర్థిక సంవత్సరానికి 34.7 శాతానికి చేరుకుంది. గత ఏడేళ్లలో ఈ రుణం 30 శాతానికిపైగా నమోదవుతుండడం గమనార్హం. ఆర్‌బిఐ నివేదిక మేరకు తాజాగా 5,42,557 కోట్లు రుణంగా ఉన్నట్లు తేలింది. 2007 నుంచి ఇప్పటివరకు ఉన్న రుణాల వివరాలను ఆర్‌బిఐ ప్రకటించింది. 2007లో 90,456 కోట్లుగా ఉన్న రుణం ఇప్పుడు ఆరు రెట్లుకుపైగా నమోదుకావడం గమనార్హం. 2009లో తొలిసారి లక్ష కోట్ల మార్కును దాటిన ఈ రుణం 2014లో 1.96 లక్షల కోట్లకు చేరుకోగా ఆ తరువాత స్వల్పంగా తగ్గుతూ 2016 నాటికి 1.48 లక్షల కోట్లుగా నమోదైంది. 2017లో రెండు లక్షల కోట్ల మార్కును, 2020లో మూడు లక్షల కోట్ల మార్కును, 2023లో నాలుగు లక్షల కోట్లను దాటింది. తాజా బడ్జెట్‌లో ఐదు లక్షల కోట్ల మార్కుకు చేరింది. ఆర్‌బిఐ నివేదిక ప్రకారం దేశ వ్యాప్తంగా అత్యధిక రుణాలు తీసుకున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఏడో స్థానంలో ఉంది. . తొలి స్థానంలో తమిళనాడు 9.55 లక్షల కోట్లతో ఉండగా, రెండో స్థానంలో ఉత్తరప్రదేశ్ 8.57 లక్షల కోట్లతో, మూడో స్థానంలో మహారాష్ట్ర 8.12 లక్షల కోట్లతో ఉండగా, తరువాత స్థానాల్లో వరుసగా కర్నాటక, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్ రాష్ట్రాలు ఉన్నాయి.

జిఎస్‌డిపిలో పరిమితికి మించి

ఏటా తీసుకుంటున్న రుణాల్లో రాష్ట్రం జిఎస్‌డిపి పరిమితిని దాటి తీసుకుంటున్నట్లు కనిపిస్తోంది. 2013లో అత్యధికంగా ఉన్న రుణ శాతం తరువాత మళ్లీ ఈ ఏడాదే 34.7 శాతంగా రికార్డు సృష్టించింది. రాష్ట్ర విభజన తరువాత ఇదే అత్యధిక రుణ శాతం కావడం విశేషం. జిఎస్‌డిపిలో 2015లో 23.3 శాతంగా ఉన్న రుణం 2017లో 37.2 శాతానికి పెరిగింది. ఆ తరువాత 2018లో 29.2 శాతంగా ఉంటూ తరువాత నుంచి క్రమక్రమంగా పెరుగుతూ రావడం విశేషం.



2015 నుంచి రాష్ట్ర రుణం, జిఎస్‌డిపిలో శాతం వివరాలు

ఏడాది	రుణం (కోట్లలో)	శాతం
2015	1,22,605	23.3
2016	1,47,935	24.5
2017	2,54,283	37.2
2018	2,29,333	29.2
2019	2,64,451	30.3
2020	3,07,671	33.2
2021	3,53,021	36.1
2022	3,80,548	33.1
2023	4,31,988	33.1
2024	4,94,197	34.3
2025	5,62,557	34.7

30 వరకు కెటిఆర్‌ను అరెస్టు చేయవద్దు : తెలంగాణ హైకోర్టు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, తెలంగాణ మాజీ మంత్రి కెటిఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఫార్ములా-ఇ కార్ రేస్ వ్యవహారంలో ఎసిబి తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని ఆయన దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై శుక్రవారం కోర్టులో విచారణ జరిగింది. ప్రాథమిక దర్యాప్తు ఇప్పటికే పూర్తయినందున మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దని రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. కెటిఆర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సుందరం, ప్రభాకర్‌రావు, గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపించారు. అవినీతి నిరోధక చట్టం కింద పెట్టిన సెక్షన్లు ఈ కేసుకు వర్తించవని, ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని కోరారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం.. ఈ నెల 30 వరకు కెటిఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశించింది. కెటిఆర్‌పై ఎసిబి నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ఈనెల 27కు ధర్మాసనం వాయిదా వేసింది.

కరుగుతోన్న విదేశీ మారకం నిల్వలు

ముంబయి : భారత విదేశీ మారకం నిల్వలు వరుసగా కరిగిపోతున్నాయి. అమెరికా డాలర్‌కు డిమాండ్ పెరగడం.. రూపాయి విలువ పడిపోవడంతో మారకం నిల్వలపై ఒత్తిడి పెరిగింది. ట్రంప్ ఎన్నిక తర్వాత ఇటీవల పడిపోతున్న రూపాయి విలువ కట్టడికి ఆర్‌బిఐ వద్ద ఉన్న డాలర్లను విడుదల చేస్తోంది. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 13తో ముగిసిన వారానికి ఫారెక్స్ నిల్వలు దాదాపు 2 బిలియన్ డాలర్లు తరిగిపోయి 652.87 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి.

FINKURVE FINANCIAL SERVICES LIMITED

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం **25.12.2024** న **10:00** గంటలకు **Finkurve Financial Services Limited** లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం **# Augmont Gold Loans Srinivasa Nilayam, 1st floor, Opp. Ganganamma Temple, Opp. KLM Gold Loans, Poranki Center, Bandar Road, Vijayawada.** వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

VIJAYWADA ARVOG BRANCH : VIJA-47171, VIJA-86035, VIJA-59957, VIJA-72494, VIJA-66462, VIJA-16549, VIJA-31202, VIJA-89678, VIJA-17948, VIJA-42721, VIJA-26969, VIJA-71865.

More Details, Please Contact :
Pappuru Nagaraju, Mobile : 9704755679

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
గుడివాడ బ్రాంచి (55340)
10-137, గ్రౌండ్ ఫ్లోర్, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీ బొడ్డు శ్రీ నాగ రాజశేఖరరావు, ... [illegible]

తేది: 26-11-2024
ప్రదేశము: గుడివాడ
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
గుడివాడ బ్రాంచి (55340)
10-137, గ్రౌండ్ ఫ్లోర్, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీ నండూరి వీర వెంకట ప్రసాద్, తండ్రి: స్వాములు, డి.నెం.16/202, సత్యనారాయణపురం, ... [illegible]

రిజర్వు ధర: రూ.38,25,000/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)

తేది: 11-12-2024
ప్రదేశము: గుడివాడ
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

HDB FINANCIAL SERVICES — హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
శాఖ : #76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన కం వేలం విక్రయ నోటీసు
(రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/సాధారణ ప్రజలకు) (సర్ఫాసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 9(1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)

దిగువసంతకందారు అయిన హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ ... [illegible]

... మున్సిపల్ వార్డు నం.21, రెవెన్యూ వార్డు నం.9, బ్లాక్ నం.8, ఎన్.టి.ఎస్.నం.306, పాత మూల్యాంకనం నం.20939, కొత్త మూల్యాంకనం నం.183387, డో.నం.29-2-1 మరియు భవనం విస్తీర్ణం 149.59 చ.గ.లు. **ఉన్న హద్దులు : అంశం నం.1 :** తూర్పు : సుర్రతి పడెగమ్మ రమణమ్మ గోడ కొంత మేరకు 3.6 వెడల్పు మార్గం కొంత మేరకు 32.92 అ.లు., దక్షిణం : సుర్రతి కొండలరావు ఆస్తి 40.0 అ.లు., పడమర : పాటిబండ్ల అప్పారావు ఆస్తి 34.0 అ.లు., ఉత్తరం : రామిశెట్టి దుర్గమ్మ ఆస్తి 40.25 అ.లు. సైట్ మధ్య 149.59 చ.గ.లు. లేదా 125.076 చ.మీ.లు. రెండు అంతస్తుల భవనం మరియు దానిపై అన్నీ ఉపకరణాలు.
అంశం నం.2 : సెక్యూరిటీలు-2 షెడ్యూల్ : మున్సిపల్ రోడ్డు మార్గం తూర్పు వైపు ఉన్న హద్దులు : తూర్పు : రామమందిరం రోడ్డు గా పిలువబడే మున్సిపల్ రోడ్డు 3.50 అ.లు., దక్షిణం : సుర్రతి కొండలరావు ఇతరుల ఆస్తి 35.90 అ.లు., పడమర : 1వ అంశం, ఉత్తరం : సురతి పడెగమ్మ రమణమ్మ గోడ 35.90 అ.లు. మార్గం మధ్యలో 13.66 చ.గ.లు. లేదా 11.421 చ.మీ.లు. మరియు దానిపై అన్నీ ఉపకరణాలతో 1,2 అంశములు కొంత మేరకు సైట్ 163.25 చ.గ.లు. లేదా 136.498 చ.మీ.లు.

రిజర్వు ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది మరియు సమయం	ఇఎమ్‌డి చివరి తేది మరియు సమయం
Rs.1,24,95,570/-	Rs.12,49,557/-	Rs.1,00,000/-	10-01-2025 at 11 AM to 12 Noon	09-01-2025 up to 06:00 p.m

టెండరు-కం-వేలం విక్రయ నియమాలు మరియు నిబంధనలు:
1. 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** లేదా యాక్షన్ టైగర్ మొబైల్ ఆప్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా వేలం అమ్మకం ఉంటుంది. 2. ఆసక్తిగల బిడ్డరుదారు లాగిన్ ఐడి& పాస్‌వర్డ్ ద్వారా **https://www.bankeauctions.com** తో (**https://www.bankeauctions.com** తో పేరును రిజిస్టర్‌చేయుటతో ఉచితంగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును) పైన ఉన్న "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్"కి అనుకూలంగా డ్రా చేయబడిన రిజర్వ్ ధరలో 10% ఇఎమ్‌డి కోసం ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఇఎమ్‌డి చెల్లించబడుతుంది. వెబ్ పోర్టల్‌లో బిడ్డర్ నమోదు చేసిన తర్వాత (ఒకసారి), బిడ్ డాక్యుమెంట్‌లను సమర్పించే చివరి తేదీ మరియు సమయానికి ముందు వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలనుకుంటున్న బిడ్డర్/కొనుగోలుదారు కింది పత్రాల కాపీలను పొందవలసి ఉంటుంది. i) ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ; ii) పాన్ కార్డ్ యొక్క కాపీ; iii) గుర్తింపు రుజువు/ చిరునామా రుజువు (కెవైసి) అనగా. ఓటరు ఐడి కార్డ్/ డ్రైవింగ్ లైసెన్స్/ పాస్‌పోర్ట్ మొదలైన వాటి యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీ ; అది లేకుండా బిడ్ తిరస్కరించబడుతుంది. అనుబంధం-2 మరియు 3 యొక్క స్కాన్ ... [illegible]
... విజయవంతమైన కొనుగోలుదారుకు అనుకూలంగా అధీకృత అధికారి ద్వారా విక్రయ ధృవీకరణ పత్రం జారీ చేయబడుతుంది. 12. విజయవంతమైన కొనుగోలుదారు రవాణా కొరకు చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులు, అంటే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైనవి చట్టం ప్రకారం వర్తించబడుతుంది. 13. విజయవంతమైన బిడ్డర్ చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జిఎస్‌టి ఏదైనా ఉంటే ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థ మరియు స్థానిక సంస్థలకు చెల్లించాలి. 14. **అధీకృత అధికారికి టెండర్‌ని అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను బిడ్ చేయడానికి మరియు ఏ కారణం చెప్పకుండానే వేలాన్ని వాయిదా వేయడానికి/వాయిదా చేయడానికి/రద్దు చేయడానికి** మరియు విక్రయానికి సంబంధించిన ఏవైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి మరియు వాటికి కారణం ఇవ్వడానికి, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా విక్రయానికి సంబంధించిన ఏవైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి పూర్తి హక్కు ఉంటుంది.

ప్రదేశం : విజయవాడ తేది : 20.12.2024
సం/- అధీకృత అధికారి, మెసర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

Chola Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : చోళా క్రెస్ట్, సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032

ఇ-వేలం విక్రయ నోటీసు (ఇ-బిడ్డింగ్ అమ్మకం ద్వారా మాత్రమే)

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) క్రింద స్థిరాస్తి సెక్యూర్డ్ అసెట్స్ యొక్క విక్రయ నోటీసు

దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టినట్లు సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు(లు) కాలమ్ (సి)లో దిగువ వివరించిన స్థిరాస్తు(లు) తనఖాపెట్టబడిన/ఛార్జ్‌చేయబడిన **కాలమ్ (ఎ)**లో చూచించబడినవి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు వసూలు చేయబడింది. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి ద్వారా **కాలమ్ (డి)**లో వివరించిన విధంగా స్వాధీనం తీసుకున్న దాన్ని ఇకపై **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ తాకట్టు ఆస్తులు **"ఎక్కడ ఉన్నాయో అక్కడే ", "ఏమి ఉన్నాయో వాటినే ", మరియు "ఏది ఉంటే అదే "** పద్దతి లో ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి. వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.
రుణగ్రహీత/తనఖాదారు(లు)/చట్టపరమైన వారసులు, చట్టపరమైన ప్రతినిధులు **(తెలిసిన లేదా తెలియకపోయినా)**, కార్యనిర్వాహకు(లు), నిర్వాహకు(లు), సంబంధిత రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) (మరణించినప్పటి నుండి) వారికి నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) కింద **కాలమ్ (ఎ)**లో సూచించబడిన కేస్ కావచ్చు. ఈ-వేలం వివరణాత్మక నియమాలు మరియు షరతుల కోసం **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అందించిన వెబ్‌సైట్ **https://www.cholamandalam.com & www.auctionfocus.in** లింక్‌ను దయచేసి చూడండి.

క్ర సం.	[A] లోన్ అకౌంట్ నం. రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు) పేర్లు	[B] ఓ/ఎస్ కారణంగా రికవర్ అయిన బకాయిలు (సెక్యూర్డ్ డెబ్ట్స్)	[C] స్థిరాస్తి / సెక్యూర్డ్ అసెట్ వివరణ	[D] స్వాధీనం రకం	[E & F] రిజర్వుధర (రూ.లో) / బయానా మొత్తం (రూ.లో)	[G] వేలం తేది మరియు సమయం
1.	లోన్ అగ్రిమెంట్ నం.: HL04VJI000055155 1. శివ రవీంద్ర బాబు మేకల, 2. మేకల రమాదేవి. ఇరువురి నివాసం : డో.నం.12-22, తాడిగడప డొంక రోడ్డు, వినాయకనగర్, విజయవాడ (రూరల్), ఆంధ్రప్రదేశ్-520 007. ఇక్కడ కూడా : ఆర్.ఎస్.నం.225/ డో.నం.4-115, పాత ఎమ్ఆర్ఓ కార్యాలయం రోడ్డు వద్ద ఉన్న, కొత్త పంచాయతీ కార్యాలయం రోడ్డు, మూల్యాంకనం నం.1023, పెనమలూరు గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా 521129, ఆంధ్రప్రదేశ్, కొత్త పంచాయతీ కార్యాలయం, కృష్ణ-521 139.	18.12.2024 నాటికి బకాయి రూ. 29,60,428/- (ఇరవై తొమ్మిది లక్షల అరవై వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)	కృష్ణానది, కంకిపాడు ఎస్.ఆర్.ఓ. పరిధిలోని పెనమలూరు మండలం, పెనమలూరు పంచాయతీలో ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ పరిధి 136.33 చ.గ.లు. అంశం నం.1 : తూర్పు : గజ్జి రామారావు సైట్ 28'6", దక్షిణం : కిలారు సుబ్బారావు మరియు ఇతరుల సైట్ 38'0", పడమర : గుళ్లపల్లి బాబీ సైట్ 28'.6", ఉత్తరం : కార్యనిర్వాహకుల మిగిలిన సైట్ కొంత మేరకు మరియు అంశం నం.2 కొంత మేరకు 39'.0". పై నాలుగు సరిహద్దుల మధ్య పరిధి 121.36 లేదా 101.46 చ.గ.లు. తో డో.నం.4-115, పాత మూల్యాంకనం నం.1023, కొత్త మూల్యాంకనం నం.1262, విద్యుత్ నం.6521352004100 తో అన్నీ సౌకర్యాలు మొదలైనవి. అంశం నం.2 : తూర్పు : గజ్జి రామారావు సైట్ 24'.6", దక్షిణం : అంశం నం.1 సైట్ 5'.6", పడమర : గజ్జి దుర్గా ప్రసాద్ సైట్ 24'.6", ఉత్తరం : పంచాయతీ బజారు 5'.6'. పై నాలుగు సరిహద్దుల మధ్య సైట్ పరిధి 14.97 చ.గ.లు. లేదా 12.51 చ.మీ.లు., పైన 1 మరియు 2 అంశం ఆర్‌సిసి రెసిడెన్షియల్ భవనం (గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా కలిగి ఉన్న 260 చ.అ.లు. మరియు ఎ.సి.సి. షెడ్ ప్లింత్ ఏరియా 200 చ.అ.లు. తో అన్నీ సౌలభ్య హక్కులు.	సింబాలిక్	రూ. 18,00,000/- (పద్దెనిమిది లక్షల రూపాయలు మాత్రమే) / రూ. 1,80,000/- (ఒక లక్షా ఎనభై వేల రూపాయలు మాత్రమే)	07.01.2025, మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు (ప్రతి ఒక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులు టెండర్ పత్రం యొక్క నిబంధనలు)
2.	లోన్ అకౌండ్ నం.: HL21VJI000077199 1. శ్రీ/శ్రీమతి మణికంఠ పోత్రు, 2. శ్రీ/శ్రీమతి దండు భవాని ఇరువురి నివాసం : 5-72, తాడంకి, పమిడిముక్కల, వాటర్ ట్యాంక్ దగ్గర కృష్ణ-521 256, ఆంధ్రప్రదేశ్ ; ఇక్కడ కూడా : యకమూరు, తొట్టవల్లూరు మెయిన్ రోడ్డు, కృష్ణ-521 163, ఆంధ్రప్రదేశ్.	18.12.2024 నాటికి బకాయి రూ. 23,50,081/- (ఇరవై మూడు లక్షల యాభై వేల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే)	కృష్ణాజిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రీ, తోట్లవల్లూరు మండలం, యకమూరు గ్రామ పంచాయతీ ఏరియా, యకమూరు గ్రామం "శ్రీనివాస గృహకల్ప" వద్ద ఉన్న ప్లాట్ నం.1, ఆర్.ఎస్.నం.8/3, 11/1, 11/2, 11/3 లో అవిభక్త ఉమ్మడి పరిధి 53.50 చ.గ.లు. బయట మొత్తం విస్తీర్ణం 628.56 చ.గ.లు. తో కలిపి "శ్రీ లహరి" అపార్టుమెంట్ యొక్క రెండవ అంతస్తులో డో.నం.1-282/2ఎలో ఫ్లాట్ నం.2ఎ ఆస్తి, ఉన్న హద్దులు : తూర్పు : ఆర్ అండ్ బి రోడ్డు- 56.2 అ.లు., దక్షిణం : ఇతరుల ఆస్తి- 94.9 అ.లు., పడమర : ప్లాట్ నం.2- 56.10 అ.లు., ఉత్తరం : 40 అ.లు. వెడల్పు రోడ్డు- 105.6 అ.లు., "శ్రీ లహరి" అపార్టుమెంట్ యొక్క ఒకటవ అంతస్తులో రెండు పడకగదుల ఫ్లాట్ 2ఎ, తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, మెట్లకేస్ మరియు లిఫ్ట్, ఉత్తరం : ఓపెన్ టు స్కై.	సింబాలిక్	రూ.19,50,000/- (పంతొమ్మిది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) / రూ.1,95,000/- (ఒక లక్షా తొంభై ఐదు వేల రూపాయలు మాత్రమే)	

1. తనిఖీ తేదీ మరియు సమయం : 03.01.2025, ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల మధ్య. 2. కనిష్ట బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం : 10,000/-
3. బిడ్/ఇఎమ్‌డి/పాల్గొనడానికి అభ్యర్థన లేఖ సమర్పణ కొరకు చివరి తేది : 06.01.2025, సా. 05.00 గం.లకు ముందు

రుణ ఒప్పందం పరంగా చెల్లింపు తేదీ వరకు చెల్లింపు మరియు/లేదా దాని రియలైజేషన్ వరకు వర్తించే తదుపరి వడ్డీతో కలిపి, యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చులు, ఛార్జీలు మొదలైనవి.
ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదైనా సహాయం కోసం లేదా బిడ్ పత్రాన్ని పొందడం కోసం మరియు ఏదైనా ఇతర ప్రశ్నల కోసం దయచేసి **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అఫీషియల్ **శ్రీ పరిమి శ్రీధర్, అతని మొ.నం. 7337482233, ఇ మెయిల్ ఐడి : parimisv@chola.murugappa.com/ శ్రీ మహ్మద్ అబ్దుల్ క్వావి, మొ.నం.7305990872** ద్వారా సంప్రదించవచ్చు.
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి జ్ఞానం మరియు సమాచారం ప్రకారం పైన పేర్కొన్న స్థిరాస్తులు/సెక్యూర్డ్ అసెట్స్‌కు సంబంధించిన భారాలు లేవు.

తేదీ : 20.12.2024
ప్రదేశం : కృష్ణ, ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, తరపున

HDFC BANK — హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
We understand your world
[illegible]
తేది: 17.12.2024
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ — IDFC FIRST Bank
(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) CIN: L65110TN2014PLC097792
రిజిష్టర్డు ఆఫీసు: కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హ్యారింగ్టన్ రోడ్, చెట్‌పెట్, చెన్నై-600031. TEL: +91 44 4564 4000 | FAX: +91 44 4564 4022.

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)& 9(1) లోని ప్రొవిజో చూడండి) స్థిరాస్తుల అమ్మకానికి సంబంధించి విక్రయ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) ప్రొవిజో ప్రకారం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి సంబంధించి ఇ-వేలం విక్రయ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియుసహ-రుణగ్రహీత(ల)కు తెలియజేయునది ఏమనగా దిగువ కాలమ్- (iii) లో పేర్కొన్నదిగువ పేర్కొన్న కాలమ్-(iv)లో పేర్కొన్న స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ఛార్జ్ చేయచేసినవి గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంకు లిమిటెడ్‌గా అధీకృత అధికారిచే స్వాధీనంలోకి తీసుకున్నారు, అవి కాలమ్-(i) ప్రకారం రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(ల) నుండి **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారికి మొత్తాల బకాయిల రికవరీ కొరకు దిగువ వివరించినట్లుగా **"ఎక్కడ ఎలా ఉన్నది మరియు "అక్కడ అలాగే ప్రాతిపదికన"** విక్రయించబడును.
విక్రయానికి సంబంధించిన షరతులు, నిబంధనల కోసం దయచేసి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ **www.idfcfirstbank.com** లో కల్పించిన లింక్‌ను పరిశీలించండి.

క్ర. సం.	(i) డిమాండ్ నోటీసు మొత్తం	(ii) అగ్రిమెంట్ ఐడి	(iii) రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(ల) పేరు	(iv) ఆస్తి చిరునామా	(v) రిజర్వ్ ధర మొత్తం	(vi) ఇఎండి మొత్తం	(vii) వేలం తేదీ & సమయం	(viii) వేలం యొక్క ఇఎండి తేదీ& సమయం	(ix) పరిశీలన తేదీ & సమయం	(x) అధీకృత అధికారి యొక్క పేరు & సంప్రదించు నెంబర్
1	రూ. 11302236.00/- డిమాండ్ నోటీసు: 06 జూన్, 2022; రూ. 4738578.18/- డిమాండ్ నోటీసు: 17 ఏప్రిల్, 2023	10041423082, 10041625545, 10056621010 & 10041493243	మెసర్స్ అమరావతి ఫ్యాషన్ షాపింగ్ మాల్, మెసర్స్ అమరావతి సూపర్ మార్కెట్, ముప్పాళ్ల అనిల్ కుమార్, ముప్పాళ్ల వేణుమాధవి, భావన స్వరూపరాణి &భావన శ్రీనివాసరావు	(4) తనఖాపెట్టిన ఆస్తి చిరునామా: అంశం-1) కొలకూరు గ్రామం, హాఫ్‌పేట్ గ్రామపంచాయతీ, దుగ్గిరాల సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని డి.నెం.323 లోని ఎక 0.05 సెంట్లు లేదా 2420చ.గ.ల విస్తీర్ణంతో నివాసిత స్థలం మొత్తం భాగం మరియు సరిహద్దులుగా: తూర్పు: నామ్మడి పాసేజ్ మొ॥వి, పడమర: వల్లూరు శ్రీనివాసరావు మొ॥న వారి భూమి, ఉత్తరం: సోమరోతు వీరయ్య మొ॥న భూమి & దక్షిణం: ఇరిగేషన్ కెనాల్. అంశం-2) కొలకూరు గ్రామం, హాఫ్‌పేట్ గ్రామ పంచాయతీ, దుగ్గిరాల సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ లోని డి.నెం.323 లోని 115.5 చ.గ.లు (96.57చ.మీ.ల) విస్తీర్ణంతో నివాసిత స్థలం మొత్తం భాగం మరియు సరిహద్దులుగా: తూర్పు: నల్లూరి భిక్షపతి భూమి, పడమర: సోమరౌతు వీరయ్య భూమి, ఉత్తరం: గుంటూరు రోడ్డు & దక్షిణం: భవన స్వరూప రాణి భూమి.	INR 12938657.00/-	INR 1293865.70/-	09 జనవరి, 2025 ఉ.11.00 గం.లనుండి మ.1.00 గం.లు	08 జనవరి, 2025 ఉ.10.00 గం.లనుండి మ.5.00 గం.లు	03 జనవరి, 2025 ఉ.10.00 గం.లనుండి మ.5.00 గం.లు	పేరు: బొద్దెపల్లి సతీష్, సంప్రదించు నెం. 8099412347 పేరు: శ్రీ ఎన్.రాజేందర్ సంప్రదించు నెం. 8093772119

డిస్‌క్లెమర్: దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ నోటీసు ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ వారికి స్థిరాస్తిని విక్రయించే అధికారం మాత్రమే తన్నది, కవేళ స్థిరాల్లో ఒకవేళ చరాస్తులు ఉన్నచో వాటిని విక్రయించే అధికారం లేదని గమనించగలరు.

తేది: 21-12-2024
సం/-అధీకృత అధికారి, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
PUBLIC NOTICE
ఫిన్‌కర్వ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 25.12.2024న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం Augmont Gold For All, RSR Associates, D. No. : 5-37-52/A, 1st Floor, RCC Building, 4/7 Brodipet, Ward-39, Guntur - 522002.
RSR ASSOCIATE ARVOG F : RSRA-17053, RSRA-84252, RSRA-63080, RSRA-00247, RSRA-88577.
For More Details, Contact : Raju, Mobile : 9701920907
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

అరుపులు.. చించివేతలు.. హెచ్చరికలు

- తెలంగాణ శాసనసభలో బిఆర్‌ఎస్ సభ్యుల రచ్చరచ్చ
- పలుమార్లు సభ వాయిదా

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఫార్ములా-ఈ కార్ రేసుకు సంబంధించి అసెంబ్లీలో చర్చించాల్సిందేనంటూ బిఆర్‌ఎస్ సభ్యులు పట్టుబట్టడంతో శుక్రవారం తెలంగాణ శాసనసభలో తీవ్ర గందరగోళం, ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకున్నాయి. 'ఈ కార్ రేస్‌లో అవినీతి జరిగిందని ప్రభుత్వం చెబుతోంది, జరగలేదని మేం చెబుతున్నాం. అందువల్ల దీనిపై సభలో చర్చిస్తే వాస్తవాలేంటో ప్రజలకు తెలుస్తాయి...' అని హరీశ్‌రావు పట్టుపట్టారు. దీనికి అంగీకరించని స్పీకర్... భూ భారతి బిల్లుపై చర్చ తర్వాత ఈ అంశంపై మాట్లాడే అవకాశం, ప్రతిపక్ష సభ్యులను పిలిచి, ఏం చేయాలనే దానిపై చర్చిస్తానని హామీనిచ్చారు. అయినా సంతృప్తి చెందని బిఆర్‌ఎస్ సభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి... 'ఇదేమి రాజ్యం..ఇదేమి రాజ్యం...లూటీల రాజ్యం..లూటీల రాజ్యం...ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం, దోపిడీల రాజ్యం' అంటూ పెద్దపెట్టున నినాదాలను



కొనసాగించారు. ఒక్కసారిగా స్పీకర్ వెల్‌లోకి దూసుకెళ్లారు. వారిని మార్షల్స్ అడ్డుకున్నారు. ఫైళ్లు, పేపర్లను బిఆర్‌ఎస్ సభ్యులు చించి స్పీకర్ చైర్ పైకి విసిరారు. ఆదే సమయంలో మరోవైపు నుంచి కొందరు సభ్యులు స్పీకర్ వెల్‌లోకి వెళ్లేందుకు యత్నించారు. కొందరు సభ్యులు పేపర్లను, పుస్తకాలను పైకి విసిరేశారు. కాంగ్రెస్ సభ్యులు వీరపల్లి శంకర్.. తమవైపు వాటర్‌బాటిళ్లను, పేపర్లను విసిరారని, చెప్పు చూపారని ఆరోపిస్తూ బిఆర్‌ఎస్ సభ్యులు ముందుకొచ్చే ప్రయత్నం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండడంతో సభను పావుగంట పాటు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అయినా, సభలో ఉద్రిక్తత తగ్గలేదు. బిఆర్‌ఎస్ సభ్యులపైకి కాంగ్రెస్ సభ్యులు కూడా ఎగ్గేరే దిశగా మాటల దాడిని పెంచారు. పాడి కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ సభ్యుల వైపు చేయి చూపుతూ...'ఏయ్ మంచిగా మాట్లాడు... బయటకు రా...అక్కడ చూపిస్తా..మీ అంతు చూస్తా' అంటూ గట్టిగా అరిచారు. ఈ క్రమంలోనే మార్షల్స్ బిఆర్‌ఎస్ సభ్యులను పక్కకు తీసుకెళ్లారు. పలు మార్లు సభ వాయిదా పడుతూ వచ్చింది. అనంతరం బిఆర్‌ఎస్ సభ్యులు వాకౌట్ చేసి వెళ్లిపోవడంతో సభా సజావుగా సాగింది.

ముగ్గురి హత్య కేసులో దోషికి మరణ శిక్ష

- నాంపల్లి కోర్టు తీర్పు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ముగ్గురిని హత్య చేసిన కేసులో నిందితుడికి నాంపల్లి కోర్టు మరణశిక్ష విధించింది. సహకరించిన ఆయన స్నేహితుడు రాహుల్‌కు రూ.1000 జరిమానాతోపాటు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. నారాయణగూడ వంతెన కింద పూలు విక్రయిస్తూ నాగులు సాయిలు, ఆర్తి దంపతులు జీవనం సాగించేవారు. పలు కారణాలతో సాయిలు, ఆర్తి తరచూ గొడవ పడేవారు. దీంతో, ఆర్తి తన భర్తకు దూరంగా ఉంది. ఈ క్రమంలో పరిచయమైన నాగరాజు అనే యువకుడితో ఆర్తి వివాహేతర సంబంధం కొనసాగిస్తోందంటూ, దీనిపై మందలించిన పట్టించుకోవడం లేదంటూ కక్ష పెంచుకున్నాడు. తన భార్యపైనా, నాగరాజుపైనా పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ ఘటనలో పది నెలల చిన్నారి సైతం తీవ్రంగా గాయపడింది. చికిత్స పొందుతూ ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు. ఆర్తి తల్లి ఫిర్యాదు మేరకు 2022లో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ కేసులో కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది.

ఇపిఎఫ్ లేదా జిపిఎఫ్ ప్రభుత్వ నిర్ణయమే

- హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

విద్యుత్ ఉద్యోగులకు ఇపిఎఫ్ స్కీం లేదా జిపిఎఫ్ స్కీంలలో దేనిని అమలు చేయాలనేది ప్రభుత్వ విధాన నిర్ణయమని హైకోర్టు స్పష్టం చేసింది. ఫలానా స్కీంను వర్తింపజేయాలని కోర్టులు ఆదేశాలు ఇవ్వలేవని చెప్పింది. తమకు జిపిఎఫ్ స్కీంను వర్తింపజేయాలని కోరుతూ విద్యుత్ ఉద్యోగులు దాఖలు చేసిన అభ్యర్థనలపై 3 నెలల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు ఆర్థికశాఖ, ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శులకు జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. పాత పెన్షన్ స్కీం అయిన జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జిపిఎఫ్)ను వర్తింపజేసేందుకు ఉత్తర్వులివ్వాలంటూ డిస్కంలో పనిచేసే ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు వేసిన వ్యాజ్యాలపై పైవిధంగా ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయవాది పీతా రామన్ వాదిస్తూ, కేంద్ర ప్రభుత్వం 2023లో జారీ చేసిన మెమోరాండం మేరకు జిపిఎఫ్‌కు అర్హులన్నారు. జిపిఎఫ్ పై నిర్ణయం తీసుకోవాల్సింది ప్రభుత్వమేనని చెప్పిన హైకోర్టు పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది.

టిడిపి కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి కేంద్ర కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు, ఎమ్మెల్సీ పి అశోక్‌బాబు, కార్పొరేషన్ ఛైర్మన్లు పిల్లి మాణిక్యరావు, పీలా గోవింద సత్యనారాయణ, తాతయ్యనాయుడు, టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు స్వామిదాసు తదితరులు పాల్గొన్నారు. ముందుగా క్రిస్మస్ కేక్‌ను నేతలు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రేమ, దయ, శాంతికి యేసు క్రీస్తు మార్గదర్శి అని, ఆయన మార్గంలో నడిచి ఎదుటివారిని ప్రేమించాలని చెప్పారు.

రైతన్నకు అండగా పాలన : మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

వైసిపి పాలనలో దగాపడ్డ రైతులకు అండగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్, తెలుగు రైతు విభాగం అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధాన్యం సేకరణలో వైసిపి ప్రభుత్వంలో పడ్డటువంటి ఏ ఒక్క రైతు పడకుండా ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే 3,26,036 మంది రైతుల నుండి 21,43,575 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.4,935 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు.

ఫీజన్‌తో మైక్రోమ్యాక్స్ భాగస్వామ్యం

- స్టోరేజ్ చిప్‌సెట్స్ తయారీలోకి ప్రవేశం

న్యూఢిల్లీ : దేశీయ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల కంపెనీ మైక్రోమ్యాక్స్ తైవాన్‌కు చెందిన స్టోరేజ్ చిప్ కంపెనీ ఫీజన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఇరు సంస్థలు మిఫీ పేరుతో సంయుక్త భాగస్వామ్య కంపెనీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించాయి. ఈ ఒప్పందంలో భాగంగా మేమరీ (ఎఐ)తో కూడిన స్టోరేజ్ చిప్‌సెట్ మాడ్యూళ్లను రూపొందించడంతో పాటుగా తయారు చేయనున్నట్లు మైక్రోమ్యాక్స్ వెల్లడించింది. కొత్తగా ఏర్పాటు చేసిన కంపెనీలో మైక్రోమ్యాక్స్‌కు 55 శాతం, ఫీజన్‌కు 45 శాతం వాటా ఉంటుందని మైక్రోమ్యాక్స్ వ్యవస్థాపకులు రాహుల్ శర్మ తెలిపారు. ఎన్ఎఎన్‌డి కంట్రోలర్, ఎన్ఎఎన్‌డి స్టోరేజ్ టెక్నాలజీలలో ఫీజన్ అగ్రగామిగా ఉంది.



ఎంటిఎఆర్ టెక్నాలజీకి రూ.226 కోట్ల ఆర్డర్

హైదరాబాద్ : తమ సంస్థ క్లీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ సెగ్మెంట్ నుంచి రూ.226 కోట్ల విలువ చేసే ఆర్డర్లను దక్కించుకున్నట్లు ఎంటిఎఆర్ టెక్నాలజీస్ తెలిపింది. ఇందులో బ్లూమ్ ఎనర్జీ నుంచి రూ.191 కోట్లు, రాఫెల్, ఐఎఐ సిస్టమ్స్, ఐఏఐ తదితర సంస్థల నుంచి రూ.35 కోట్ల కాంట్రాక్టులను పొందినట్లు శుక్రవారం ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆయా ప్రాజెక్టులన్నీంటిని ఏప్రిల్ 2026 నాటికి పూర్తి చేయనున్నట్లు ఎంటిఎఆర్ ఎండి పర్వత్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

గూగుల్‌లో 10 శాతం ఉన్నతోద్యోగులకు ఎసరు

వాషింగ్టన్ : టెక్ దిగ్గజం గూగుల్‌లో ఉన్నతోద్యోగుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. సంస్థలో పని చేసే మేనేజ్‌మెంట్ స్థాయిల్లోని 10 శాతం ఉద్యోగులను ఇంటికి పంపిస్తున్నట్లు గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ తెలిపారు. డిసెంబర్ 18న జరిగిన జరిగిన ఆలోహ్యాండ్స్ సమావేశంలో పిచాయ్ మాట్లాడుతూ.. మేనేజర్, డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్ స్థానాలలో ఉన్నవారిని తగ్గించనున్నట్లు వెల్లడించారు. కొన్ని స్థానాలు పూర్తిగా తొలగించనున్నారు. మరికొన్ని వ్యక్తిగత కంట్రిబ్యూటర్ పాత్రలుగా మార్పు చేయనున్నారు. ఈ పునర్వ్యవస్థీకరణ రెండు సంవత్సరాలుగా కొనసాగుతోంది. పాయువు చర్యల్లో భాగంగా 2023లో 12,000 మంది ఉద్యోగులను గూగుల్ ఇంటికి పంపించింది. ఓపెన్ఎఐ వంటి ఎఐ సంస్థల నుంచి పోటీ పెరుగుతున్న నేపథ్యంలో తన సామర్థ్యాలను మెరుగుపరచుకునేందుకు ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పిచాయ్ తాజాగా తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - గవర్నర్‌పేట్ బ్రాంచి-01451
డి.నెం.27-18-85, జోలెల్ రాజేశ్వర్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ-520002.

అమ్మకం గురించి బహిరంగ ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
రుణగ్రహీతలు/ హామీదారులు : 1. శ్రీ మంగళగిరి బాలాజీ వీర కోటేశ్వరరావు (రుణగ్రహీత), తండ్రి: మనవల దాస్, ఫ్లాట్ నెం.413, మహేశ్వరి హైట్స్, గుణదల రోడ్, నున్న, విజయవాడ-521212. హామీదారు/లు: 1. శ్రీ మంగళగిరి శేషు కుమార్ (కో అప్లికెంట్), తండ్రి: మనవల దాస్, డి.నెం: 15-79/ఎ, హరిజనవాడ, గన్నవరం, విజయవాడ-520012.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు తేదీ. 14-09-2024 ద్వారా మీకు డిమాండ్ పంపించినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు. పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని తేది. 19-11-2024 న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు. ...

తేదీ: 03-12-2024, ప్రదేశము: విజయవాడ — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - గుడివాడ బ్రాంచి (55340)
10-137, గ్రాండ్ ట్రేడ్, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి.

అమ్మకం గురించి బహిరంగ ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
రుణగ్రహీతలు/ హామీదారులు: 1. శ్రీ గోవు శ్రీ వెంకట శేష రవీంద్ర బాబు (లేట్) గారి చట్టబద్ధ వారసులు ... విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, యాక్ట్ 54 ఆఫ్ 2002 (ఇక నుండి SARFAESI చట్టం 8(6)-హెచ్చరిక నోటీసుగా పిలువబడును) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచ్ (55340) వారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు తేదీ. 02-02-2023 ద్వారా మీకు డిమాండ్ పంపించినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు. పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని తేది. 18-04-2023 న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు. ...

రిజర్వు ధర: రూ.10,60,000/- (అక్షరాల పది లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)
తేదీ: 11-12-2024, ప్రదేశము: గుడివాడ — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - గుడివాడ బ్రాంచి (55340)
10-137, గ్రాండ్ ట్రేడ్, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి.

అమ్మకం గురించి బహిరంగ ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)
రుణగ్రహీతలు/ హామీదారులు: 1. శ్రీ యర్రంశెట్టి చంద్రశేఖర్ బాబు, తండ్రి: రామ్ మోహన్ రావు, డి.నెం.13-326, పాటిమీద, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి-521301. 2. శ్రీమతి యర్రంశెట్టి నిర్మల అలివేణి ...

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు తేదీ. 05-04-2021 ద్వారా మీకు డిమాండ్ పంపించినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు. పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని తేది. 05-10-2021 న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు. ...

రిజర్వు ధర: రూ.56,10,000/- (అక్షరాల యాభై ఆరు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)
తేదీ: 11-12-2024, ప్రదేశము: గుడివాడ — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్, #5వ అంతస్తు, స్వాదర్ ఆర్కేడ్, కొత్తపేట, గుంటూరు-522004. ఫోన్: 0863-2227736

బంగారు ఆభరణాల అమ్మకానికి వేలం ప్రకటన

క్ర. సం.	బ్రాంచి	గోల్డ్ లోన్ అకౌంట్ నెం.	మొత్తం స్థూలంపు (గ్రాములలో)	మొత్తం నికరమైన (గ్రాములలో)	20-12-2024 తేదీ నాటి గోల్డ్ మొత్తం బకాయి	వేదిక / వేలం యొక్క ప్రదేశము (బ్రాంచి చిరునామా)
1	గొల్లపాడు (గుంటూరు జిల్లా)	5383018255	12.00	10.00	రూ.41,016.00	సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గొల్లపాడు (గ్రా), ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా. ఫోన్: 6304906657
2	పెదనందిపాడు (పల్నాడు జిల్లా)	3863097861	35.50	31.20	రూ.1,38,933.00	సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పల్నాడు జిల్లా. ఫోన్: 6304906748
		5261505780	12.20	10.00	రూ.36,436.00	

తేది: 20.12.2024, ప్రదేశము: గుంటూరు — సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Chola - చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: "చోళ క్రెస్ట్", సి54 అండ్ 55, సూపర్ బి-4, తిరు.వి.క. ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, తమిళనాడు, ఇండియా.

(రూల్ 8(1) క్రింద) స్వాధీనతా నోటీసు

క్ర. సం.	రుణగ్రహీత పేరు మరియు చిరునామా మరియు రుణ ఖాతా నెం.	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనతా తేది
[A]	[B]	[C]	[D]	[E]
1	లోన్ అకౌంట్ నెం.: HE01GUN00000030069	03-08-2024	03-08-2024 నాటికి రూ. 49,16,861/-	18-12-2024
2	లోన్ అకౌంట్ నెం.: X0HEGUN00002310191 & X0HERAO00004494856	06-09-2024	06.09.2024 నాటికి రూ.86,60,400/-	18-12-2024

తేది: 21-12-2024, ప్రదేశం: బాపట్ల, చిలకలూరిపేట — సం/- అధీకృత అధికారి, మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

SMFG Grihashakti - ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(గతంలో ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన ((అనుబంధం-4) రూల్ 8(1))

క్ర. సం.	రుణగ్రహీత/హామీదారు పేరు & LAN	సెక్యూర్డ్ అసెట్ (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	స్వాధీనతా తేదీ
1.	LAN :- 605739511575333		08.10.2024 రూ. 31,20,680.30	18.12.2024

ప్రదేశం: కృష్ణా, ఆంధ్రప్రదేశ్; తేదీ: 18-12-2024 — సం/- అధీకృత అధికారి, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

SMFG Grihashakti - ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్
(గతంలో ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)

డిమాండ్ నోటీసు

క్ర. సం.	రుణ ఖాతా నెం. & రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతల పేరు	సెక్యూర్డ్ అసెట్/తాకట్టు పెట్టిన స్థిరాస్తి యొక్క వివరణ	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం
	LAN :- 605707510598220		12.12.2024; 09.12.2024 నాటికి రూ. 25,99,329/-; ఎన్‌పిఎ తేదీ: 05.01.2023

ప్రదేశం: గుంటూరు, ఆం.ప్ర.; తేదీ: 11-12-2024 — సం/- అధీకృత అధికారి, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ఆ పదవికి అమిత్ షా అనర్హులు

- అంబేద్కర్‌పై వ్యాఖ్యలను ఖండించిన ఐద్వా

న్యూఢిల్లీ : భారత రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా చర్చ జరుగుతున్న సమయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ అంబేద్కర్ గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమైనవని ఐద్వా పేర్కొంది. పైగా ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు మద్దతుగా నిలబడడం సిగ్గుచేటైన వ్యవహారమని విమర్శించింది. ఈ వ్యాఖ్యలతో హోం మంత్రి, బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ మనువాదీ వైఖరి బయటపడిందని వ్యాఖ్యానించింది. ఇటువంటి విపరీత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ఇక కేంద్ర హోం మంత్రి పదవిలో కొనసాగడానికి అర్హత లేదని ఐద్వా పేర్కొంది. ఈ వ్యాఖ్యలకు నిరసనగా ఇతర మహిళా సంఘాలు, ప్రజాస్వామ్య, లౌకిక వర్గాలతో కలిసి దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు ఐద్వా ప్రకటించింది.

ఎండు కొబ్బరికి ఎంఎస్‌పి పెంపు

న్యూఢిల్లీ : ఎండు కొబ్బరికి కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ను కేంద్ర ప్రభుత్వం పెంచింది. క్వింటాల్‌కు రూ.420 పెంచుతున్నట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ కమిటీ ఆన్ ఎకనామిక్ అఫైర్స్ (సిసిఇఎ) సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మిల్లింగ్ చేసిన ఎండుకొబ్బరికి రూ.420 ధర పెంచడంతో ప్రస్తుతం దీని ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.11,582కు చేరుకుందని, కురిడీ కొబ్బరి ధర 100 పెంచడంతో దీని ఎంఎస్‌పి రూ.12,100కు చేరుకుందని మంత్రి తెలిపారు.

జైపూర్ హైవేపై ఘోరం

- ఎల్‌పిజి ట్యాంకర్‌ను ఢీకొన్న ట్రక్కు
- 11 మంది మృతి : 41 మందికి తీవ్రగాయాలు
- 40 వాహనాలు దగ్ధం

జైపూర్ : రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిదిమంది మరణించగా, 41 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో 28 మంది పరిస్థితి విషమంగా ఉంది. దాదాపు 40 వాహనాలు దగ్ధమయ్యాయి. ఇంకా పూర్తిగా వెలుగులు పరుచుకోని వాతావరణంలో ఏం జరిగిందో అర్థం కాక ప్రజలు, వాహనాదారులు భీతిల్లారు. క్షతగాత్రులు, వాహనదారుల అరుపులతో ఆ ప్రాంతం యుద్ధభూమిని తలపించింది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. జైపూర్-అజ్మీర్ హైవే వద్ద ఒక పెట్రోల్ పంపు బయట సిఎన్‌జి ట్యాంకర్ పార్క్ చేసి ఉన్నది. వేగంగా వచ్చిన ఒక ట్రక్కు ఇతర వాహనాలను ఢీ కొనటంతో సిఎన్‌జి ట్యాంకర్‌కు మంటలు అంటుకున్నాయి. మంటలు ఉవ్వెత్తున ఎగిసి పెట్రోల్ బంకుకు వ్యాపించాయి. ఈ మంటల్లో 30 ట్రక్కులతో పాటు మరిన్ని వాహనాలు దగ్దమైనట్లు సమాచారం. ఉదయం 5.30 గంటలకు ఈ ప్రమాదం చోటు చేసుకున్నది.



ప్రమాదంలో దగ్ధమవుతున్న వాహనాలు

ప్రమాదానికి సంబంధించిన సమాచారం అందగానే 20 అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో బంకు నుంచి పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. పెద్ద ఎత్తున పొగ కమ్ముకున్నది. పేలుడు శబ్దం పది కిలోమీటర్ల దూరం వరకు వినబడినట్టు స్థానికులు చెప్తున్నారు. వాహనాలను ఢీకొట్టిన ట్రక్కులో మండే రసాయనాలు ఉన్నట్టు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. మంటలు, పొగ వ్యాపించడంతో అర కిలోమీటరు దూరం వరకూ ఏం జరిగిందో కూడా అర్థం కాలేదు. మరోవైపు వాహనాలు రోడ్డుపైనే నిలిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. శుక్రవారం రాత్రి వరకూ కూడా పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. క్షతగాత్రులను 25 అంబులెన్స్‌ల్లో ఎస్‌ఎంఎస్ ఆసుపత్రితో పాటు ఇతర ఆసుపత్రులకు తరలించారు. గాయపడిన వారిలో దాదాపు సగం మంది పరిస్థితి విషమంగా ఉందని రాజస్థాన్ ఆరోగ్య మంత్రి గజేంద్ర సింగ్ ఖిమ్సర్ తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ పరామర్శించారు. అనంతరం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున, గాయపడిన వారికి రూ లక్ష చొప్పున రాష్ట్రప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈ ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రాజస్థాన్ గవర్నర్ హరిభౌ బగాడే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు చొప్పున, గాయపడిన వారికి రూ 50 వేలు చొప్పున పరిహారాన్ని మోడీ ప్రకటించారు.

జమిలి బిల్లులపై జెపిసి ఛైర్మన్‌గా పిపి చౌదరి

- 39 మందితో జెపిసి
- లోక్‌సభ నుంచి 27, రాజ్యసభ నుంచి 12 మందికి ప్రాతినిధ్యం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో



జమిలి ఎన్నికలకు సంబంధించి రెండు రాజ్యాంగ సవరణ బిల్లులపై ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ఛైర్మన్‌గా బిజెపి ఎంపి పిపి చౌదరి నియమితులయ్యారు. అలాగే కమిటీ సభ్యుల సంఖ్యను కూడా పెంచారు. తొలుత 31 మంది జెపిసి సభ్యులను ప్రకటించారు. అందులో 21 మంది లోక్‌సభ, 10 మంది రాజ్యసభ సభ్యులను ప్రకటించారు. అయితే సభ్యుల సంఖ్యను 31 నుంచి 39కి పెంచారు. ఇప్పుడు లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. దీంతో జెపిసిలో మరికొంత మంది సభ్యులకు అవకాశం కల్పించారు. దీంతో మరో ఇద్దరు బిజెపి సభ్యులు పెరిగారు. అలాగే ఎస్‌పి నుంచి మరొకరికి, సిపిఎం, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), ఎల్‌జెపి నుంచి ఒక్కొక్కరికి అవకాశం లభించింది. 39 మంది సభ్యుల గల జెపిసిలో 16 మంది బిజెపి, ఐదుగురు కాంగ్రెస్, ఇద్దరు ఎస్‌పి, ఇద్దరు టిఎంసి, ఇద్దరు డిఎంకె, ఒక్కొక్కరు చొప్పున సిపిఎం, శివసేన (ఠాక్రే), ఎన్‌సిపి, ఆప్, బిజెడి, టిడిపి, జనసేన, వైసిపి, జెడియు, శివసేన (షిండే), ఆర్‌ఎల్‌డి, ఎల్‌జెపి ఉన్నారు.

కమిటీ సభ్యులు

బిజెపికి చెందిన పిపి చౌదరి, సిఎం రమేష్, బాన్సూరి స్వరాజ్, పురుషోత్తం రూపాలా, అనురాగ్ సింగ్ ఠాకూర్, విష్ణు దయాళ్ రామ్, భర్తృహరి మహతాబ్, సంబిత్ పాత్ర, అనిల్ బలుని, విష్ణు దత్ శర్మ, బైజయంత్ పాండే, సంజయ్ జైస్వాల్ ఉన్నారు. జిఎం హరీష్ బాలయోగి (టిడిపి), శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే (శివసేన షిండే), చందన్ చౌహాన్ (ఆర్‌ఎల్‌డి), వల్లభనేని బాలశౌరి (జనసేన), శాంభవి (ఎల్‌జెపి) ఉన్నారు. కమిటీలో కాంగ్రెస్‌కు చెందిన ప్రియాంక గాంధీ వాద్రా, మనీష్ తివారీ, సుఖదేయో భగత్ ఉన్నారు. ధర్మేంద్ర యాదవ్, ఛోటేలాల్ (ఎస్‌పి), కళ్యాణ్ బెనర్జీ (టిఎంసి), టిఎం సెల్వగణపతి (డిఎంకె), సుప్రియా సూలే (ఎన్‌సిపి), కె రాధాకృష్ణన్ (సిపిఎం), అనిల్ దేశాయ్ (శివసేన ఉద్ధవ్ ఠాక్రే) ఉన్నారు. రాజ్యసభకు చెందిన ఘనశ్యామ్ తివారీ, భువనేశ్వర్ కలిట, కె.లక్ష్మణ్, కవితా పాటిదార్ (బిజెపి), సంజయ్ కుమార్ ఝా (జెడియు), రణదీప్ సింగ్ సుర్జేవాలా, ముకుల్ వాస్నిక్ (కాంగ్రెస్), సాకేత్ గోఖలే (టిఎంసి), పి విల్సన్ (డిఎంకె), సంజయ్‌సింగ్ (ఆప్), మానస్ రంజన్ మంగరాజ్ (బిజెడి), వి విజయసాయి రెడ్డి (వైసిపి) ఉన్నారు.

రైతులపై తప్పుడు కేసులు ఎత్తివేయాలి

- 18 రోజులుగా జైల్లో మగ్గుతున్న వారిని విడుదల చేయాలి
- పోలీసు కమిషనర్ ప్రభృతులపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలి
- ఎఐకెఎస్ డిమాండ్

న్యూఢిల్లీ : రైతులపై మోపిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని, గత 18రోజులుగా జైల్లో మగ్గుతున్న రైతుందరినీ తక్షణమే విడుదల చేయాలని అఖిల భారత కిసాన్ సభ డిమాండ్ చేసింది. హత్యాయత్నం అభియోగాలతో సెక్షన్ 109 కింద 112మంది రైతులపై యుపి పోలీసులు కేసులు నమోదు చేశారు. యుపి ప్రభుత్వం తక్షణమే వాటిని రద్దు చేయాలని కోరింది. పోలీసు కమిషనర్ లక్ష్మి సింగ్ ప్రభృతులపై దర్యాప్తు చేపట్టి క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఎఐకెఎస్ అధ్యక్ష, కార్యదర్శులు అశోక్ ధావలె, విజూ కృష్ణన్ కోరారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం, తమ భూమిపై హక్కుల కోసం పోరాడుతున్న నోయిడా, గ్రేటర్ నోయిడాలకు చెందిన 112మంది రైతులపై భారతీయ నాగరిక్ న్యాయ సంహిత (బిఎన్‌ఎస్‌ఎస్) లోని సెక్షన్ 109 కింద తప్పుడు కేసులు బనాయించారంటూ గౌతమ బుద్ధ నగర్ పోలీసు కమిషనర్ లక్ష్మి సింగ్, ఇతర అధికారుల వ్యవహార శైలిని వారు తీవ్రంగా ఖండించారు. లక్సర్ జైల్లో డిసెంబరు 3 నుండి 129మంది రైతులు మగ్గుతున్నారు. ఎన్నిసార్లు కోర్టు ద్వారా ప్రయత్నించినా వారికి బెయిల్ కూడా ఇవ్వలేదు. నోయిడా సబ్ ఇనస్పెక్టర్ రాజ్‌కుమార్‌ను రోడ్డుపైకి తోసి, ఆయన మెడపై కాలుంచి, పోలీసులను చంపేయాలి, ఢిల్లీ వైపు ప్రదర్శనగా సాగాలి అంటూ నినాదాలు చేశారని ఈనెల 4న ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. మెట్రో స్టేషన్‌లోకి రైతులు బలవంతంగా ప్రవేశించారని, మెట్రో రైలును ఆపేందుకు ప్రయత్నించారని ఎఫ్‌ఐఆర్ పేర్కొంది. అటువంటి హింసాత్మక ఘటనలు 3, 4 తేదీల్లో జరిగినట్లు ఏ ప్రింట్ లేదా డిజిటల్ మీడియాలో రాలేదని ఆ ప్రకటన పేర్కొంది. పైగా ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్న పోలీసు అధికారికి గాయాలైనట్లు మెడికల్ రిపోర్ట్ లేదు. ఆ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్‌లను బయటపెట్టాలని యుపి పోలీసులను ఎఐకెఎస్ నేతలు సవాల్ చేశారు. మెట్రో స్టేషన్‌లో ఎలాంటి గొడవ జరగలేదని, అక్కడంతా కెమెరాలు, సెక్యూరిటీ వ్యవస్థలు వుంటాయని, ఏదైనా జరిగితే వెంటనే ప్రజల దృష్టిని ఆకర్షిస్తుందని చెప్పారు. ఇవన్నీ నిరాధారమైన ఆరోపణలని, కేవలం రైతులను ఇరికించేందుకే వీటిని మోపారని వారు విమర్శించారు. ఇదంతా చూస్తుంటే ఉత్తరప్రదేశ్‌లో చట్టబద్ధ పాలన లేదని వెల్లడవుతోందని అన్నారు. గౌతమబుద్ధ నగర్ జిల్లాలో శాంతిభద్రతల యంత్రాంగం దారుణంగా దుర్వినియోగమవడంపై దర్యాప్తు జరగాలని ఎఐకెఎస్ డిమాండ్ చేసింది. బాధ్యులైన పోలీసు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ అంశాలన్నింటినీ సుమోటోగా పరిగణనలోకి తీసుకుని తప్పుడు చర్యలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అలహాబాద్ హైకోర్టు, సుప్రీం కోర్టులను ఎఐకెఎస్ కోరింది. రైతుల విడుదల కోరుతూ గ్రామ పంచాయితీలు తీర్మానాలు చేసి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులకు, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపాలని ఎఐకెఎస్ జిల్లా శాఖ నిర్ణయించింది.

హర్యానా మాజీ సిఎం ఓం ప్రకాశ్ చౌతాలా మృతి



గురుగ్రామ్ : హర్యానా మాజీ ముఖ్యమంత్రి, ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐఎన్‌ఎల్‌డి) నాయకులు ఓం ప్రకాశ్ చౌతాలా శుక్రవారం తుది శ్వాస విడిచారు. ఆయన వయసు 89 సంవత్సరాలు. గురుగ్రామ్‌లోని తన నివాసంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో గుండెనొప్పితో బాధపడుతున్న చౌతాలను వెంటనే సమీపంలోని మెదాంత ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చౌతాల కన్నుమూసినట్లు ఒక సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. గత కొన్ని రోజులుగా వయో సంబంధిత సమస్యలతో చౌతాలా బాధపడుతున్నట్లు చెప్పారు. మాజీ ఉప ప్రధాని చౌదరి దేవిలాల్ కుమారుడు చౌతాలా. ఐదుసార్లు పంజాబ్ ముఖ్యమంత్రిగా చౌతాలా పనిచేశారు. 3,206 జూనియర్ బేసిక్ టీచర్ల అక్రమ నియామకం కేసులో చౌతాలా, ఆయన కుమారుడు అజయ్ చౌతాల, ఐఎఎస్ అధికారి సంజీవ్ కుమార్‌తో సహా 53 మందిని దోషులుగా నిర్ధారించి 2000లో కోర్టు శిక్ష విధించింది. ఈ కేసులో 2013 నుంచి 2021 వరకూ చౌతాలా జైలుశిక్ష అనుభవించారు. చౌతాల మృతికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ, మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

శాన్‌ఫ్రాన్సిస్కోలో జకీర్ హుస్సేన్ అంత్యక్రియలు

- శివమణి సహా పలువురు సంగీత కళాకారుల నివాళి

న్యూయార్క్ : ఈ నెల 16న కనుమూసిన ప్రముఖ తబలా విద్వాంసుడు జకీర్ హుస్సేన్ అంత్యక్రియలు శుక్రవారం నాడిక్కడ జరిగాయి. అక్కడకు కొద్ది దూరంలో ప్రముఖ డ్రమ్ వాయిద్యకారుడు శివమణి సహా పలువురు సంగీత కళాకారులు ఆయనకు తమ సంగీత స్వరాలతో ఘనంగా నివాళి అర్పించారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఫెర్న్‌వుడ్ సిమెట్రీలో ఆయన అంత్యక్రియలు జరిగాయి. చివరిసారిగా నివాళులర్పించేందుకు వందల సంఖ్యలో ఆయన అభిమానులు అక్కడకు వచ్చారు. అనంతరం శివమణి మీడియాతో మాట్లాడారు. 1982 నుండి ఇప్పటివరకు సాగిన ఈ ప్రయాణంలో జకీర్ భాయి నుండి తాను చాలా నేర్చుకున్నానని చెప్పారు. చివరిసారిగా తన నివాళి అర్పించేందుకే తానిక్కడకు వచ్చినట్లు చెప్పారు. తన ప్రతిభతో శాస్త్రీయ సంగీతానికి, పాశ్చాత్య సంగీతానికి మధ్య హద్దులు చెరిపేసిన జకీర్ హుస్సేన్ భారతదేశం గర్వించదగిన సంగీత విద్యాంసుల్లో ఒకరు. తన ఆరు దశాబ్దాల సంగీత జీవితంలో అనేకమంది జాతీయ, అంతర్జాతీయ కళాకారులతో కలిసి పనిచేశారు. గ్రామీ విజేత రికీ కెజ్, .జకీర్‌తో తన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఘనమైన జకీర్ వారసత్వం ఎన్నటికీ నిలిచి వుంటుందని, రాబోయే తరాలను అమితంగా ప్రభావితం చేస్తూనే వుంటుందని పేర్కొన్నారు.

విద్యార్థుల రుణాలు మాఫీ

- బైడెన్ ప్రభుత్వం వెల్లడి

వాషింగ్టన్ : పబ్లిక్ సర్వీస్ లోన్ ఫర్‌గివ్‌నెస్ కార్యక్రమం కింద 55వేల మంది వర్కర్ల షెడరల్ విద్యార్థి రుణాలను బైడెన్ ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు విద్యా శాఖ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ విభాగాల్లో లేదా లాభరహిత ఉద్యోగాల్లో పదేళ్ల పనిచేసిన తర్వాత రుణాలు రద్దు చేస్తామని ఈ కార్యక్రమం కింద హామీ ఇచ్చారు. ఆ మేరకు అర్హత సాధించిన టీచర్లు, నర్సులు, సర్వీస్ మెంబర్లు, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తదితరులు ఈ ప్రయోజనాన్ని పొందుతున్నారు. జనవరిలో అధికారం నుండి వైదొలగనున్న బైడెన్ ప్రభుత్వం చిట్టచివరిగా కల్పించే ఉపశమన చర్య ఇదేనని భావిస్తున్నారు. గతంలో నిబంధనలు కఠినతరంగా వుండడంతో 99శాతం తిరస్కరణ రేటు వుండేది అటువంటి బైడెన్ హయాంలో పబ్లిక్ సర్వీస్ లోన్ ఫర్‌గివ్‌నెస్ నిబంధనలను సరళతరం చేశారు.

మంత్రుల పేషీల్లో పిఆర్‌ఒల నియామకం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మంత్రుల పేషీల్లో పిఆర్‌ఒలుగా నియామకం చేసుకునేందుకు మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు శుక్రవారం జిఓ ఆర్‌టి నెంబరు 2173ను విడుదల చేసింది. 24 మంది మంత్రుల పేషీల్లో పిఆర్‌ఒలుగా నియామకానికి డిగ్రీ పాసై, జర్నలిజంలో ఐదేళ్ల అనుభవం ఉన్నవారు అర్హులు. నెలకు రూ.37 వేలు రెమ్యునరేషన్‌గా ప్రభుత్వం ప్రకటించింది.

9 మంది డిప్యూటీ కలెక్టర్లకు పోస్టింగ్‌లు, బదిలీలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా 9 మంది డిప్యూటీ కలెక్టర్లకు ప్రభుత్వం బదిలీలు, పోస్టింగ్‌లు, ప్రమోషన్లు కల్పించింది. ఈ మేరకు శుక్రవారం జిఓ ఆర్‌టి నెంబరు 2193ని ప్రభుత్వం విడుదల చేసింది. ప్రమోషన్లు పొందిన వారిని చింతూరు, ఏటిపాక, కూనవరం యూనిట్-2, విఆర్‌పురం యూనిట్-2లలో నియమించింది.

ఆల్ట్ న్యూస్ సహ వ్యవస్థాపకుడు


- జుబేర్ అరెస్టుపై హైకోర్టు స్టే

ప్రయాగ్‌రాజ్ : ఆల్ట్ న్యూస్ సహ వ్యవస్థాపకుడు మహ్మద్ జుబేర్‌ను అరెస్టు చేయకుండా అలహాబాద్ హైకోర్టు శుక్రవారం స్టే విధించింది. యతి నర్సింగానంద్ సహచరుడు ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో వివిధ మత గ్రూపుల మధ్య శతృత్వం పెచ్చరిల్లేలా వ్యవహరిస్తున్నారంటూ జుబేర్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ముస్లింలు హింసకు పాల్పడాలనే ఉద్దేశంతో అక్టోబరు 3 నాటి నర్సింగానంద్ పాత వీడియో క్లిప్‌ను పోస్ట్ చేశారని జుబేర్‌పై యతి నర్సింగానంద్ సరస్వతి ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఉదితా త్యాగి ఫిర్యాదు చేశారు. పైగా ఎడిట్ చేసిన క్లిప్‌లను ఎక్స్‌లో పోస్టు చేశారని ఆరోపించారు. మహ్మద్ ప్రవక్తపై నర్సింగానంద్ చేసిన వ్యాఖ్యలను జుబేర్ ఖండించారు. గత నెల్లో ఘజియాబాద్ పోలీసులు ఈ ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. దీనిపై జుబేర్ హైకోర్టును ఆశ్రయించారు. ఆ ఎఫ్‌ఐ ఆర్‌ను కొట్టివేసి, తనకు రక్షణ కల్పించాలన్నారు. నర్సింగానంద్‌పై హింసను రెచ్చగొట్టేలా తన పోస్ట్ లేదని పేర్కొన్నారు. నర్సింగానంద్ చర్యల గురించి పోలీసులను అప్రమత్తం చేయాలన్నదే తన ఉద్దేశమన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలపై ప్రతిపక్షాల ఆందోళన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ శుక్రవారం ప్రారంభం కాగానే జమిలి బిల్లును జెపిసికి పంపాలనే తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. దీనిని న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు. అనంతరం అంబేద్కర్‌ను అవమానిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళన కొనసాగుతుండగానే స్పీకర్ ఓం బిర్లా లోక్ సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఆ సమయంలో ప్రధాని మోడీ కూడా సభలో ఉన్నారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీలో 12 మంది రాజ్యసభ సభ్యులకు చోటు కల్పించాలని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ప్రవేశపెట్టిన తీర్మానానికి రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఆ తరువాత అమిత్ షా వ్యాఖ్యలపై సభలో ప్రతిపక్ష ఎంపిలు నిరసనకు దిగడంతో రాజ్యసభను నిరవధికంగా వాయిదా వేశారు.


అమిత్‌షా వ్యాఖ్యపై పార్లమెంట్‌లో సభ్యుల నిరసన

అంబేద్కర్ విగ్రహం వద్ద ఇండియా బ్లాక్ ఎంపీల ఆందోళన

ఉభయసభల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఇండియా బ్లాక్ ఎంపీలు ఆందోళన చేపట్టారు. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వారు తప్పుపట్టారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించిన ఆయన రాజీనామా చేయాలంటూ నినదించారు. సభ్యులంతా అంబేద్కర్ చిత్రపటాలతో ఆందోళనలో పాల్గొన్నారు. జైభీం అంటూ నినాదాల ఇచ్చారు.

వాయిదాలు, అంతరాయాలతో వృథా

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఉభయ సభలు పలు మార్లు అంతరాయాలను ఎదుర్కొన్నాయి. మూడవ సెషన్‌లో 65 గంటలు, మొత్తం మూడు సెషన్‌లలో కలిపి 70 గంటలకు పైగా సమయాన్ని కోల్పోయింది. నవంబర్ 25న ప్రారంభమైన ఈ శీతాకాల సమావేశాలు మూడు విడతలుగా కొనసాగాయి. అధికారిక సమాచారం ప్రకారం లోక్‌సభ మొదటి సెషన్‌లో 5.37 గంటలు వృథా అయ్యాయి. రెండో సెషన్‌లో 1.53 గంటలు, ముగింపు సెషన్‌లో ఆశ్చర్యకరంగా 65.15 గంటలను లోక్‌సభ కోల్పోయింది. తొలి సెషన్‌లో ఏడు గంటలు, రెండో సెషన్‌లో 33 గంటలకుపైగా, మూడో సెషన్‌లో 21.7 గంటల పాటు చర్చల్లో ఎంపిలు పాల్గొన్నారు. మరోవైపు రాజ్యసభ తొలి సెషన్‌లో 34.16 గంటలు, రెండో సెషన్‌లో 115.21 గంటలు, మూడో సెషన్‌లో 62 గంటలు చర్చ జరిగింది.

అమెజాన్ వర్కర్ల సమ్మె

- అమెరికా చరిత్రలోనే అతి పెద్దది

న్యూయార్క్ : అమెరికా వ్యాప్తంగా ఉన్న అమెజాన్ కేంద్రాల వద్ద సంస్థ కార్మికులు సమ్మె కొనసాగిస్తున్నారు. అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం 6 గంటల నుంచి ప్రారంభమైన ఈ అన్‌ఫెయిర్ లేబర్ ప్రాక్టీస్ (యుఎల్‌పి) సమ్మె ఆ దేశ చరిత్రలోనే అతి పెద్దది. కార్మిక హక్కులను అమెజాన్ సంస్థ ఉల్లంఘిస్తోందని కార్మికులు విమర్శిస్తున్నారు. తక్కువ వేతనాలు, భద్రతలేని పని వాతావరణానికి వ్యతిరేకంగా వారు ఆందోళన కొనసాగిస్తున్నారు. తమ యూనియన్‌ను గుర్తించాలని, చర్చలకు ఆహ్వానించాలని డిమాండ్ చేస్తున్నారు. న్యూయార్క్, అట్లాంటా, కాలిఫోర్నియా, శాన్‌ఫ్రాన్సిస్కో, ఇల్లినాయిస్ వంటి అన్ని ప్రధాన నగరాల్లోనూ అమెజాన్ కేంద్రాల వద్ద ఈ సమ్మె కొనసాగుతోంది. ఇంటర్నేషనల్ బ్రదర్‌హుడ్ ఆఫ్ టీమ్‌స్టర్స్ నేతృత్వంలో ఈ సమ్మెలో కార్మికులు పాల్గొంటున్నారు. టీమ్‌స్టర్స్ ప్రతినిధి కారా డెనిజ్ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి కార్మికులను అమెజాన్ సంస్థ దోపిడీ చేస్తోందని విమర్శించారు. అమెజాన్ కార్మికులకు సరైన వేదిక లేని కారణంగా టీమ్‌స్టర్స్‌తో కలిసి సమ్మెకు దిగారని వివరించారు. అమెరికాలోని ఇతర లాజిస్టిక్స్ పరిశ్రమల్లోని యుపిఎస్ కార్మికుల మాదిరిగానే అమెజాన్ కార్మికులు కూడా పనిచేస్తారని, వీరికి తక్కువ ప్రోత్సాహకాలు, భద్రతతో స్వల్ప వేతనాలు లభిస్తున్నాయని తెలిపారు.

పోలీసుల సహాయంతో అణచివేతకు యత్నం

కార్మికుల సమ్మెను పోలీసుల సహాయంతో అణచివేయడానికి ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అరెస్టులకు పాల్పడుతున్నారు. కార్మికులు సమ్మె ప్రారంభించిన గురువారం నాడే డొనాల్డ్ ట్రంప్‌నకు చెందిన మార్-ఎ-లాగో ఎస్టేట్‌లో ట్రంప్‌తో కలిసి అమెజాన్ వ్యవస్థాపకులు జెఫ్ బెజోస్ విందు వినోదాల్లో పాల్గొనడం విశేషం.

సిరియాలో అమెరికన్ బలగాలు రెట్టింపు

- పెంటగాన్ వెల్లడి

డమాస్కస్: సిరియాలో 2000 అమెరికన్ దళాలు ఉన్నాయని, గతంలో ప్రకటించిన 900 దళాల కంటె ఇది రెండింతలు ఎక్కువ అని అమెరికా రక్షణ మంత్రిత్వశాఖ పెంటగాన్ తెలిపింది. ఈ అదనపు బలగాలు సిరియాలోని అమెరికన్ మద్దతు గల ఎస్‌ఎన్‌పికి దన్నుగా పనిచేస్తాయి. పెంటగాన్ మాత్రం ఐఎస్ఐ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడేందుకే ఈ దళాలను పంపినట్లు చెబుతోంది. పెంటగాన్ ప్రతినిధి మేజర్ జనరల్ పాట్ రైడర్ విలేకరులతో మాట్లాడుతూ, 2000 దళాలు ఎంత కాలం అక్కడ ఉంటాయో చెప్పలేమని, వచ్చే నెల 20న అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఈ సంఖ్య తగ్గినా తగ్గవచ్చని అన్నారు.

గాజా, వెస్ట్‌బ్యాంక్‌ల్లో ఇజ్రాయిల్ బాధ్యతలేమిటో చెప్పాలి

- అంతర్జాతీయ న్యాయస్థానాన్ని కోరిన ఐరాస జనరల్ అసెంబ్లీ
- గాజాపై తీర్మానం ఆమోదం

న్యూయార్క్ : పాలస్తీనియన్ల మనుగడకు అవసరమైన మానవతా సాయం అందించడానికి గాజా, వెస్ట్ బ్యాంక్‌ల్లో ఇజ్రాయిల్ చేపట్టాల్సిన చర్యలు, బాధ్యతలేంటో చెప్పాలని అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ కోరింది. ఈ మేరకు గురువారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఐసిజె అభిప్రాయాన్ని కోరుతూ నార్వే ప్రతిపాదించిన ఈ తీర్మానం 137-12 ఓట్ల తేడాతో ఆమోదం పొందింది. ఓటింగ్‌కు 22 దేశాలు గైర్హాజరయ్యాయి. ఇజ్రాయిల్ మిత్రపక్షమైన అమెరికా ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేసింది. మొత్తం 193మంది సభ్యులు గల జనరల్ అసెంబ్లీ చేసిన ఈ తీర్మానానికి చట్టబద్ధంగా కట్టుబడి వుండాల్సిన అవసరం లేనప్పటికీ ప్రపంచ ప్రతినిధుల అభిప్రాయాలేంటనేది దీనిలో ప్రతిబింబిస్తుంది. ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో ఇజ్రాయిల్ మకాం వేయడం చట్ట విరుద్ధమని జులైలో కోర్టు పేర్కొంది. తక్షణమే ఈ ఆక్రమణలకు స్వస్తి చెప్పాలని, అక్కడ ఆవాసాల నిర్మాణాన్ని ఆపేయాలని కోరింది. ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్థుల సంస్థ కార్యకలాపాలపై ఇజ్రాయిల్ నిషేధం విధించిన నేపథ్యంలో ఐరాస ఈ తీర్మానం చేయడం గమనార్హం. ఈ సందర్భంగా ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ మాట్లాడుతూ, యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎను నిషేధించినట్లైతే పాలస్తీనియన్ల మౌలికావసరాలను తీర్చాల్సిన బాధ్యత ఇజ్రాయిల్‌దేనని స్పష్టం చేశారు. గాజాలో వందలు వేల సంఖ్యలో చోటు చేసుకున్న మరణాలకు అంతర్జాతీయ సమాజం బాధ్యతాయుతంగా స్పందించాల్సిన అవసరం వుందని నార్వే డిప్యూటీ విదేశాంగ మంత్రి ఆండ్రెస్ క్రవిక్ వ్యాఖ్యానించారు. ఓటింగ్‌కు ముందు ఇజ్రాయిల్ రాయబారి డానీ డానన్ మాట్లాడుతూ, పనికిరాని విషయాలపైనే మళ్ళీ మళ్లీ సభ్యులు చర్చిస్తున్నారని వ్యాఖ్యానించారు.

తాగునీటి సరఫరాపై ఆంక్షలతో ఊచకోత
ఇజ్రాయిల్ దాష్టీకంపై హెచ్‌ఆర్‌డబ్ల్యు నివేదిక విమర్శ

జెరూసలేం : పరిశుభ్రమైన తాగునీరు అందకుండా చేయడం ద్వారా వేలాదిమంది పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ హతమారుస్తోందని మానవ హక్కుల సంస్థ హ్యూమన్ రైట్స్ వాచ్ (హెచ్‌ఆర్‌డబ్ల్యు) పేర్కొంది. తాగునీటి సరఫరాలపై ఆంక్షలు విధించడం కూడా ఊచకోత చర్యల కిందకే వస్తుందని పేర్కొంది. గాజాలోని పాలస్తీనియన్లను మూకుమ్మడి హతమా ర్చాలన్న కుట్రలో భాగంగానే ఈ చర్యలకు పాల్పడుతు న్నారని హెచ్‌ఆర్‌డబ్ల్యు తన నివేదికలో పేర్కొంది. బతకడానికి అవసరమైన తాగునీరు కూడా అందచేయ కుండా ఉద్దేశ్యపూర్వకంగానే పాలస్తీనియన్లను హతమార్చాలన్నది ఇజ్రాయిల్ ప్రభుత్వ లక్ష్యమని తమ దర్యాప్తులో తేలిందని హెచ్‌ఆర్‌డబ్ల్యు మధ్య ప్రాచ్య వ్యవహారాల డైరెక్టర్ లామా ఫకీ పత్రికా సమావేశంలో తెలిపారు. ఉత్తర గాజాలో కూడా ఇదే పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఆహారం, నీరు, ఇతరత్రా మానవతా సాయం అందకుండా కృత్రిమంగా కరువు కాటకాలను సృష్టించి ప్రజలను హతమార్చాలని కుట్ర పన్నారంటూ డాక్టర్స్ వితౌట్ బోర్డర్స్ (ఎంఎస్‌ఎఫ్) మరో నివేదికలో హెచ్చరించింది.

మోహన్ భగవత్ మరో కపట నాటకం

పూణె : ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ మరో కపట నాటకానికి తెర తీశారు. వారణాసిలో జ్ఞాన్ వాపి, మధురలో షాహి ఈద్గా, శంభాల్‌లోని షాహి జామా మసీదుల కింద ఆలయాలు ఉన్నాయంటూ ఒక వైపు మత విద్వేషాలను రెచ్చగొడుతూ, మరో వైపు మందిర్-మసీదు వివాదాలు తలెత్తుతుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. 'విశ్వగురు భారత్' అన్న అంశంపై సహజీవన్ అనే ఓ ఎన్‌జివో సంస్థ గురువారం నాడిక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మోసపూరిత ప్రకటనలకు పెట్టింది పేరైన ఆరెస్సెస్ చీఫ్ లెక్చరిస్తూ, "ఉగ్రవాదం, దుందుడుకుతనం, బలవంతపు చర్యలు, ఇతర దేవుళ్లను కించపరచడం మన దేశ లక్షణం కాదని" సెలవిచ్చారు. ఇతర మతాలను కించపరిచే ధోరణి పెరుగుతోందని, ఇది మంచిది కాదని అన్నారు. వారణాసిలో గ్యాన్‌వాపి మసీదు వివాదంపై తదుపరి సర్వేకు సంబంధించిన కేసులో విచారణను అలహాబాద్ హైకోర్టు వాయిదా వేసిన కొద్ది సేపటికే ఆరెస్సెస్ చీఫ్ ఈ సూక్తి ముక్తావళిని వినిపించడం గమనార్హం. దశాబ్దాల నాటి మసీదులు హిందూ ఆలయాలను కూలదోసి కట్టారంటూ సంఘ్ పరివార్ గ్రూపులు దేశవ్యాపితంగా కోర్టుల్లో పిటిషన్లు మీద పిటిషన్లు వేస్తూ, మత ఘర్షణలు రెచ్చగొడుతుంటే ఎన్నడూ నోరు మెదపని భగవత్ మత సామరస్యం, దయాగుణం గురించి లెక్చరిస్తున్నారు. అంబేద్కర్ గురించి రాజ్యసభలో అమిత్‌షా చేసిన అవమానకర వ్యాఖ్యలపై దేశవ్యాపితంగా నిరసనాగ్రహాలు వ్యక్తమవుతున్న తరుణంలో దాని నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ కపట నాటకానికి తెర తీసినట్లు పరిశీలకులు పేర్కొంటున్నారు. మత విభజనలు సృష్టించడం ద్వారా 'హిందూ లీడర్లు' కాలేరు, మసీదుల కింద శివలింగాల గురించి వెతకొద్దు, భారత్‌లో అందరూ సామరస్యంతో జీవిస్తున్నారని ప్రపంచానికి సందేశమివ్వాలి వంటి డైలాగులను ఆయన వల్లించారు. రైతుల ఉద్యమాన్ని ఆరెస్సెస్ కనుసన్నల్లోని బిజెపి ప్రభుత్వం ఒక వైపు అణచివేస్తుంటే, ఈయనగారు రైతుల పరిస్థితి పై మొసలి కన్నీరు కార్చారు. భగవత్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ ఎక్స్‌లో స్పందిస్తూ ఆరెస్సెస్ చీఫ్ మాటలను సంఘపరివార్‌కు శిరోధార్యం కావాలని అన్నారు

డోలీ మోతలు తప్పిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఏ ప్రాంతమైన వృద్ధి చెందాలన్నా రోడ్లు అవసరమని, గత ఐదేళ్లలో అది జరగలేదని తెలిపారు. పాడేరు, అరకు, పార్వతీపురం మన్యంలోని అనేక గిరిజన గ్రామాలను స్వయంగా సందర్శించి గిరిజనుల సాదకబాధలు తెలుసుకున్నానన్నారు. బాగుజోల-సిరివర తారురోడ్డు నిర్మాణానికి కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున, ఈలోగా గట్టి రోడ్డును తాత్కాలికంగా వేయాలని అధికారులను ఆదేశించారు. గిరిజన యువత నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని సూచించారు. ఇందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి జరిగే వరకు స్వయంగా పర్యవేక్షణ చేస్తానని, ఇకపై ప్రతి రెండు మాసాల్లో 12 రోజులు మన్యంలోనే పర్యటించి 2027లోగా అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాకు మంజూరైన వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు రూ.670 కోట్లు దారి మళ్లించారని విమర్శించారు. అనంతరం పనసభద్ర పంచాయతీ పరిధిలోని మహిళా సంఘాలకు రూ.4 కోటా 14 లక్షల 72 వేల చెక్కును అందజేశారు.

కాలినడకన చిలకమెండంగి గ్రామానికి ..

బాగుజోల గ్రామానికి కిలోమీటరు దూరంలో ఉన్న చిలకమెండంగి గ్రామానికి పవన్ కల్యాణ్ కాలినడకన వెళ్లారు. రోడ్డు దుస్థితి చూసి తన సెల్ ఫోన్‌తో స్వయంగా ఫొటోలు తీశారు. గ్రామంలో గిరిజనుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ రోడ్డు మీదుగా గిరిజన గర్భిణులను డోలీ మోతల్లో తీసుకువెళ్లడానికి ఎంత కష్టపడ్డారో ఇక్కడికి వచ్చిన తర్వాత తనకు అర్థమైందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



మీకోసం

పుదీనా ఆకులను మెత్తగా నూరి పళ్లు తోముకుంటే దంతాలు మెరవడంతోపాటు దంత సమస్యలు రావు.

జీవన సౌరభం

అవకాశాల కోసం ఎదురుచూస్తూ ఉండడం జీవిత లక్ష్యం కాదు. అవకాశాలను కల్పించుకోవడమే ఆశయం.

JEEVANA జీవన the family

నేస్తం.. నన్ను విడవకు..



'హాయ్ ఫ్రెండ్ ఎలా
ఉన్నావ్?', 'ఏం చేస్తున్నావ్?'
'నేనెవరా? అని
ఆలోచిస్తున్నావా?
నేను.. నీ కోసం వేచి వేచి..
నీ చేతిలోంచి జారిపోతున్న
నీ విలువైన సమయాన్ని..

నీ సెల్ ఫోన్ మాయా
ప్రపంచంలో మునిగి
వాట్సాప్, ఫేస్బుక్ చాటింగ్లు
చేస్తూ
ఇంకా ఎన్నెన్నో వ్యాపకాలతో
నన్ను పట్టించుకోవట్లేదు
అయినా నా దృష్టి ఎప్పుడూ
నీ వైపే..

నీ ఉన్నతికి సహాయం
చేయ్యాలని..

నీ ఆలోచనల్లో భాగమై
నీ ప్రతి పనికి తోడై జయం
చేకూర్చాలని..
ఆరాటపడుతూ తపిస్తూ,
నీ చేతిలోంచి
జారిపోతున్నాను..

నువ్వు నన్నెంత నిర్లక్ష్యం
చేసినా
పైకి లేచే కెరటంలా
నా ప్రయత్నం ఎప్పుడూ
ఆపలేదు, ఆపను కూడా!
నీ వైపు వస్తూనే ఉంటాను.
నీ కోసం పరుగెడుతూనే
ఉంటాను..
అయితే ఓ నేస్తమా..

ఎప్పటికైనా గడిచిన సమయం తిరిగి
రాదని గుర్తుపెట్టుకో
త్వరగా మేల్కొని నాతో ప్రయాణం చేయ్
నేను గడిచిపోతే మళ్లీ తిరిగిరాను..
తెలుసుకుంటావో.. తేల్చుకుంటావో..
తేరుకుంటావో నీ ఇష్టమే నేస్తం..

- నేదూరి భాను సాయి శ్రేయ,
కాకినాడ, 93924 67155.

పదాలు రాయండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న కుర్చీ బొమ్మలో కొన్ని పదాలు ఇచ్చాం. అయితే అవి, నిలువు, అడ్డం, ఐమూలగా ఉన్నాయి. అవి ఎక్కడెక్కడ ఉన్నాయో మీరు కనిపెట్టండి. క్లూ ఇచ్చాం. చూడండి..



n	r	c						
h	e	h						
c	d	a						
n	i	i						
e	l	r						
b	g	b	r	o	c	k	e	r
h	o	r	b	s	t	o	o	l
c	w	o	l	l	i	p	k	g
u	d						s	n
o	e						o	i
c	b						f	w
h	f						a	s

chair
sofa
bench
stool
pillow

bed
couch
rocker
swing
glider

నేను గీసిన బొమ్మ





వి.అక్షయ్,
8వ తరగతి,
ధూలిమిట్ట,
సిద్దిపేట జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

'ఎ' ఫర్ యాక్టివ్ అని నేర్చుకోండి..

సమావేశాలు, సభలు, ఫీల్డ్ విజిట్స్‌తో అధికారులు ఎప్పుడూ బిజీగా ఉంటారు. ఇక కలెక్టర్‌కైతే ఆ ఒత్తిడి తారాస్థాయిలో ఉంటుంది. అయితే ఇంత ఒత్తిడిలోనూ ఓ కలెక్టరమ్మ చిన్నారుల కోసం ఓ పాట రాశారు. స్వయంగా పాడారు కూడా. ఇంగ్లీషు అక్షరాలతో ఎంతో అర్థవంతంగా సాగే ఆ పాట ఇప్పుడు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక స్కూళ్లల్లో ప్రదర్శితమవుతోంది. పిల్లలంతా ఆ పాట పాడుతూ ఎంచక్కా ఎంజాయ్ చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమీలా సత్పతి ఈ చొరవ ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది.



'ఎ ఫర్ యాపిల్, బి ఫర్ బ్యాట్..' అని నర్సరీ, ఎల్‌కేజీ పిల్లలు పాఠాలు చదువుతుంటే భలే ముచ్చటేస్తుంది. అయితే ఇప్పటి నుండి 'ఎ ఫర్ యాక్టివ్, బి ఫర్ బ్రైట్...' అంటూ ఎ నుండి జెడ్ వరకు అర్థవంతమైన పదాలతో పిల్లలు అక్షరాలు నేర్చుకోవచ్చు.

2015 బ్యాచ్‌కి చెందిన పమీలా ప్రస్తుతం కరీంనగర్ జిల్లా కలెక్టరు బాధ్యతల్లో ఉన్నారు. 'పిల్లలు ఎదిగే క్రమంలో ఎన్నో విషయాలు నేర్చుకుంటార'ని ఆమె బలంగా నమ్ముతారు. 'అక్షరాలతో ప్రభావవంతమైన పదాలు నేర్పించడం చిన్నవయసు నుండే మొదలుపెడితే వాళ్ల భవిష్యత్తు అందంగా తీర్చిదిద్దుకుంటారు' అని కూడా ఆమె చెబుతారు.

పమీలా స్వస్థలం ఒరిస్సాలోని సునాబెడ గ్రామం. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా కెరియర్ ప్రారంభించిన ఆమె 2014లో యుపిఎస్సి సిఎస్‌ఈ పరీక్షలు రాసి టాపర్‌గా నిలిచారు. 2015లో ఐఎఎస్ పూర్తిచేసుకుని మొదటిసారి భద్రాచలం సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. వృత్తిపట్ల ఎంతో అంకితభావంతో ఉండే పమీలా తన కొడుకుని తను ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోని ఓ అంగన్వాడీ కేంద్రంలో చేర్పించడం అప్పట్లో వార్తల్లో నిలిచింది. కరోనా సమయంలో యాదాద్రి జిల్లా కలెక్టర్‌గా ఉన్నప్పుడు విధినిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం వ్యక్తిగతంగా నిధులు సేకరించారు. కిందిస్థాయి ఉద్యోగుల బాగోగులు పట్టించుకుంటారని ఆమెని అందరూ కొనియాడుతారు.


పిల్లలతో ప్రదర్శన..

ఈ వీడియో సాంగ్ ప్రారంభమయ్యే ముందు 'ఉజ్వల భవిష్యత్తుకు తలుపులు తెరిచే కీలకసాధనం విద్య. పెద్దగా కలలు కనండి. అభిరుచితో నేర్చుకోండి. అన్వేషణను ఎప్పటికీ ఆపకండి' అన్న సందేశం వినపడుతుంది. ఈ పాటకి గర్షకుర్తి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో చక్కని ప్రదర్శన చేయించారు. ఈ క్రియేటివ్ వర్క్‌లో ఉపాధ్యాయులు మెచ్చుకోతగ్గ కృషి చేశారు.


కొడుక్కి నేర్పించాలని..

ఐదేళ్ల క్రితం పమీలాకి కొడుకు పుట్టినప్పుడు, తనకి ఎబిసిలను అర్థవంతంగా నేర్పించాలనుకుని ఆమె ఈ పాట రాసుకున్నారు. 'ఈ పాట ఇప్పుడు ఇంతమందికి చేరినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. ముఖ్యంగా దృష్టి లోపం ఉన్న బాలికలు ఈ పాటని నేర్చుకుంటున్నారని తెలిసి చాలా ఆనందం వేసింది. విద్యార్థులంటే నాకు చాలా ఇష్టం. వారు నేర్చుకునేదానిపై అత్యంత శ్రద్ధ పెట్టాలనుకుంటాను. వాళ్లు ఎలా ఉండాలనుకుంటున్నానో బాగా ఆలోచించాను. ఆ ఆలోచనలే ఈ పాటలో ఉంచాను' అంటున్నారు ఆమె.

రంగవల్లి



22 చుక్కలు 10 వరుసలు 10 వచ్చేవరకు



ఎన్‌విసి ఉమ,
ప్రకాశం జిల్లా,
98481 24486.

మా చిరునామా
మెయిల్ ఐడి : jeevanapageps@gmail.com
వాట్సాప్ : 83329 25496



ధ్రువీకరణ పత్రాలతో చిన్నారి జస్వికశ్రీజ

చిన్నారి జస్విక శ్రీజ.. జ్ఞాపకశక్తిలో భళా!

'అ..ఆ..'లు కూడా రాని మూడేళ్ల చిన్నారి దేశంలోని అన్ని రాష్ట్రాలు, వాటి రాజధానుల పేర్లు ఇంగ్లీషులో చెబుతూ అబ్బురపరుస్తోంది. శరీరంలోని అన్ని అవయవాల పేర్లను ఇంగ్లీషులో సంబోధిస్తూ అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మూడేళ్ళ చిన్నారి జస్వికశ్రీజ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు సంపాదించింది. పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ళ మండలం దొడ్డనపూడి గ్రామానికి చెందిన కొల్లి శివ సత్యనారాయణ, నవ్యశ్రీ దంపతుల మూడేళ్ల కుమార్తె ఆమె. అద్భుత మేథాశక్తిని ప్రదర్శిస్తున్నారు. శివ సత్యనారాయణ గ్రామంలో వ్యవసాయం చేస్తున్నారు. నవ్యశ్రీ డిగ్రీ చదివి గృహిణిగా ఉన్నారు. చిన్నారి గ్రహించేశక్తిని, ప్రతిభాపాఠవాలను గుర్తించిన తల్లిదండ్రులు మరింత ప్రోత్సాహం ఇవ్వడంతో సుమారు 500 పదాలు ఇంగ్లీషులో చెప్పడంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు సాధించింది.

చిన్నతనంలోనే అనర్గళంగా....

పుస్తకాలు, బొమ్మలను ఆసక్తికరంగా చూస్తుంది. సాధారణంగా చెప్పినా ఇట్టే పట్టేస్తుంది. ఏకసంథాగ్రాహి. తను ఒక్కసారి ఏది విన్నా అది తన జ్ఞాపకంలో ఉంచుకుంటుంది. స్వయంగా తల్లి నవ్యశ్రీ తన కుమార్తెకు బోధిస్తున్నారు. ఆరు నెలల క్రితం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి తల్లి నవ్యశ్రీ తీసుకెళ్లిన సందర్భంలో అక్కడ ఉన్న పుస్తకాలు, బొమ్మలను ఆసక్తికరంగా చూస్తూ వాటిపేర్లను అడిగి తెలుసుకుని ఇంటికి వచ్చాక అవి చెప్పడంతో మురిసిపోయింది. ఆ తర్వాత మరిన్ని విషయాలతో కూడిన చిత్రాలు చూపి నేర్పించారు.



కుటుంబ సభ్యులతో జస్వికశ్రీజ

యూట్యూబ్‌తో వెలుగులోకి...

సరదాగా ఫోన్లో చిత్రీకరించిన తల్లి యూట్యూబ్‌లో శ్రీజ చెబుతున్న విషయాల వీడియోను అప్‌లోడ్‌చేశారు. 60 జీవులు, 15 వాహనాలు, 11 దేవతామూర్తులు, 32 వస్తువులు, 5 లోహాలు, 22 గృహోపకరణాల పేర్లను గుర్తించి 15 రకాల పండ్లు, 33 కూరగాయలు, శరీరంలోని 37 భాగాలు,14 వ్యతిరేక పదాలు, 6 ఆంగ్ల నర్సరీ రైమ్స్ చెప్పడం, 1 నుండి 20 వరకు లెక్కించడం, 13 తెలుగు పదాలను ఆంగ్లంలోకి అనువదించి చెప్పిన చిన్నారి వీడియోలు చూసి అక్టోబర్ 21న 'ఐబిఆర్ అచీవర్'గా చిన్నారి పేరును నిర్ధారించినట్లుగా నిపుణులు బృందం నుంచి మెయిల్ వచ్చింది. హర్యానా రాష్ట్రానికి రావాలని ప్రతినిధులు కోరారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రాలేమని చెప్పగా కొరియర్ ద్వారా చిన్నారి శ్రీజ ఇంటికి మెడల్, సర్టిఫికెట్, ఐడి కార్డు, ఇండియా బుక్ ఆఫ్ రికార్డు పుస్తకం, బ్యాడ్జ్, పెన్, స్టిక్కర్లు పంపించారు.

జిల్లా కలెక్టర్ అభినందనలు

దొడ్డనపూడి గ్రామ పెద్దలతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలిశారు. మెడల్, సర్టిఫికెట్, ఐడి కార్డు, ఇండియా బుక్ ఆఫ్ రికార్డు పుస్తకం, బ్యాడ్జ్, పెన్, స్టికర్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.నాగరాణి చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిన్నారిని అభినందనలతో ముంచెత్తిన విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యుల ఆనందానికి అవధుల్లేవు. గ్రామస్తులు అభినందనసభ నిర్వహించారు. సర్పంచ్ కొల్లి సుబ్బారావు ప్రత్యేకంగా అభినందించారు. రూ.25 వేలు విలువ చేసే ట్యాబ్‌ను బహూకరించారు..

–గొట్టేటి శ్రీనివాసులు,
కాళ్ళమండల ప్రజాశక్తి విలేకరి, పశ్చిమగోదావరి జిల్లా, 9397139966,

డైరెక్టర్లే నా గురువులు : అజయ్ అరసాడ



'మా ఇంట్లో అత్త, అక్కలు వీణ వాయిస్తూ ఉండేవారు. అది చిన్నప్పటి నుంచి గమనించేవాడిని. అలా ఆసక్తి పెరుగుతూ వచ్చింది. నిశితంగా గమనించటంతోనే సంగీతాన్ని నేర్చుకుంటూ వచ్చాను. వైజాగ్‌లో పుట్టి పెరిగాను. గీతం యూనివర్శిటీలో ఇంజనీరింగ్ పూర్తిచేశా. టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా 2011 నుంచి 2018 వరకూ ఉద్యోగం చేశా. ఉద్యోగం మానేసిన తర్వాత సినీ ఇండస్ట్రీలోకి వచ్చాను. ఈ క్రమంలో నా కుటుంబ సభ్యుల నుంచి మంచి సపోర్ట్ వచ్చింది. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ చరణ్ పాకాల నన్ను గూఢచారి సినిమాలో కీబోర్డు ప్రోగ్రామింగ్ కోసం పనిచేయాలని అడగ్గా చేశాను. ఆ తర్వాత క్షీరమథనం, నేడే విడుదల, మిస్సింగ్, శ్రీరంగనీతులు సినిమాలకు పనిచేశాను. ఆ తర్వాత వెబ్‌సిరీస్‌లు సేవ్ ది టైగర్స్ సీజన్ 1, సీజన్ 2లకు సంగీతాన్ని అందించాను. ఇటీవల వికటకవి సిరీస్‌కు వర్క్‌చేశాను' అని మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ అన్నారు. ఆయన సంగీతాన్ని అందించిన పీరియాడిక్ వెబ్ సిరీస్ వికటకవి నవంబర్ 28 నుంచి జీ5లో స్ట్రీమింగ్ అవుతూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

దర్శకుడు అఫ్జల్‌కు మరో పురస్కారం



ప్రయోగాత్మకంగా తీసిన '10 రూపీస్' సినిమాకుగాను యువ దర్శకుడు షేక్ అఫ్జల్‌ను మరో పురస్కారం వరించింది. ఆయన దర్శకత్వంలో రూపొందించిన 2022లో 'టెన్ రూపీస్' సినిమా అమెజాన్ ప్రైమ్‌లో విడుదలై ఆదరాభిమానాలను చూరగొంది. యువత సమస్యలపై తీసిన ఈ సినిమా ఇప్పటికే వివిధ కేటగిరీల్లో ఐదుసార్లు అవార్డుకు ఎంపికైంది. గురువారంనాడు హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో టాలెంట్ ఐకాన్ అవార్డును దర్శకత్వ విభాగంలో 'డైరెక్టర్ ఆఫ్ ది ఇయర్'గా అఫ్జల్ అందుకున్నారు. నిర్మాత వంశీకృష్ణ కన్నెగంటి, గీత రచయిత ఖాజా అభినందించారు. సూపర్‌హిట్ మూవీ మేకర్స్ పతాకంపై అఫ్జల్ దర్శకత్వంలో షారుఖ్ నిర్మాణంలో అమిత్ లీడ్‌రోల్‌లో నటిస్తున్న చిత్రం '1000 వాలా' త్వరలో విడుదల కానుంది.

బాగీ క్యారెక్టర్ అలరిస్తుంది : ఐశ్వర్యశర్మ



'డ్రింకర్‌సాయి' సినిమాలో నా క్యారెక్టర్ పేరు బాగీ. ఈ కథ విన్నప్పుడు నాది చాలా బలమైన క్యారెక్టర్ అనిపించింది. జెన్యూన్‌గా ప్రెజెంట్ చేయాలని బాధ్యతగా ఫీలయ్యాను. నటిగా నాకు ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఈ సినిమా కోసం ఆడిషన్స్ ఇచ్చాను. కొన్ని సీన్స్ ఇస్తే చేసి చూపించాను. అందులో పర్‌ఫార్మెన్స్ నచ్చి ప్రాజెక్టులోకి తీసుకున్నారు. ప్రేక్షకులు బాగీ క్యారెక్టర్‌కు బాగా కనెక్ట్ అవుతారు' అని నటి ఐశ్వర్యశర్మ అన్నారు. ధర్మ, ఐశ్వర్య శర్మ నటీనటులుగా తెరకెక్కుతున్న సినిమా 'డ్రింకర్ సాయి'. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్‌లైన్. ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి రూపొందిస్తున్నారు. ఈనెల 27న ఈ సినిమా విడుదల కానుంది. ఈ చిత్రం విడుదల సందర్భంగా ఐశ్వర్యశర్మ మీడియాతో మాట్లాడారు.

సవరణ

19-12-2024న ఈ పేజీలో 'బలగం మొగిలయ్య మృతి' వార్తా శీర్షికలో పొరబాటున కిన్నెర వాయిద్య కారుడు మొగిలయ్య ఫొటో ప్రచురితమైంది. జరిగిన పొరపాటుకు చింతిస్తున్నాము.
- ఎడిటర్



సరికొత్త ప్రయోగం : వంశీ

'నేను 'అన్వేషణ' సినిమా తీయడానికి హిచ్‌కాక్ కూడా ఓ ప్రేరణ. ప్రముఖ నిర్మాత ఏడిద నాగేశ్వరరావు వీసీఆర్ కొన్నప్పుడు అందులో 'సైకో' చూశా. హిచ్‌కాక్ తీసిన మొత్తం 53 సినిమాలను చూశా. ఆ విషయం పులగం చిన్నారాయణకు తెలుసు. రవి పాడి గొప్ప పుస్తకం తీసుకురావటం అద్భుతం. రచయితలు ఇద్దరూ నాకు సన్నిహితులు' అని దర్శకులు వంశీ చెప్పారు. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' పేరుతో సినీ రచయిత పులగం చిన్నారాయణ, ఐఆర్ఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో దర్శకుడు వంశీ పుస్తకాన్ని ఆవిష్కరించి తొలి ప్రతిని దర్శకుడు హరీశ్‌శంకర్, నటుడు నాజర్‌కు అందజేశారు. టైటిల్ డిజైన్‌ను దర్శకులు ఇంద్రగంటి మోహనకృష్ణ, అక్షౌహిణి మీడియా లోగోను హరీశ్‌శంకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దర్శకులు మెహర్ రమేష్, వీరశంకర్, చంద్ర సిద్ధార్థ, శివ నాగేశ్వరరావు, వర ముళ్లపూడి, దేవీ ప్రసాద్, సునీల్‌కుమార్‌రెడ్డి, సాయికిశోర్ మచ్చా, రమేష్ సామల, శ్రీమన్ వేముల తదితరులు పాల్గొన్నారు.

సాయిపల్లవి, విజయ్ సేతుపతికి అవార్డులు

చెన్నై ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ వేడుక ఇటీవల జరిగింది. ఈ కార్యక్రమంలో కోలీవుడ్ పరిశ్రమకు చెందిన ప్రముఖులు సందడి చేశారు. ఇందులో భాగంగా అమరన్ చిత్రానికి ఉత్తమ నటిగా సాయిపల్లవి, 'మహారాజ' చిత్రానికి ఉత్తమ నటుడిగా విజయ్ సేతుపతి అవార్డులు అందుకున్నారు. '22వ చెన్నై ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నందుకు నాకెంతో సంతోషం, గర్వంగా ఉంది. ఈ ఏడాది ఎన్నో గొప్ప చిత్రాలు విడుదలయ్యాయి. ఎంతో పోటీ నెలకొంది. ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేయడం ఆనందంగా ముకుంద్ కుటుంబసభ్యులు, ఆయన భార్య వల్లే ఇది సాధ్యమైంది. ఈ కథను ప్రపంచానికి చెప్పడానికి వాళ్లు అంగీకరించడం వల్లనే దీనిని రూపొందించగలిగాం. దేశం కోసం నిరంతరం శ్రమిస్తోన్న ఒక జవాను కథ ఇది. రాజ్‌కుమార్ పెరియాసామి వంటి దర్శకులే ఇలాంటి మరెన్నో కథలు మనకు అందించగలరు' అని సాయిపల్లవి తెలిపారు. తాను అవార్డు అందుకోవడంపై విజయ్ సేతుపతి ఆనందం వ్యక్తం చేశారు. 'మహారాజ'ను ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పారు.



ఫైనల్‌కు భారత యువ జట్టు

- సెమీస్‌లో శ్రీలంకపై నాలుగు వికెట్ల తేడాతో గెలుపు
- అండర్-19 మహిళల ఆసియాకప్

కౌలాలంపూర్: అండర్-19 మహిళల ఆసియాకప్ ఫైనల్లోకి భారతజట్టు ప్రవేశించింది. శుక్రవారం జరిగిన సెమీస్‌లో భారతజట్టు నాలుగు వికెట్ల తేడాతో శ్రీలంకను చిత్తుచేసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 98పరుగులకే పరిమితమైంది. ఆ లక్ష్యాన్ని భారత్ 14.5ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది. మిడిలార్డర్ బ్యాటర్ త్రిసా(32) టాప్ స్కోరర్. వికెట్ కీపర్ కమిలిని(28) కూడా బ్యాటింగ్‌లో రాణించింది. వీరిద్దరూ 3వ వికెట్‌కు 63పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అంతకుముందు బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకను టీమిండియా యువ బౌలర్లు కట్టడి చేశారు. ఆయుషీ(4/10)కి తోడు పూర్ణిమా కూడ బౌలింగ్‌లో రాణించింది. దీంతో లంక జట్టు 20 ఓవర్లలో కేవలం 98పరుగులే చేయగల్గింది. ఆ జట్టులో మనుడి ననయక్కర(33) టాప్‌స్కోరర్.



ఫైనల్‌కు బంగ్లాదేశ్

మరో సెమీస్‌లో బంగ్లాదేశ్ జట్టు 9వికెట్ల తేడాతో నేపాల్ మహిళలను చిత్తుచేసి ఫైనల్లోకి దూసుకొచ్చింది. వర్షం కారణంగా 11 ఓవర్లలకు కుదించిన ఈ మ్యాచ్‌లో నేపాల్ 8వికెట్ల నష్టానికి 54పరుగులే చేసింది. ఆ లక్ష్యాన్ని బంగ్లాదేశ్ జట్టు 9.5ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. ఆదివారం టైటిల్ పోరు భారత్-బంగ్లాదేశ్ జట్ల మధ్య జరగనుంది.

స్కోర్‌బోర్డు(సంక్షిప్తంగా)...
శ్రీలంక(అండర్-19) మహిళలు: 98/9(20 ఓవర్లలో) మనూడీ-33, నిసంసాల-21; ఆయుషీ శుక్లా(4/10), సిసోడియా(2/27)
భారత్(అండర్-19) మహిళలు: 102/6(14.5ఓవర్లలో) త్రిసా 32, కమలిని(28); ప్రబోధ(3/16), గింహానీ(2/18)



టైటిల్ విజేతలు ధీరజ్, దీపిక

జాతీయ ఆర్చరీ ఛాంపియన్‌షిప్స్

న్యూఢిల్లీ: జాతీయ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ఒలింపియన్ బి. ధీరజ్-దీపిక కుమారి విజేతలుగా నిలిచారు. గోపాల్ మైదాన్‌లో శుక్రవారం జరిగిన ఫైనల్లో దీపిక కుమారి రికర్వ్ విభాగంలో బి. ధీరజ్ పురుషుల విభాగాల్లో ఛాంపియన్లుగా నిలిచారు. దివ్యాంశ్, ధీరజ్‌ల మధ్య జరిగిన ఫైనల్లో తొలి మూడు సెట్‌లు 30పాయింట్లతో సమం అయ్యాయి. ఆ తర్వాత జరిగిన షూట్ ఆఫ్‌లో ధీరజ్ 6-2పాయింట్లతో ప్రత్యర్ధిని చిత్తుచేసి తొలిసారి టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. పురుషుల టీమ్ విభాగంలో ధీరజ్ ప్రాతినిధ్యం వహించిన సర్వీసెస్ జట్టు కాంస్య పతకాన్ని సాధించింది. ఇక మహిళల మిక్స్‌డ్ విభాగంలో దీపిక-అతాను దాస్ జంట పంజాబ్‌కు చెందిన సిమ్రన్‌జిత్ కౌర్-ఆదిత్య చౌదరిపై 6-2పాయింట్లతో చిత్తుచేసి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు. మహిళల వ్యక్తిగత విభాగం ఫైనల్లో దీపిక 6-2పాయింట్లతో అంకిత భకత్‌ను ఓడించి స్వర్ణం చేజిక్కించుకుంది.

భారత ఫుట్‌బాల్ జట్టుకు 126వ ర్యాంక్

ఫిఫా ర్యాంకింగ్స్ విడుదల

లాసనే: అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) ప్రకటించిన తాజా ర్యాంకింగ్స్‌లో భారతజట్టు 126వ స్థానంలో నిలిచింది. 2024 ఏడాదిని ఒక్క విజయం కూడా లేకుండా ముగించింది. దీంతో ఎఎఫ్‌సి ఆసియాకప్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌ల ఆధారంగా భారత్ ఒక ర్యాంక్‌ను మెరుగుపరుచుకోగలిగింది. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా జట్టు వరుసగా రెండో ఏడాది అగ్రస్థానంతో ముగించింది. ఈ క్రమంలో టాప్-10 జట్లలో ఎలాంటి మార్పులు చోటు చేసుకోలేదు. ఫిఫా తాజా ర్యాంకింగ్‌లో అంగోలా జట్టు ఏకంగా 32స్థానాలు ఎగబాకి 85వ స్థానంలో నిలిచింది.

ఫిఫా టాప్-10 జట్ల పాయింట్లు..

1.	అర్జెంటీనా	: 1867.2
2.	ఫ్రాన్స్	: 1859.7
3.	స్పెయిన్	: 1853.2
4.	ఇంగ్లండ్	: 1813.8
5.	బ్రెజిల్	: 1775.8
6.	పోర్చుగల్	: 1756.1
7.	నెదర్లాండ్స్	: 1747.5
8.	బెల్జియం	: 1740.6
9.	ఇటలీ	: 1731.5
10.	జర్మనీ	: 1703.5
126.	ఇండియా	: 1133.6



తెలుగు టైటాన్స్ గెలుపు

ప్రొ కబడ్డీ సీజన్-11

పూణే: తెలుగు టైటాన్స్ జట్టు మరో విజయాన్ని నమోదు చేసుకొని టాప్-6లో చోటుకోసం పోరాడుతోంది. శుక్రవారం జరిగిన 22వ లీగ్ మ్యాచ్‌లో టైటాన్స్ 48-36పాయింట్ల తేడాతో పుణేరి పల్టన్స్‌ను చిత్తుచేసింది. కెప్టెన్ పవన్ షెహ్రావత్(15) రైడ్ పాయింట్లు సాధించాడు. తొలి అర్ధభాగం ముగిసే సరికి పుణేరి పల్టన్స్‌పై 25-16పాయింట్లతో ఆధిక్యతలో నిలిచింది. ఈ గెలుపుతో టైటాన్స్ 7వ స్థానంలోనే ఉంది. మరో హోరాహోరీ పోరులో జైపూర్ పింక్ ప్యాంథర్స్ జట్టు 31-28పాయింట్ల తేడాతో బెంగాల్ వారియర్స్‌ను చిత్తుచేసింది. జైపూర్ జట్టులో అర్జున్(9) రైడ్స్‌లో రాణించగా.. అభిజీత్, రేజా ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచారు. ఇక బెంగాల్ జట్టులో ప్రణయ్(8) రైడ్స్‌లో రాణించగా.. అర్జున్, వైభవ్ ట్యాకిల్స్‌లో మెరిసారు.

ప్రొ కబడ్డీలో నేడు..
పట్నా × గుజరాత్ (రాత్రి 8.00గంIIలకు)
ఢిల్లీ × జైపూర్ (రాత్రి 9.00గంIIలకు)

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68